*Shri P. Dharma Reddy (Minister for Housing) :— 1. The Municipal Corporation of Hyderabad has undertaken a scheme to help slum dwellers holding pattas and ownership rights over their lands numbering about 10,000 families in 61 slum areas situated in Hyderabad and Secunderabad Cities. The Afzal Sagar area is one of them. It is proposed to help slum dwellers in the area to construct 458 houses

2. The Revenue Department have issued pattas to slum dwellers in Afzal Sagar Area. A portion of the land was cleared by the slum dwellers voluntarily and construction of 174 houses initiated with the assistance provided by the State Bank of India directly to the beneficiaries. The M.C.H., provides common facilities like roads, water taps, drainage, lighting etc. Out of 174 houses, loans for 88 houses have already been released and for the rest it will be done in the next fort night. It is for the slum dwellers themselves to undertake construction of houses with the financial assistance provided by the State Bank of India. Slum dwellers who are willing to be covered under the scheme and who hold patta rights are only brought under this scheme. The question of enlisting new persons and alloting houses to them does not arise.

*Sri Syed Hasan (Charminar):— Sir, the point is that those who are already residing in those slums whether they were asked to vacate on assurance that as and when the new constructions are ready they would be alloted those houses. If this is correct, then as per the assurance given, they should have been alloted houses for residential purpose. If this is not done, what are the special reasons overlooking those persons.

*Sri P. Dharma Reddy :— As I have already mentioned the Afzalsagar area people were given patta certificates by the Revenue Department. There are about 458 persons in the Afzulsagar area and all those 458 persons were given patta rights and for all the 458 persons the State Bank of India has assured them bank loans to the extent of Rs, 4,000 each. The Municipal Corporation is providing all the amenities. In the first instance only 174 persons have formed into a group and they have vacated their site.

*Sri Syed Hasan : -Whether the persons who were asked to vacate were residing or not. Whether they were asked to vacate on the assurance that they would be given a chance as soon as the houses are completed ? Is it a fact or not ?

*Sri P. Dharma Reddy :—The thing is, I don't know whether any assurance was given but only those who have vacated voluntarily from that area, and that area alone has been developed by the M.C.H. and those who have been given patta rights have been granted loans from the bank and for such persons house construction is being taken up and not for others.

*Sri Syed Hasan :—The matter is not clear. The Minister said that they had vacated voluntarily. After that he said that patta rights have been given. Suppose, I have vacated on the assurance that as soon as the contruction is completed I would be allotted or as soon as the amenities are ready, I would be allotted that plot.

Mr. Speaker :— What the Minister said is that, first the plot has to be allotted and then construction comes in.

Sri Syed Hasan :-Persons who voluntarily vacated should have been allotted pattas. It is clear.

Sri P. Dharma Reddy :—Patta certificates were issued earlier and on their own accord after the slum dwellers scheme has been approved they have vacated. It may be some persons as you say, have not been granted patta rights over their site.

شری سلطان صلاح الدین اویسی : اس میں کتنے مسلم لوگوں کو پٹہ دیا گیا ہے مجھے جہاں تک معلوم ہے ابھی تک کسی کو بھی پٹہ نہیں دیا گیا ہے۔

شری پی ۔ دھرما ریڈی : اس تعلق سے مجھے برابر کوئی علم نہیں ہے ۔ معلوم ہونے کے بعد بتاؤنگا ۔

10-20 a.m.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—మినిష్టరుగారు చెప్పిన దానినిబట్టి 468 కుటుంబాలు ఆక్కడ ఉన్నారని, వారికి పట్టాలు యిచ్చారని హౌసింగు స్కీమ్ చేకవ్ చేసి 174 యిండ్లు కట్టారని, పట్టాలు ఎవరికైతే యిచ్చారో వారికే హౌసెస్ యిచ్చారని తెలుస్తున్నది 468 కుటుంబాలకు ప్రామిస్ చేసి అక్కడ నుంచి ఎవిక్టు చేయించారని, కట్టిన 174 యిండ్లు వారికి యివ్వకుండా యితరులకు యిచ్చారని మా యాలిగేషను. ఈ యిళ్ళు అన్నీ ఒక్కసారి చేకవ్ చేయడానికి వీలు లేదు. ఒకసారి 100, యింకోసారి 100 అట్లా ఫేజస్‌వారీగా చేయిస్తున్నప్పుడు అందరిని ఎవిక్టు చేయించడం ఎందుకు ? 174 యిళ్లు ఎవిక్టు చేయించిన వారికి యిస్తున్నారా లేదా ? తక్కిన వారికి స్కీమ్ చేకవ్ చేసి యిళ్లు కట్టే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. ధర్మారెడ్డి :—పూర్తి వివరాలు నా దగ్గర లేవు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :—ప్రశ్నే దానికి సంబంధించినది. వివరాలు లేవని చెప్పడానికి వీలులేదు.

Mr. Speaker :—According to the statement of the Minister houses are not allotted plots are allotted first. Once patta is given for the land, how can it be allotted for others ?

శ్రీ ఎన్. వెంకటరత్నం :—174 యిళ్లు పూర్తి చేయడం జరిగింది. వాటి ఎలాట్‌మెంట్ పట్టాదారులకు యిస్తున్నామని అంటున్నారు. వారికి యివ్వకుండా కొత్త వారికి యివ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. క్రొత్త వారికి యిస్తున్నారా ? పట్టాదారులకు యిస్తున్నారా ? రెసిడెంట్స్ రిప్రజంటేషన్ మీమంటే-భూమికి పట్టాలు యిచ్చారు. ఇళ్లు కట్టిన తరువాత ఆ యిళ్లు యింకెవరికో యిస్తున్నారని. అది ఎట్లా జరుగుతున్నది ?

శ్రీ పి. ధర్మారెడ్డి :—మీ దగ్గరకు వచ్చిన వారి పేర్లు చెపితే నేను కనుక్కుంటాను.

PAPERS LAID ON THE TABLE

re ; Rules prescribing the nature of control of the Commissioners of the Municipalities over the officers appointed under sections 29 (2) and 71 of the Andhra Pradesh Municipalities Act, 1965.

Sri Challa Subbarayudu :—Sir, I beg to lay on the Table a copy of the Rules prescribing the nature of control of the

Commisioners of the Municipalities over the officers appointed under sections 29 (2) and 71 of the Andhra Pradesh Municipalities Act, 1965 issued in G.O.Ms. No. 122, M.A., dated 28-2-1977 published at page 267 of the Andhra Pradesh Gazette Part I, dated 24-6-1977 as required under section 327 (2) of the Andhra Pradesh Municipalities Act, 1965.

Mr. Speaker :—Paper laid.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1977-78

Voting of Demands for Grants Labour and Employment, Relief and Rehabilitation

Sri T. Anjaiah :—Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rupees 3,85,81,000 under Demand No. XXV—Labour and Employment."*

Smt. M. Lakshmi Devi :—Sir. I beg to move :

"That the Government be granted a sum not exceeding Rupees 1,59,45,000 under Demand No. XXXI—Relief and Rehabilitation."*

Mr. Speaker :—Motions moved. The members may now move their cut motions.

Sri Vanka Satyanarayana:—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs- 100/-

For not restoring the bonus enjoyed by the employees and for not impressing upon the Government of India to pay the second instalment of the C. D. S, due and for not taking effective action on management who are declaring lockouts and closures-

Sri A. Sriramulu:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/-

Failure to provide un-employment allowance to the educated un-employed.

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/-

Failure to enforce minimum wages to agricultural workers.

Sri Vanka Satyanarayana:—Sir, I beg to move:

---

*See appendices for notes on demands.

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/-

వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం కొన్ని ప్రాంతాలకు సిరుపయోగ మగుచున్నది కావున దీన్ని పునఃపరిశీలించలేని ప్రభుత్వ పాలసీకి నిరసనగా-

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/-

వ్యవసాయ కార్మికుల పై భూస్వాములు జరుపుతున్న దౌర్జన్యాలను అరికట్టలేని విధానానికి నిరసనగా:-

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/-

కార్మిక చట్టాలు సక్రమంగా అమలు పర్చుటకు పూనుకోనందులకు, ఒకే పరిశ్రమకు ఒకే యూనియన్ వుండాలని శాసనం చేయనందులకు, వేజ్ బోర్డు నిర్ణయాలను కూడా అమలు పర్చని యజమానులపై కఠిన చర్యలు తీసుకో నందులకు పరిశ్రమలో వున్న వెల్ఫేర్ ఆఫీసర్సును ప్రభుత్వమే నియమించి, లేబరు డిపార్టుమెంటు క్రిందనే వుంచుటకు పూనుకోనందులకు అన్ని పరిశ్రమలకు సంబంధించిన కార్మికులకు ఉద్యోగులకు కనీస వేతనాలు నిర్ణయించ నందులకు, యూనియన్ గుర్తింపు విషయంలో అన్ని పరిశ్రమల్లోను రహస్య బ్యాలట్ ద్వారా ఎన్నికలు జరుపుటకు తగిన చర్యలు తీసుకొనినానందులకు.

Sri B. Rama Sarma:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,85,81,100 for Labour and Employment by Rs. 100/-

రాష్ట్రంలోనూటికి 40 శాతంగా వున్న వ్యవసాయకార్మికులకు కనీస వేతనం నిర్ణయించిన వేతనాలు అమలు జరిపించుటకు ప్రతి తాలూకా కేంద్రములో లేబరు ఆఫీసరును నియమించుటలో విఫలమవుతున్నందున-

Sri P. Sanyasi Rao:—Sir I beg to move:

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 1/-

ఐ. టి. ఐ. లలో పనిచేయు అటెండర్సుకు ఇంతవరకు పే స్కేల్సు నిర్ణయించనందున-

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 1/-

ఐ. టి. ఐ. లో సరియైన పనిముట్లు, మిషన్లు సక్రమంగా లేనందున విద్యార్థులకు ట్రెయినింగ్ సక్రమంగా లేనందున-

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 1/-

ఎంప్లాయిమెంటులో రిజిష్టరు చేసుకొని పని దొరకక మరొక చోటికి పోయి తిరిగి నమోదు చేయించుకుంటే ఆరునెలల వరకు ఎంప్లాయిమెంటు నుండి పంపనందున జూనియర్లు పనులకు పంపడం సీనియర్లుగావున్న వారు అట్లావుంచడం, సీనియారిటీ లేకుండా పోతున్నందున-

Sri C. V. K. Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/-

The agriculture labour should be provided social Security during unemployment by unemployment relief.

Sri P. Sanyasi Rao:—Sir, I beg to move;

To reduce the allotment of Rs. 1,59,45,000 for Relief and Rehabilitation by Rs. 1/-

విశాఖపట్నం తాలూకా నెలుమక్కుగార్మిం కణితిగార్మిం కాలిపోయినందున వేదకుటుంబాలకు, కనీసం బట్టలు సప్లయి చేయనందున ఒక పిల్ల చనిపోయినా ఆ కుటుంబానికి ప్రభుత్వం కొంత సహాయం చేయనందున-

Mr. Speaker:—Cut Motions moved.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్ష, లేబర్ డిమాండ్ చాల ముఖ్యమైనది. ప్రొడక్షన్ కంతటికి బేసిక్ స్ట్రక్చర్‌లో దీనికి ప్రముఖమైన పాత్ర వున్నది. అయితే మన లేబర్ డిపార్టుమెంట్‌గాని, లేక మన లేబర్ మంత్రికి గాని, ఏ రకమైన అధికారాలు లేవని. ఉన్న అధికారాలు కోర్టుల వల్లనో లేక యితర డిపార్టుమెంట్‌ల వల్లనో అభ్యంతరం వచ్చి లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ గాని, రూల్స్‌గాని ఎన్‌ఫోర్స్ చేయడం కోసం అవకాశం వారికి లేవని మనవి చేస్తున్నాము. లేబర్ యాక్ట్స్, స్టేట్ యాక్ట్స్‌గాని, సెంట్రల్ యాక్ట్స్‌గాని, ఉన్నప్పటికి వాటిని ఎన్‌ఫోర్స్ చేయడానికి మెషినరి చాల యిన్‌సఫిషియంట్‌గా, మీగర్‌గా ఉన్నదని చార్జి పెడుతున్నాను. లేబర్ మినిష్టర్‌గారు వారి స్టేట్‌మెంట్ లోనే 2 లక్షల 50 వేల మంది బీడీ అండ్ సిగార్ వర్కర్స్ ఉంటే 1966 యాక్ట్ ప్రకారం 53 వేల391 మంది వర్కర్సు మాత్రమే కవర్ అయ్యారని వున్నది. అంటే కొన్ని కంపెనీలు లైసెన్స్ అయినా లేకుండా పని చేస్తూ ఉండాలి, లేక లైసెన్స్ ఉండి కూడా డిపార్ట్‌మెంట్‌కు తెలియకుండా వారి చేత బానిస పని అయినా చేయిస్తూ ఉండాలి. 2 లక్షల 50 వేల మందిలో 63, 319 మంది వర్కర్స్ కవర్ అయ్యారు. మూడవ కారణం మెషినరి లోపంవల్ల కూడా ఈ డిఫెక్ట్ ఉండవచ్చు. యాక్ట్ ఉన్నప్పటికి, రూల్స్ వున్నప్పటికి ఎన్‌ఫోర్సింగ్ మెషీనరి అనేది యిన్‌సఫిషియంట్‌గా వున్నది. తద్వారా వర్కర్స్ యొక్క బెనిఫిట్స్ సాధించుకోడానికి వీలు లేకుండా పోతున్నదనేది తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

10-30 a.m.

దీనివల్ల ప్రభుత్వానికి రావలసిన రివెన్యూ కూడా రాకుండా పోతుంది. మనం ఎక్కువ రివెన్యూను పొందించుకోవాలన్నా మన ఎన్‌ఫోర్స్‌మెంట్ స్టాఫ్‌ను పెంచుకోవలసి ఉంటుంది. గత మూడు సంవత్సరాలుగా లేబరు డిమాండుపై చర్చలలో పాల్గొంటూ చెబుతూ వస్తున్నాను. ప్రతి జిల్లాలోను లేబరు ఎన్‌ఫోర్స్‌మెంటు ఆఫీసరు ఒకరు, ఇండస్ట్రియల్ రిలేషన్స్ ఆఫీసరు ఒకరు ఇద్దరూ కంపల్సరీగా ఉండాలని చెబుతూ వచ్చాను. కొన్ని జిల్లాలలో లేరు. ఒక్కొక్క ఆఫీసరు రెండు మూడు జిల్లాలు చూస్తున్నాడు. దీనివల్ల లేబరుకు పెద్దగా సేవ చేస్తున్నామనడంలో అర్థం లేదు. ఈ రోజుకు ఇద్దరు ఆఫీసర్లు లేని జిల్లాలు ఎన్ని ఉన్నాయో మంత్రి గారు సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను. ఆనాడు సభలో ప్రామిస్ చేసారు, ప్రకాశం జిల్లా క్రొత్తగా వచ్చింది కనుక పెట్టలేకపోయాం అన్నారు. ఈ రోజుకు కూడా పెట్టలేక పోతే మంత్రిగారికి ఉన్న వాల్యూ ఏమిటి. మనకున్న అధికారం ఏమిటి అనేది చూడాలి. మన రాష్ట్రంలో రెండే లేబరు కోర్టులున్నాయి—ఒకటి హైదరాబాదులో మరొకటి గుంటూరులో. అవి ఎట్లా సరిపోతాయి? సరిపోవు. విశాఖపట్టణం పెద్ద లేబరు సెంటరు, ఏలూరు, కర్నూలు, వరంగల్లు, నిజామాబాదు ఇటువంటి చోట్ల లేబరు కోర్టులు పెడితే తప్ప డిస్‌పూట్స్ పరిష్కారం కావు. హైదరాబాదులోని ఇండస్ట్రియల్‌ట్రిబ్యునల్‌కు 555 కేసులు రిఫర్ చేస్తే 318 కేసులలో ఎవార్డులు వచ్చాయి అవైనా ఎంత కాలానికి వచ్చాయో తెలుసుకోవాలంటే ఒక్క ఉదాహరణ చెబుతాను. తణుకు అక్కమాంబ బెక్స్‌పైల్పు కేసు, సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్పు కేసు రిఫర్ చేస్తే ఏడున్నర సంవత్సరాలకు కాని రిజల్ట్ రాలేదు. ఎన్ని వాయిదాలు, దీనికి డబ్బు ఎక్కడ నుంచి తెస్తాడు అసలే ఉద్యోగం పోయి అలో లక్ష్మణా అని ఏడుస్తుండే వాడు? చట్టం ఇచ్చిన న్యాయాన్ని తెచ్చుకోవాలంటే ఏడున్నర సంవత్సరాలు పడితే ఎంతమంది బ్రతుకుతారు, ఎంతమంది చస్తారని అడుగుతున్నాము. లేబరు కోర్టులను ట్రిబ్యునల్సుగా పెంచాలి. అప్పుడే వర్కర్లకు మేనేజిమెంటుకు వచ్చే తగాదాలు త్వరగా పరిష్కరించగలుగుతాము. ఈ విషయంలో మంత్రిగారు గతంలో ప్రామిస్ చేసారు కాని ఏమీ జరుగలేదు. ప్రావిడెంటు ఫండు సబ్ రీజియన్ ఆఫీసు గుంటూరులో పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఇతర రాష్ట్రాలలో ఆ విధంగా పెంచింది. గుంటూరులో పెట్టాలని నిర్ణయం జరిగిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ప్రివేలయి ఎందుకు పెట్టించలేకపోయారు? ఇంప్లిమెంటేషను విషయంలో మీ దృష్టికి అనేక సందర్భాలలో వచ్చింది. ఉదాహరణకు—విజయనగరంలో ఒక మార్వాడీ ఉన్నాడు. అయన ఈస్ట్ కోస్టు కమర్షియల్ కంపెనీ అని నడుపుతున్నాడు. మేనేజిమెంటు షేర్ కట్టడానికి విరాకరించడమే కాకుండా వర్కర్లు కట్టిన డబ్బును కూడా తినేస్తే డిపార్టుమెంటు ఏమీ చేయలేకపోయింది. చట్టాన్ని వయలేట్ చేయడమే కాకుండా వర్కర్లు కట్టిన మొత్తాన్ని కూడా తినేసాడు. వారి రక్తాన్ని త్రాగేసాడు. మినిమం వేజెస్ అమలు చేయడం లేదు. డిపార్టుమెంటుకు సంబంధం ఉందా లేదా అని అడుగుతున్నాను. ఇంత ఇన్‌ఎఫిషియంట్‌గా ఉన్నారా అని అడుగుతున్నాము. మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఇక బ్రేడు యూనియన్ రైట్స్ విషయం. మెడికల్ ఎంప్లాయీస్ హంగర్ స్ట్రయిక్ చేస్తున్నారు. బ్రేడ్ యూనియన్స్ చట్టం వీరికి వర్తిస్తుందని కేంద్ర ప్రభుత్వం క్లారిఫికేషను ఇచ్చారు.

సఫర్‌గంజ్ హాస్పటలు విషయమై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఆధారం చేసుకుని వారికి బోనస్ యూనియన్ హక్కులు లేకుండా అజిగత్రొక్కుతున్నారు: దీనిపై హంగర్ స్ట్రయిక్ జరుగుతోంది. లేబరు డిపార్టుమెంటు ఏమీ చేయగలిగింది లేదా? కేంద్ర ప్రభుత్వం చెప్పారు కదా. యూనియన్ రైట్సు కాపాడుకోడానికి హంగర్ స్ట్రయిక్ జరుగుతుంటే లేబరు డిపార్టుమెంటు ఎట్లా నిద్రపోతున్నదో ఇదొక ఉదాహరణ. ఎఫిఎస్ ఆర్‌టిసికి సంబంధించి వోట్ లో ఒక మాట చెప్పారు According to the Code of Discipline and its recommendations, the Management alone have to raise the issue and enter into collective agreement with the employers on general issues. వ్రాయడమైతే వ్రాసారు కాని ఒక్క సూటి ప్రశ్న అడుగుతున్నాను. ఆర్‌టిసి యూనియన్‌కు మొన్నవే ఎన్నికలు జరిగాయి శాసన సభ, పార్లమెంటు ఎన్నికలకు మించి కాన్వాసింగ్ జరిగింది. గతంలో రికగ్నైజ్ ఐన యూనియనును ఓడించడానికి ప్రయత్నం చేస్తే గెలవడం జరిగింది. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ఎక్కడ ఉంది? రాష్ట్రం మొత్తం మీద జవరల్ ఇష్యూల మీద వారితో చర్చించవలసి ఉండగా పోటీ యూనియన్లను ఎంకరేజి చేస్తూపోతున్నారు. ఇది ఇల్లాగే జరిగితే మెజార్టీ యూనియను త్వరలో సమ్మెలోనికి పోయిజాతీయ రహదారులు దెబ్బ కొట్టడానికి మీరే కారణం అవుతారని చెబుతున్నాము. ఎపిఎస్ ఆర్‌టిసి వర్కర్ల యూనియను విషయంలో ఈ ప్రిన్సిపల్‌ను మీరే ఎందుకు వయలేట్ చేస్తున్నారని సూటి ప్రశ్న వేస్తున్నాను. చెప్పేవి శ్రీరంగ నీతులు, చేసేవి మాత్రం మంచి పనులు కావని చెప్పవలసి ఉంటుంది మినిమం వేజెస్ చట్టానికి సంబంధించి రెండు మూడు సంవత్సరాలకు రివిజన్ చేయవలసి ఉంటుందని చెప్పారు. రెండు మూడు సంవత్సరాలలో రివైజ్ చేసినది మన రాష్ట్రంలో ఒక్కటైనా చెప్పండి రివిజన్ అనేది కాస్టు ఆఫ్ లివింగ్ ఇండెక్స్ పెరిగితే చేయడమే కాని వేరేమీ లేదు. దేశంలో పరిశ్రమలు పెరిగేటప్పుడు వ్రయారటీలు పెరిగినప్పుడు ఆనాటి కండిషన్సులో జీతాలు పెంచవలసి ఉంటుంది. ఆ యాస్పెక్టు మీకు లేనే లేదు. ఆంజయ్య గారు ఆదర్శవంతమైన చట్టం చేసాం అన్నారు, మనమూ అనుకున్నాం- 10-40 a. m
ముతా జట్టు హమాలీలకు సంబంధించిన చట్టం. చట్టం చేసాము కాని ఇంతవరకు వానికి స్కీము తయారు చేసామా అని అడుగుతున్నాను స్కీము లేనిదే ఏ చట్టం చేసినా ప్రయోజనం ఉండదు అద్దంలో రూపాయిల మూట చూపించినట్లే ఉంటుంది. కేవలం హైదరాబాదు, విజయవాడ, ఆదోని మూడుచోట్లకే దీనిని పరిమితం చేసారు. హమాలీలు జట్టు పని వారు, ముతా కూలీలు ఈ మూడు ప్రదేశాలలోనే ఉన్నారా? లేక మూడు ప్రాంతాలకు ఒక్కొక్క వరప్రసాదం, తిరుపతి ప్రసాదం మాదిరి, ఇచ్చారా రాజమండ్రిలో ఎంతమంది ఉన్నారు? విశాఖపట్టణంలో ఎంతమంది ఉన్నారు? నిజామాబాదులో ఎంతమంది ఉన్నారు? ఈ చట్టాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ వర్తింపచేయాలి. ఆందోళన లేదు కనుక చట్టం చేసాము అంటున్నారు స్కీము ఎక్కడ? స్కీము చేసినప్పుడు కాని కాకపోతే వారికి బెనిఫిట్స్ ఎట్లా వస్తాయి? దీనిపై మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఇక షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు చట్టం ఉంది. గ్రాట్యుయిటీ విషయంలో కోర్టు తీర్పు చెప్పింది. ఐదు సంవత్సరాల సేవలు పని చేసిన వారికి ఇవ్వనక్కరలేదని చెప్పింది. షాప్స్‌లో ఉండే యజమాని గుమాస్తా

రోజూ ఎదురెదురుగా కూర్చుండి పనిచేస్తారు. ఏ మాటా మాట్లాడచ్చినాగుమాస్తా ఉద్యోగం తీసివేస్తాడు. సర్వీసు బెనిఫిట్స్ ఇంట్రడ్యూసు చేయకపోతే చాలమందిని తీసివేయడానికి వీలవుతుంది. వారికి సర్వీసు గారంటీ లేకుండా పోతుంది. కనుక ఈ సవరణ తీసుకురావాలని కోరుతున్నాను క్లోజర్సు, లాకౌట్స్, విక్టిమైజేషను విషయంలో మనం చాలా ప్రొగెసీవ్‌గా ఉన్నామని అన్నారు. పందలపాక మిల్లులో లాకౌట్ చేసాడు. ఏమి చర్యతీసుకున్నారు? తీసుకున్నచర్య అమలులోకి వస్తుందా? ఆలాగనే ఆంధ్రఫౌండ్రి విషయంలో ఎందుకండి హరిశ్చంద్రి ప్రసాదుగారు అంటే ఈ ప్రభుత్వానికి హడలు? మంత్రులుప్రసాదుగారిని చూస్తే ఒణికిపోతారెందుకండి? కంగారు పడతారు ఎందుకండి? ఆయన ఇండస్ట్రీకి దెబ్బతగులుతుందని 70 లక్షల రూపాయలు గవర్నమెంటు యొక్క బొక్కసంలో డబ్బు ఇచ్చి ఇండస్ట్రీని బ్రతికించడం కోసం ప్రయత్నం చేశారు 70 లక్షల రూపాయలు ఇచ్చి ఆయనను ఇండస్ట్రీ తయారు చేయమని చెప్పి ఆ డబ్బు ఇచ్చిన తరువాత లాకౌటు ప్రకటించి హైకోర్టు తీర్పుకు భిన్నంగా డిపార్టుమెంటు ఎడ్వైజుకి భిన్నంగా ఆయన లాకౌటుచేశారు అంటే మీరు ప్రొసిక్యూషన్ చేస్తున్నామన్నారు. మీరు పెట్టే ప్రొసిక్యూషన్‌లో ఎన్ని లూప్‌హోల్సు ఉంటాయి. అటువంటి పెద్దవాళ్ళ ఇన్‌ప్లయన్స్ మన మెషినరీ మీద లేనప్పుడే మీరు ఏదైనా ఏక్షను తీసుకోడానికి వీలు అవుతుంది, నేను ఒక సూటి ప్రశ్న వేస్తాను, 75 లక్షలు రూపాయలు మన బొక్కసంలో డబ్బు హరిశ్చంద్రి ప్రసాదుకి, కోటీశ్వరుడుకి. ఆంధ్ర జిల్లాకి ఒక దెబ్బతోటి లాక్ అవుట్ ప్రకటించి ఉద్యోగాలు తీసి పారేశారే వాళ్ళ యొక్క బ్రతుకులను ఎలా కాపాడగలరు అని అడుగుతున్నాను. ఇది మన ప్రభుత్వం యొక్క విధానం. కోటీశ్వరుల యడల వర్కర్ల యడల వివక్ష దృక్పథంతో బిహేవు చేస్తున్నారు అంటే ఈ కోటీశ్వర్లుకి, మిల్లు యజమానులకి దాసోహం చేసే స్థితి ఈనాడు మన ప్రభుత్వానికి వచ్చింది. అంటే మనం చెప్పే పోలసీలకు మనం అనుసరించే అనుసరణకు అస్తిమశకాంతరం తేడా ఉంది. అలాగే లేబరు వెల్ఫేరు ఆఫీసు సంగతి కూడా ప్రతి బడ్జెట్టులోనూ, ప్రతి సైము లోనూ కూడా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ప్రతి ఫాక్టరీలో కూడా అతనే అప్పాయింటు చేసుకుంటాడు. కంపల్సరీగా ఉండాలి కాబట్టి. జీతము అతనే ఇస్తాడు. అతను ఎందుకు ఉపయోగ పడున్నాడు అంటే ట్రేడు యూనియన్‌లో ఏక్టివ్‌గావున్న వాడిని తీసివేయడానికి లేకపోతే జీతాలు అడుగుతుంటే, ఏజిటేట్ చేస్తుంటే వాడిని తీసివేయడానికి వర్కర్స్ యొక్క రైట్స్‌ని దెబ్బ కొట్టడం కోసం. కాబట్టి ఆ యజమానుల దగ్గర డబ్బు ప్రభుత్వమే తీసుకొని ప్రభుత్వ ఆఫీసర్లనే పెట్టాలి. కేవలం యజమానుల యొక్క స్వంత మనుషులు ఉండడానికి వీలు లేదని అనేక సందర్భాలలో మీ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం మటుకు - చావ క్రింద చన్నీళ్లులాగ కూర్చుంటుంది. వాళ్ళకు చీమ కూడా కుట్టడం లేదు. దీనివల్లనే ఎక్కువ ప్రొబ్లమ్స్ వస్తున్నాయి ప్రతి ఫ్యాక్టరీలో కూడా వాడు ప్రయివేటు ఏజంటుగా ఉండి ఈ రకంగా సమ్మెలు అయినా గాని, లాకౌట్లు అయినా గాని అతడు కారణభూతుడు అవుతున్నాడు అందుచేత లేబరు ఇన్స్‌పెక్టర్ మీద మన డిపార్టుమెంటుకి కంట్రోలు ఉండాలి. తరువాత అనేక ఇండస్ట్రీలలో ఎప్లాయిమెంటు ఉంటున్నారు. కాని వారు ఏ ట్రేడులో పాను ఆయ్యారో ఆ ట్రేడులో వారికి ఇవ్వడం లేదు. క్లర్కులుగానో షెల్టర్స్ గానో పెడుతున్నారు.

ఏ క్రేడులో డిప్లమో హోల్డరు అయ్యాడో అదే క్రేడులో ట్రయినింగు ఇవ్వాలి మన ఫాక్టరీస్ ట్రయినింగు అయినవాళ్ళని పేపురోకుండా క్రొత్తవాళ్ళని తీసుకుంటున్నారు. అటువంటప్పుడు వాళ్ళను ఎప్రెంటీసులను చేయడంవల్ల ప్రయోజనం ఏమిటి? మరి అటువంటప్పుడు ఆ ఫ్యాక్టరీస్ యజమానులను ప్రాసిక్యూట్ చేయడానికి మీరు సిద్ధముగా ఉన్నారా? ప్రతి ఫ్యాక్టరీలోనూ కూడా ఇది జరుగుతోంది. పెంద్రలు గవర్నమెంటు డిపార్టుమెంటులోనూ, స్టేటు గవర్నమెంటు డిపార్టుమెంటులోనూ అనేక విధాల, ఫ్యాక్టరీస్‌లో అటువంటి అక్రమాలు జరుగుతున్నాయి. మొన్ననే ఆరు వేల మంది బజారులో పడ్డారు. సమ్మె చేశారు. అటువంటి పరిస్థితి రానివ్వ వద్దని కోరుతున్నాను. తరువాత వారికి సరి అయిన ఎమినిటీస్ లేవు. వారికి బస్సు ఫేరు ఇవ్వరు. ఏక్సిడెంటు జరిగితే వాళ్ళకు హాస్పటల్‌కి వెళ్ళడానికి రైటు లేదు. మనం బానిస విధానం రద్దు చేయాలని చెబుతున్నాము కాని వాళ్ళ పరిస్థితి బానిసల కంటే అధమాధమముగా ఉంది. అందుచేత వాళ్ళ ప్రాబ్లెమ్‌ని మీరు చాల జాగ్రత్తగా డీకిల్ చేయాలి. మినిమమ్ వేజస్ అప్లయి చేయడానికి రాజమండ్రి సామిల్లు జోను 2 లో ఉంది కనుక వీలు లేదు అంటున్నారు. కాని రాజమండ్రి సామిల్లు దాని నామెన్ క్లెచరే రాజమండ్రి సామిల్లు. ఒక్క వెంట్రుక వాసి మున్సిపల్ లిమిట్స్‌కి అవతల ఉంది. వర్కర్స్ అంతా రాజమండ్రిలోనే ఉంటారు. యజమానులు కూడా రాజమండ్రిలోనే ఉంటారు. కాని దానిని మన డిపార్టుమెంటువారు జోను 2 లో ఉంది అని అంటారు మినిమమ్ వేజస్ ఫిక్సు చేసేప్పుడు ఈ రకమైన ఆటంకాలు వస్తున్నాయి. దీనివల్ల వర్కర్స్‌కి ఏమైనా న్యాయం జరుగుతుందా? అది గవర్నమెంటు ఫ్యాక్టరీ కదా మరి ఇటువంటి కొలతబద్ద తీసుకుంటే అది యజమానులకు న్యాయం చేసేదా? ఇట్లాగే మనం అగ్రికల్చర్ లేబరుకి మనం మినిమమ్ వేజసు ప్రకటించాము. కాని దానిని అమలు జరపడం కోసం మెషినరీ కావాలని ప్రతి ఎస్సెంబ్లీలోనూ మేము గొడవ చేస్తుంటే తాసీలుదారుకు, బి.డి.ఓ. లకు ఇచ్చాము అంటారు. వాళ్ళకు అసలు ఖాళీ ఉండదు. తాసీల్దారే గవర్నరు ఒక తాలూకాకి. ఆయనకు అసలే ఖాళీ ఉండదు. అట్ట అడుగున ఉన్నటువంటి హరిజెనుల ఆర్థికంగా వెనుకబడిన పేద వారి యొక్క సమస్య అయిన ఈ మినిమమ్ వేజసుని అమలు జరపడం కోసం ఈనాటికి కూడా మనం మిషినరీని ఇవ్వలేదు. దానివల్ల ఏర్పడ ఉన్నప్పటికీ కూడా అనేక ప్రాంతాలలో తెలంగాణాలోనూ, మూడు పావలాలకి వని చేయించుకునే గ్రామాలు ఉన్నాయి. అందరినీ అనడంలేదు. కొన్ని ప్రాంతాలలో ఇంత వెనుకబడ్డ తనం ఉన్నటువంటి గ్రామాలు ఉన్నాయి. అసలు మనం ఫిక్సు చేసిందే తక్కువ. అది ఎన్‌ఫోర్సు చేయాలి అంటే మెషినరీ లేదు. అందుచేత మనం రైవల్ యూనియన్‌ని ప్రోత్సహించే విధానం అరికట్టకపోతే ఇండస్ట్రియలు పీసు ఉండదు అని మీ ద్వారా మంత్రిగారికి తెలియ చేస్తున్నాను. ఒక ప్రక్కని ఒకే ఇండస్ట్రీకి ఒకే యూనియను అని మనం సిద్ధాంతం చెబుతున్నాము. అటువంటప్పుడు ఒక రికగ్నైజ్‌డ్ యూనియన్ ఉండగా మీరు ఇంకో యూనియన్‌ని ఎన్‌కరేజ్ చేయడంలో అర్థం ఏమిటి? మీరు అంటే వ్యక్తిగతంగా మీరు అని కాదు నా ఉద్దేశం. ఐ.ఎన్.టి.యు.సి. లో నాలుగు గ్రూపులు ఉండవచ్చు. కాంగ్రెసు వారిలో రెండు ఉండవచ్చు. మూడు ఉండవచ్చు. క్రొత్తగా జనతా పార్టు రావచ్చు. ఏమైనప్పటికీ

ప్రివిపుల్ని బ్రేక్ చేసి ఇండస్ట్రియల్ పీసుని భగ్నపరిచే విధానం సూత్రం ప్రభుత్వ యంత్రాంగం ఎన్‌కరేజి చేస్తుంటే దాని వల్ల ప్రొడక్షన్ దెబ్బ తింటుంది. దానికి వచ్చే కాంప్లికేషన్స్‌ను అన్నిటినీ కూడా ప్రభుత్వమే వేరు చేయవలసి వస్తుంది. లేబరు కోర్టులు, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్స్, ఎన్‌ఫోర్సింగు మెషినరీని వీటినన్నిటిని పెంచిన నాడే మనం ఈ గ్రుడ్డిలో మెల్లగా ఉన్న ఏక్టులను అమలు జరపడానికి వీలు అవుతుంది దీనికి ఎల్లాట్‌మెంటు కూడా బహు తక్కువ చేశారు. అది కూడా పెంచాలి. ఇట్లా చేసి వర్కింగు క్లాసుకి అనుకూలంగా పెట్టుబడిదారులకు లొంగిపోకుండా బ్యూరోక్రసీకి తలవంచకుండా కనీసం రూపాయలో ఐదు పైసలు పని అయినా చేస్తారని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. వి. అంజనేయశర్మ (సత్తెనపల్లి):—అధ్యక్ష, కార్మిక శాఖామాత్యుల వారు సభవారిముందు ఉంచిన డిమాండ్స్‌ని బలపరుస్తూ కొన్ని విషయాలు వారి దృష్టికి తమ ద్వారా తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాను. ప్రస్తుతం అమలులో ఉన్నటువంటి బడ్జెటింగ్ సిస్టమ్‌లో ఈ కార్మిక శాఖ అనేటటువంటి దానిని అమాంబాపతు డిపార్టుమెంటుగా ఎంచుకుంటారని అంటూ ఉంటారు. దానికి పూర్వపు పేరు మిసు లేనియస్ 88. దీనిని బట్టే దీనియొక్క ప్రాముఖ్యతను గుర్తించకుండా చాల తక్కువ ఎల్లాట్‌మెంట్స్ ఇస్తున్నారని మా మిత్రుడు వంకా సత్యనారాయణగారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అవి చేయవలసినటువంటి పని చాల బృహత్తరమైనది. మరి రాష్ట్రం మొత్తం పారిశ్రామిక శాంతిని కాపాడవలసినటువంటి బాధ్యత దీనికి ఉన్నది. మన రాష్ట్రం మొత్తం మీద కార్మికులు సంఖ్య చూసుకుంటే దాదాపు ఒకటిన్నర కోట్ల మంది వ్యక్తులు కార్మికులుగా పని చేస్తున్నారు. అందులో 60 లక్షల మంది వ్యవసాయ కార్మికులు. మిగతావారు పారిశ్రామిక కార్మికులుగా పని చేస్తున్నారు. 11 వేల ఫ్యాక్టరీసు మన రాష్ట్రంలో ఉన్నాయి. మరి వాటన్నిటికి సేఫ్టీ మెజర్స్, ఫ్యాక్టరీ ఏక్టు, ఇండస్ట్రియల్ రిలేషన్స్ ఇవి అన్నీ అమలు చేయవలసిన దానిని అమాంబాపతు డిపార్టుమెంటుగా చూడడం చాల అక్రమం అని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదీగాక ఇది రెవిన్యూ ఎర్నింగు డిపార్టుమెంటు కాకపోవడం వల్ల కూడా దీని తట్టు చిన్న చూపు చూస్తున్నారు. ఈ విషయాలు అన్నీ గమనించి మరి 15 నో అఖిలభారత కార్మిక శాఖామాత్యులు. వందగారు అధ్యక్షత వహించేవారు, వారు కేంద్ర కార్మిక మంత్రిగా ఉండే వారు మీరు ఏమి చెప్పారు అంటే మీరు మీ డిపార్టుమెంటులో లైసెన్సింగు ఫీజును కనుక ఎక్కువ చేసుకుంటే ఆ లైసెన్సింగు ఫీజు అంతటినీ కూడా ఈ డిపార్టుమెంటుకి ట్రాన్స్‌ఫర్ చేయడానికి ఉపయోగించవలసి ఉంటుందని ఆ పని చేద్దామని వారు ఒక తీర్మానం చేసుకొని దాని ప్రకారం ప్రతి చీఫ్ మినిష్టరుకి సర్క్యులర్ పంపించారు. అందువల్ల 1970 వ సంవత్సరంలో ఈ రేట్సు అన్నీ రివైజు చేయడం జరిగింది. ఫ్యాక్టరీసు డిపార్టుమెంటు. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు డిపార్టుమెంటు దానికి ఉపయోగకరంగా ఉండేటట్లుగా లైసెన్సింగు ఫీజు పెంచితే ఒక్క ఫ్యాక్టరీసు డిపార్టుమెంటులోనే సంవత్సరానికి 21 లక్షలు రూపాయలు ఆదనంగా లైసెన్సుల ద్వారా ఫ్యాక్టరీసు దగ్గరనుంచి రాబట్టారు. అదే విధంగా షాప్స్ అండు ఎస్టాబ్లిష్‌మెంట్సులో కూడా చాల మొత్తం 40 లక్షలో 50 లక్షలో ప్రతి సంవత్సరం కూడా రాబట్టడానికి

ఏర్పాటు చేశారు. అయితే ఆ డిపార్టుమెంటు పెడితే ఏమైనా బలపరిచారా? ఆ డిపార్టుమెంటు పని చేసే పరిస్థితులు కలుగచేశారా అంటే అది మృగ్యం. ఏమిటంటే అప్పుడు ఎక్కడైనా ఏక్సిడెంటు జరుగుతుంది ఎక్కడైనా సమ్మె జరుగుతుంది. ఈ సందర్భంలో వెంటనే పోయి దానికి సమస్య పరిష్కారం తీసుకు రావాలి. ఏక్సిడెంటు అయితే ఎందుకు జరిగిందో, యజమాని తప్పు ఏమిటో ఎవరి తప్పులు ఏమిటో సాక్ష్యాలు సేకరించవలసి ఉంటుంది. అటువంటప్పుడు వాళ్ళకు ఆఖరికి టెలిఫోను సౌకర్యాలు లేవు. ఆఖరికి కారు సౌకర్యం లేదు. వారు బస్సులో ఎక్కి అక్కడికి వెళ్ళేప్పటికి రోజున్నర పడుతుంది. ఈ లోపల యజమాని సాక్ష్యాన్ని అంతటినీ నాశనము చేస్తాడు. మరి కార్మికుడికి రావలసిన నష్టపరిహారం వచ్చే అవకాశం లేదు. అదే విధంగా సమ్మెలు అవి కూడా సరి అయిన సైములో జోక్యము కలుగజేసుకుంటే పరిష్కారానికి అవకాశం ఉంది గాని వారు తీరికగా బస్సు ఎక్కిపోవడం లేకపోతే అదే యజమానిని కారు అడుక్కుని కనుక వీరు అక్కడికి పోతే మరి ఆ కారు ఇచ్చినటువంటి ఆయన ఏమి చెబితే అదే వారు చేయవలసి ఉంటుంది గాని అంతకుమించి చేసే అవకాశం లేదు. నేను మనవి చేసేది ఏమిటంటే డిపార్టుని పెంచాలి. ఉదాహరణకు చెబుతాను. 11,000 ఫ్యాక్టరీసు నున రాష్ట్రంలో ఉంటే మనకు ఐ.ఎల్.ఓ స్టాండర్డ్సు ప్రకారం 150 ఫ్యాక్టరీసుకి ఒక ఇన్స్‌పెక్టర్ ఉండవలసి ఉంటుంది. మనకు మొత్తం 19 మంది ఉన్నారు. 10-50 a. m.

మనకు 19 మంది వున్నారు. అంతర్జాతీయ సూత్రాల ప్రకారం 70 మంది వుండవలసిన దానికి 19 మంది ఆఫీసర్ల చేత ఎట్లా పని చేయించదలచుకొన్నారో వారు ఎట్లా పని చేస్తున్నారో తెలియడం లేదు, కార్మికులకు ఎట్లా రక్షణ కలుగుతుంది? ఏ విధంగా వారి సమస్యలను పరిష్కరించగలుగుతారు అనేది ప్రభుత్వం ఆలోచించాలి. 1970 నుంచి చూస్తే డిపార్టుమెంటు దగ్గర కోటి రూపాయలు ప్రోగైనది. కాని ఫ్యాక్టరీలకు ఖర్చు పెట్టినది లేదు. షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సులో 1960 లో మనకు 16 షెడ్యూలు ఇండస్ట్రీసును వుండేవి. దానిలో 16 లక్షల వర్కర్స్ కవర్ అయ్యేవారు. ఇప్పుడు కోటి 16 లక్షలు కవర్ అవుతున్నారు. 32 షెడ్యూలు ఇండస్ట్రీసు వున్నాయి. అప్పుడు ఎంత మంది వున్నా ఇప్పుడూ అంతే మంది వున్నారు? 195 మందే వున్నారు. సమస్యలమ ఎట్లా ఎదుర్కొంటారు. యాజమాన్యము చెప్పిన ప్రకారం ప్రాసుకుని కార్మికుల న్యాయమైన హక్కులను నాశనం చేయడం తప్ప కార్మికులకు బలము లేదు. సంఖ్య లేదు, జాతీయ ప్రాముఖ్యము గల శ్రీశైలం ప్రాజెక్టులో అనేక రకాల కార్మికులు వున్నారు. ప్రావిడెంట్ ఫండు, వర్క్ చార్జుడ్, కాజువలు లేబరు. వర్క్ చార్జెడ్ వారికి కాజువలు లేబరుకు వేతనములో తేడా వుంది. ఇద్దరూ ఒకే కాలము మంచి పని చేస్తూ వుంటారు. వర్క్ చార్జెడ్ వారికి రూ. 10 లు కాజువలు లేబరుకు రూ. 5 లు యిస్తున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారితో చెబితే కాజువలు వర్క్‌చార్జికి కూడ అదే వేతనము యివ్వాలని నిర్ణయించారు. కాని కొండవాలుకకు మందువేస్తే ఉన్న వాలుక ఊడిపోయిందన్నట్లు వీరిని రిట్రెంచ్ చేసి కన్‌స్ట్రక్షన్ కార్పొరేషనుకి అప్పగించారు. ట్రాన్సఫర్ చేసేటపుడు వారికి ఏమి రక్షణ కలుగ చేశారనేది వుంది.

కాంట్రాక్టు ఆక్టు క్రింద లేబరు కమీషనర్ కనీస కూలి రూ. 4 లుగా నిర్ణయించారు. అక్కడ 30 వేల మంది కంట్రాక్టు వర్కర్స్ పని చేస్తున్నారు. రూ. 2, రూ. 3 లు తీసుకునేవారు నూటికి 90 మంది ఉన్నారు. దీనిని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికి వారివల్ల కావడములేదు. 2, 3 రోజుల నుంచి అక్కడ సమ్మె జరుగుతోంది. లేబరు కమీషనర్ నిర్ణయించిన రూ. 4 ల కూలికి కూడ వారు నోచుకొనలేదు. 2, 3 రూపాయలతో తృప్తిపరిచి తప్పుడు రికార్డ్సు ఏర్పాటు చేస్తున్నారు. దీనిని సరిదిద్దడానికి వీరు 18 చట్టాలను అమలు చేయాలి. 60 లక్షల మంది వున్న వ్యవసాయ కార్మికుల మినిమమ్ వేజెస్ హక్కును కాపాడాలంటే ప్రస్తుతము వున్న వ్యవస్థ, వారి మీన్స్ చాలవు అని విజ్ఞప్తి చేస్తున్నాను. భారత దేశములోని రాష్ట్రాలలో వేజ్ బోర్డుని కాన్‌స్టిట్యూట్ చేసినది మన రాష్ట్రమే. ఇక ఏ రాష్ట్రము కాన్‌స్టిట్యూట్ చేయలేదు. దానికి ఛైర్మన్ మెహర్‌గారు. త్రైపాక్షిక కమిటీగా ఈ వేజ్ బోర్డు పని చేసినది. వారికి సిఫార్సులను ఏకగ్రీవముగా అంద చేసినది. నేషనల్ లేబరు కమీషన్ గజేంద్రగడ్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేయబడినది ఈ విషయాలను ఆలోచించి 3 బౌండ్ పుస్తకాలలో రికమెండేషన్స్‌ని యిచ్చారు. అవస్నీ బుట్టదాఖలైనాయి. ఏ ప్రభుత్వమూ అమలు చేయలేదు. ఏ వేజ్ బోర్డు అయినా ఏకగ్రీవముగా సిఫార్సు యిచ్చి నట్లయితే దానిని చట్టబద్ధము చేసి చట్ట రీత్యా అమలు చేయాలని వుంది. ఆ వేజ్ బోర్డు పీరియడ్ 1975 తో అయిపోయింది. వేజ్ బోర్డు నిర్ణయాలకు చట్ట రీత్యా చేయకపోయేటప్పటికి నష్టము జరుగుతోంది. వేజ్ బోర్డు రికమెండేషన్స్ స్టాట్యుటరీ బేసిస్ మీద పెటాలి. ఎంప్లాయ్‌మెంట్ శాఖ కూడ వీరి క్రిందనే వుంది. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజిలో ఎవరైనా రిజిస్టర్ చేసుకుంటే 3, 4, సం.ల వరకు మొదటి కాల్ రాదు. ఇదివరకు 6 నెలలకొకసారి రెవ్యూ చేయాలని వుండేది. ఇప్పుడు సంవత్సరం అయింది. రెండు సంవత్సరాలు ఎందుకు కాకూడదు? 2 సం. ల వరకు ప్రభుత్వము ఉద్యోగము యిచ్చేది వుందా? ఎక్కడో వున్నవారు ఆఫీసుకు వచ్చి రెవ్యూ చేసుకొనకపోతే వారి సీనియారిటీ దెబ్బతింటుంది. అందువల్ల రెన్యూయల్ 2 సం. ల కొకసారి అని పెటాలని మనవిచేస్తున్నాను. 1 : 10 అమలు చేస్తున్నారు. ఒక ఖాళికి 10 మందిని పంపిస్తారు. 20 మందిని పంపితే దానిలో తగినవారిని తీసుకుంటారు. ఈ రేషియో ఎందుకు పెంచకూడదు? మన రాష్ట్రములో మన ఫామిలీ వన్ జాబ్ అనేది కొంతకాలము అమలు జరిగింది. కొన్ని కుటుంబాలలో ఉద్యోగాలు దొరక్కుండా వున్న పరిస్థితులలో దానివల్ల కొంత ప్రయోజనము చేకూరింది. దానిని మరల రివైవ్ చేయాలని మనవి చేస్తున్నాను. ఐ.టి.ఐ. లు రాష్ట్రమంతా ఏర్పాటు చేస్తున్నారు, దానివల్ల అనేకమంది విద్యార్థులు లాభపడ్తున్నారు. పారిశ్రామికంగా ప్రాముఖ్యముగల గుంటూరులో ఐటిఐ లేదు. అక్కడ పొగాకు పరిశ్రమ, సిమెంటు పరిశ్రమ వుంది. జూట్ పరిశ్రమ, టెక్స్‌టైల్ పరిశ్రమ వుంది. అక్కడ ఐ.టి.ఐ లేకపోవడం అన్యాయము. అందువల్ల ప్రభుత్వము గుంటూరుపట్టణములో ఐ.టి.ఐ. ని స్టార్టు చేయాలని కోరుతున్నాను. గుంటూరులో బిఐటి కంపెనీ వుంది. ఆ కంపెనీ చాలా చేతులు మారింది. ఆ కంపెనీని కొన్న బొంబాయిలోని మార్వాడీలు నడపకుండా దాల ఆక్రమము చేశారు. తరువాత ఆంధ్రవారు పుచ్చుకున్నారు. ఎక్కువ భాగాలు

మూసివేశారు. ఏమీ ఏనిలేదు. వర్కర్స్‌కి గ్రాట్యుయిటీ సక్రమముగా యిచ్చారో లేదో అనేది అనుమానంగా వుంది. ఆ కంపెనీని రివైవ్ చేసి ఆక్రమంగా ఉద్యోగము చేస్తున్న వారికి ఉద్యోగాలు యిప్పించే అవకాశము వుంటుందేమో ప్రయత్నము చేయవలసిందిగా కోరుతున్నాను. మిత్రులు వంకా సత్యనారాయణగారు ఒక ఫిర్యాదు చేశారు. ఏపియస్ ఆర్‌టిసి రికగ్నయిజ్ యూనియన్‌ని కాదని అన్‌రికగ్నయిజ్ యూనియన్‌తో సంప్రదింపులు జరుపుతున్నారని అన్నారు. పొలిటికల్ డెమక్రసీ అనేది క్రేడ్ యూనియన్ రంగములో వర్తించకూడదని సుప్రీమ్ కోర్టు చెప్పింది. 51 శాతము మెంబర్‌షిప్ వున్న యూనియన్ వుంది. రెండవ యూనియన్ 49 శాతము వుంటుంది. దాదాపు సమాన బలమును కలిగివున్నాయి. ఎ 75 శాతము సభ్యత్వము కలిగివుంటే దానిని 100 శాతముగా పరిగణించవచ్చును కాని 51, 49 శాతము వున్నపుడు రెండవ యూనియన్‌ని అంత తేలికగా ఇగ్నోర్ చేయకూడదు. అవతల యూనియన్ కూడ బలమైన యూనియన్ అయితే ప్రభుత్వము అందరిని పిలిచి మాట్లాడవలసిన అవసరం వుంది. కేరళలో వున్న పరిస్థితి ప్రకారం అన్ని సాధారణ సమస్యలలో కన్సీలియేషన్, ఆర్బిట్రేషన్, అడ్జూడికేషన్ అన్ని యూనియన్స్‌తోను జరుపుతున్నారు. జనరలైజ్ చేసి మంత్రిగారు ఆలోచించవచ్చును. 51 శాతము వున్నంతమాత్రాన మొత్తముగా అవతల యూనియన్‌ని ఇగ్నోర్ చేయడము అంటే పారిశ్రామిక శాంతిని అనుమానించవలసి వుంటుంది.

Sri M. Narayan Reddy :— Mr. Speaker, Sir, while supporting the Demand I wish to compliment the Hon'ble Minister and his Department for doing some good work during the last two years. Specially there was lot of activity on all fronts until some time back. But whatever good work might have been done or is proposed to be done would have much effect unless the entire thinking of department and approach is changed in these days. In what respect it is necessary I will point out. 11-00 a. m.

In our State the total labour force is now 122 lakhs as shown by the Hon'ble Minister himself in his note. Out of that you will kindly see where is the consideration of Labour Department activity; 68 lakhs out of 120 lakhs are agricultural labourers who live in 28,000 villages of Andhra Pradesh ; again 40 lakhs handloom Workers live in villages ; both put togeter they come to 108 lakhs out of a total of 122 lakhs. In addition there are 2.5 lakh beedi workers they again live in villages this figure is a little less, it should be more. So, 111 lakh workers are in rural areas and villages with partial and seasonal employment and in some places with no employment for most of the year. Out of this, the industrial workers are only 2.5% in all, 4 lakh workers are employed by the industries in our State which come under jurisdiction of various departments. Therefore all our concentrations is on the urban areas and on the organised industrial workers who are getting comparatively better and more remunerative wages. We are Confining our activity to 4 lakh workers

without doing much for the 118 lakhs of labour force which is scattered and widespread in all villages. Therefore the approach should be changed. The outlook and emphasis should be changed to see how best we can provide relief. I am not referring to employment. in the traditional sense by registering one's name in the Employment Exchange and getting employment somewhere. There must be self-employment. How do we educate them and how do we help them to get self-employment. For this purpose, I would suggest the Creation of Rural Employment Fund as was done in West Bengal in recent years with greate success. There, a fund has been created by charging some cess and surcharge on land revenue, sales tax and other taxes ; thereby they collected crores of rupees for the pupose of providing rural employment by way of so many activities and also rural development. Unless that is done this gigantic problem of unemployment in rural areas-of providing employment to nearly 118 lakh workers as shown by the Government-can not be solved. Therefore there is need for such a fund ; with this fund. co-ordinated, organised and well-planned activities can take place without any fear of scarcity or paucity of funds.

Now I come to where the Labour Department and the Training Department should come in with regard to formulation of various concessions for the purpose of education, training and even providing employment. The Government should instruct all the departments and other agencies to give preference to the children of the rural unemployed in all matters including free education on par with Scheduled Caste people for the purpose of granting concessions so that we may not multiply again the rural unemployment for want of education, training and skills. If this is done at least the coming generation will have the necessary sklils and all that.

Apart from this I emphasise more on training. You will not kindly see at Patancheru, Visakhaptnam, Hyderabad, Vijayawada, Ibrahimpatnam even out of 4 lakhs workers that are employed in organised industry, I doubt very much whether 50% belong to this State ; many of the skilled workers from outside ; this is so even in our own constituency, Bodhan ; the skilled workers are said to be not available. How do they become available unless they are trained and appointed as apprentices. Therefore it is going on in a circle ; we are not employing because they are not trained and we are not giving training to make the skilled workers available. The training aspect must be taken care of.

Now there are 26 I.T.Is in our State and the capacity is 9000 seats. It is very much less; we need in our state 100 I.T.Is. There must be a change in the thinking. We have been accumstomed our

the years to this—that unless some Central grant is given we are not prepared to take up a good scheme. Even if there are no funds from the Centre for providing training we must start with our own funds. Therefore I suggest starting of I.T.Is particularly in Visakhapatnam, Hyderabad, Patancheru, Khammam Kothagudem, etc., wherever the industries are located. Another aspect is we are sticking on to the old unpopular trades. For example, there are 145 khandasari units employing thousands of workers all over the State. You will find hardly one local worker in khandasari units. All of them come from U. P. because there is no training given at the I.T.I. and Polytechnic level. In sugar manufacture and khandasari units the potential area of employment has been closed to our local workers because there is no training. In Nizamabad and Visakhapatnam districts and wherever sugar and khandasari units are available we must open these new training courses and scarcity of funds should not come in the way.

I therefore emphasise these aspects of training and self-employment. There must be a Joint Commissioner for Labour for this purpose. I also suggest that with the cooperation of the Infrastructure Corporation we may have more rural industrial estates in such centres where skilled workers can start their own industries employing several others in the area

It appears to me that we can never provide enough opportunities and employment, seeing the way in which the Employment Exchanges are functioning. I would only site what has been achieved in this regard. On the live registers of the Employment Exchange at present 7.33 lakh candidates are awaiting employment. Out of that we would not be able to provide employment to more than 70,000. I have checked up the last 3 months position; only 20,000 could get an opportunity; at that rate it won't be more than 70,000; that is to say there is hardly scope for 10% to get employment. How are we going to provide self-employment to the remaining 90%. Otherwise, these young boys waiting always for employment get frustrated. Therefore, open more rural industrial estates and train them more.

Regarding apprentice courses, this is a very important thing; about 5000 are employed in private sector and another 4000 are in Central undertakings. There is much scope in this regard. I would suggest to the Hon'ble Minister that the period of apprenticeship may be reduced; it appears to me, at least in certain respects unduly long, ranging from 6 months to 4 years. This can be reduced; in order to induce the employers to employ more people, the period may be cut short from 6 months to 2 or 3 months, so that more people can be employed and even if they do not get employment they can start on their own This period appears to be rigid and the restriction may be relaxed.

With regard to training courses at the District level, every district must have at least one training centre which is more or less like I.T.I and all the standard and specifications of training should be introduced at the district level.

11-00 a.m.

Regarding industrial housing, apart from what the Department does in this respect, at place like Kothagudem, Nizamabad are and other places where there are industries, the managements can be asked to participate in the training programme and also given funds. The Department alone cannot achieve these things. Let us involve all the public undertakings in the training programme; in addition to the apprenticeship let them train; let them also share some expenditure. About the industrial housing also not much has been done. There is provision of Rs. 10 lakhs only — that too Central amount — for 300 houses; there is need for more than 1 lakh houses for industrial workers; at present we are able to create only 400 houses every year. Let us have an Industrial Housing Corporation. We have one for Police Department and we have a Cooperative Federation; we have the Housing Board, but there is an urgent need for Industrial Housing Corporation which would succeed more than any other Corporation. The reason is this; if such a corporation is established it would not lack funds because the Provident Fund of the workers is running into several crores and the workers are will to invest a few crores in this Corporation, the second reason is-several bigger industrial units are prepared and willing to give land either free or on a nominal rate within their premises. Therefore land is also available, they are also prepared to contribute the amount and there is very little amount needed from the Government. Even otherwise if you need further amount you can take loan from L. I. C. for establishment in the 1st year. Another suggestion I would like to make is that wherever industrial housing programme is taken up, there must be exemption for the application of provisions of the Urban Ceiling Act: otherwise unnecessary complications are created acting as a curb on the housing activity; so outright exemption must be given by the Government and this industrial housing activity should be encouraged.

At present there are 934 all seats in the centres put together in the District Level Training Centres with are 10 in number. At least 5000 target should be taken for each year admission and in this we must involve other industries and public undertakings, otherwise it is not possible. Therefore I suggest to the Hon'ble Minister to give more emphasis on training and self employment and apprenticeship so that you can cover a very wide area.

Then the Act relating to payment of equal remuneration has been enforced by Central Government, during last year it has been applied in 24 to 26 trades. But there again equal payment to women workers has not been given Though a good deal has been done it has not been given proper publicity. Therefore the trades and industries in which these provisions should be implemented should also be published in the newspapers instead of merely being published in the gazette.

Now, regarding inter-trade union and intra-trade union rivalries, our Labour Minister being a seasoned trade union leader is trying to solve certain problems, that is not enough. I would like to suggest that there should not be more than one union in any unit, you should have only one union for one unit, that has become a law. The Law Commission has formulated and you have simply to bring that law into effect. Secondly, there should be no political interference in the activities of the working class and there should be no politicalisation of trade union activity. We should encourage leadership among the trade union people so that they can manage their own affairs as held by Courts and Industrial Tribunals without interference from outside. Therefore non-working people should not be allowed to hold any active posts; let them become their advisers or super-patrons but not as Presidents or General Secretaries. In the last 3 months there are lock-outs and strikes ten times more than before and 4lakh man-hours are lost. This tendency has increased nearly ten times. Therfore there is need to deal with the situation firmly and unless this is tightened there would be loss of production. I would request the Hon'ble Minister to concentrate on the rural sector and unemployed people in the agriculture sector so that they may have the full benefit of the working of the department.

శ్రీ సిహెచ్. కాశయ్య(పాల్వంచ):—అధ్యక్ష,కార్మిక శాఖ ప్రభుత్వము యొక్క ఆడీన ములో పని చేస్తున్నటువంటి తీరును సమీక్ష చేసి చూస్తే ముఖ్యంగా యీ మూడు వ్నర సంవత్సరాల నుంచి — యీ రెండు సంత్సరాల ఏమర్జన్సీ కాలములో - రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఖరి అన్ని రంగాలలో యజమానులను, ఎస్టాబ్లిష్‌మెంట్సును బలపరిచేవిధంగా వుంది. కనుక న్యాయమైనటువంటి కార్మికుల సమస్యలు పరిష్కరించడములో ఏ మాత్రం దోహదం చేయడం లేదనేది అర్థం అవుతుంది. కార్మిక రంగములో అనేక సంవత్సరాలు పని చేసినటువంటి నాయకుడు కావడం వల్ల కార్మిక సమస్యలు వచ్చినప్పుడు పరిష్కరించాలనే ప్రయత్నం కూడా చేస్తున్నప్పటికి, విజ్ఞ యాలు తీసుకునేటువంటి ప్రధాన కీలకమైనటువంటి స్థానములో వున్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కార్మికులకు వ్యతిరేకంగా యజమానులకు అనుకూలంగా ఉండడం చేత యజమానుల యొక్క పలుకుబడిలో రాష్ట్ర మంత్రివర్గం, రాష్ట్ర నాయకత్వం వుండడం వల్ల యీ పరిణామాలు గత రెండు సంవత్సరాలుగా స్పష్టంగా కనబడుతున్నవి. అంతేగాకుండా రాష్ట్రములో ఉన్నటువంటి కార్మిక వర్గంలో ఒక రకమైనటువంటి అసంతృప్తి నిస్సహాయ స్థితి రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల కలిగిందని నేను ఆవేదనతో చెప్పవలసిన అవసరము ఏర్పడిందని మనవి చేస్తున్నాము. పబ్లిక్ అండర్ టేకింగ్, అలాగే కోఆపరేటివ్ రంగములో వదుస్తున్న పరిశ్రమలలో కాసీయండి, యజమానులు విస్తృతమైన అధికారాలు తీసుకొని న్యాయమైనటువంటి కార్మికుల సమస్యలను పరిష్కరించలేదు. వేజ్ బోర్డు ద్వారా అందించే కనీస వేతన ర్యాలు యివ్వడములో గాని మినిమం వెజెస్ యాక్టు క్రింద పారిశ్రామికవేత్తలు చెల్లించవలసినటువంటి కనీస సౌకర్యాలు కల్పించడములో గాని రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయలేకపోయింది. అందువల్ల ఈనాడు ఉన్నటువంటి రాష్ట్ర నాయకత్వం వర్కింగ్ క్లాస్ యొక్క విశ్వాసాన్ని చూరగొన లేకపోయిందని, విశ్వాసాన్ని కోల్పోయిందని స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. అందుకని ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు

తీసుకొండి. ఇది కరీంనగర్ జిల్లాలో కోఆపరేటివ్ సెక్టారులో నిర్వహించబడుతున్నది. రిపాట్రియేట్సును తీసుకొని వచ్చి వారికి జీవనభృతిని కల్పించాలని గొప్ప ఆదర్శంతో ఈ పరిశ్రమ పెట్టడం జరిగింది. ఇది చక్కగా పని చేస్తున్నటువంటి ఇండస్ట్రీ. కాని రాష్ట్ర ప్రభుత్వంయొక్క అసమర్థతవల్ల, అధికారులయొక్క నిర్లక్ష్యంవల్ల. ఆ రిపాట్రియేట్సుయొక్క అవసరాలపట్ల కలిగిన నిర్లక్ష్యం వల్ల ఇది ఒక సంవత్సరంగా మూతపడి ఉందని ఈ సందర్భంలో మనవిచేస్తున్నాను. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఫెయిల్ అయిందో తెలుస్తున్నది. నిజంగా పౌరుషం కలిగిన రాష్ట్ర నాయకత్వం అయితే ఈ ఒక్క సమస్యమీద రాజీనామా చేయవలసిన అవసరం ఉంది. 980 మంది కార్మికులు ఆక్కడ పనిచేస్తూ ఉంటే 480 మంది బర్మానుంచి, ఇతర
11-20 a.m. ప్రాంతాలనుంచి వచ్చినటువంటి రిపాట్రియేట్సు ఉన్నారు. వారికి వేతనాలు ఇవ్వక పోవడంవల్ల ఆరు మాసాలుగా వారు గోదావరి ఖనిలో ఫెర్టిలైజర్ కార్పొరేషనులో పనిచేసే వర్కర్సు దగ్గరకు బెగ్గర్సుగా తిరిగి జీవిస్తున్నారు అంటే ఇంతకన్నా సిగ్గు చేటయిన విషయం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమీ ఉండదని మనవిచేస్తున్నాను.

శ్రీ టి అంజయ్య :—వారిని కూర్చోబెట్టి జీతాలు ఇస్తున్నారు.

శ్రీ సిహెచ్. కాశయ్య :—ఈ కాళను ఇంకొకమంత్రిగారు చూస్తున్నారు కనుక మేనేజిమెంటు ఏమి చేస్తున్నదో వారికి తెలిసి ఉండదు. కాని ఆందోళన ఫలితంగా 2, 3 మాసాలు జీతాలు ఇచ్చారు. ఇంతకుముందు 4 మాసాలు జీతాలు ఇవ్వలేదు.

శ్రీమతి ఎమ్. లక్ష్మీదేవి :—అధ్యక్ష, గౌరవ సభ్యులు చెప్పేది వాస్తవం కాదు. ఆ మిల్లులో పని చేయడానికి అక్కడ ఉన్నటువంటి రిపాట్రియేట్సు అందరికీ ఏమీ తక్కువ లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతూనే ఉంది. అన్ని విషయాలు చూస్తూనే ఉన్నాము, వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తూనే ఉన్నాము.

శ్రీ సిహెచ్. కాశయ్య :—8 మాసాలనుంచి వారికి జీతాలు లేవు శ్రీ కేశవులు గారు, అంజయ్యగారు లక్ష్మీదేవిగారు సహృదయంతో కృషి చేయడంవల్ల మధ్యలో 2, 3 మాసాలు జీతాలు ఇచ్చారు. ఈ విషయం నేను చాలా బాధ్యతతో చెబుతున్నాను. ఇప్పటికయినా కార్మిక శాఖామాత్యులు, రిహాబిలిటేషన్ మంత్రిగారు స్వయంగా రేపు ఆదివారంరోజు ఆ ఫ్యాక్టరీకి వెళ్ళి అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను అక్కడున్న కార్మికులతో మాట్లాడడానికి సిద్ధపడాలని మనవిచేస్తున్నాను. అన్నిటికన్నా ముఖ్యంగా ఈ కాంట్రాక్టు లేబరు సిస్టం ఇప్పుడు ఏదయితే ఉందో దానిని గురించి రెండు మాటలు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని భావిస్తున్నాను. ఇది నాగరికత సమాజానికి ఎంత సిగ్గు చేటైనదో, ఎంత అవమానకరమైనటువంటిదో ఆలోచించండి. 30 సంవత్సరాల ప్రజాస్వామిక పరిపాలన తరువాత, కాంగ్రెస్ పార్టీ ఏక ప్రభుత్వంగా పని చేసినా ఈ నాటికి ఈ కాంట్రాక్టు లేబరు పద్ధతిని నిర్మూలించడంలో విఫలం కావడంలో కారణమేమిటో ఒక పారి ఆత్మ విమర్శ చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని మనవిచేస్తున్నాను. మనం ఏ రంగంలో విజయం సాధించామో, ఏ రంగంలో సాధించలేదో. ఎక్కడెక్కడ అయితే సెయిల్ అయ్యామో దానిని అంగీకరించడంలో ప్రభుత్వం వెనుకాడవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాము. ఈ కాంట్రాక్టు లేబరు పద్ధతి అబాలిషన్ కోసం శ్రీ అంజయ్యగారు మంత్రి అయిన తరువాత ఒక అధ్యయన కమిటీని వేసారు.

ఆ కమిటీవారు శ్రద్ధగా పరిశీలించి ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టును అమలు చేస్తామని 1976 సెప్టెంబరులో ఇక్కడ ఒక హామీ కూడా ఇచ్చారు. కాని ఇంత వరకూ జరిగింది ఏమీ లేదు. బ్రిటిష్‌వారు విడిచి పెట్టిన చట్టాలు ఇంకా మన రాష్ట్రంలో నిలిచి ఉన్నాయంటే రాష్ట్ర ప్రభుత్వం కార్మికులపట్ల ఎంత ఉదాసీనతతో, నిర్లక్ష్యంతో ఉన్నదో తెలుస్తున్నది. కార్మికులను బానిసలుగా, ఒక బాండెడ్ లేబరు క్రింద ఈ రాష్ట్ర ప్రభుత్వం చూస్తున్నది అని నేను ఛార్జి చేసినట్లయితే అది తప్పు కాదని, అతిశయోక్తి కాదని మనవిచేస్తున్నాను. ఈవేళ మన పబ్లిక్ అండర్ టేకింగ్సులో కాని ప్రయివేటు అండర్ టేకింగ్సులో కాని గత రెండు సంవత్సరాలుగా జరిగిన విక్టిమైజేషనును ఒకసారి పరిశీలించండి ఎంతోమంది కార్మికులను, ఎంతో మంది కార్మిక నాయకులను — కార్మికుల పక్షాన నిలబడి నందుకు మేనేజిమెంటు హైహాండెడ్‌గా బిహేవ్‌చేసి ఉద్యోగాలనుంచి తీసివేయడం జరిగింది. ఈ కార్మికమంత్రి గారు అనేకమంది కార్మికుల తరపున పీటిని లేబర్ కోర్టులకు రెఫర్ చేసారు. అంటే రాష్ట్ర ప్రభుత్వం మేనేజిమెంట్సు యొక్క హైహాండెడ్ బిహేవియర్‌ను అంగీకరించి వాటిని రిఫర్ చేయడం జరిగింది. అదేవిధంగా సింగరేణి కాలరీసు పబ్లిక్ అండర్‌టేకింగు. ఇందులో 15 వేలమంది క్యాజువల్ లేబరును తీసుకోవడం జరిగింది. ఈ 15 వేలమంది క్యాజువల్ లేబరును రెగ్యులరైజు చేయమని ఆందోళన చేయడం జరిగింది. కాని కొంతమందిని మాత్రమే రెగ్యులరైజు చేసారు. రెగ్యులరైజు చేయమని లేబరు డిపార్టుమెంటు ఒత్తిడి చేస్తూ ఉంటే దాదాపు 7 వేల మందిని మేనేజిమెంటు తీసివేయడమో లేక వారంతట వారు ఉద్యోగం మానివెళ్లే పరిస్థితులు కాని సృష్టించటమో జరిగింది. ఈవేళ ఆ 7 వేల మంది బజార్లపెంట, రోడ్లమీద తిరుగుతున్నారు. ఈ పబ్లిక్ అండర్‌టేకింగ్సులో హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటుగా ఉన్నటువంటివారు లేబరు డిపార్టుమెంటు కమీషనర్ కంటే, లేబరు కార్యదర్శుల కంటె కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఎక్కువ పలుకుబడిగా ఉన్నారు. అవి ఏ డిపార్టుమెంట్సు అంటే — ఎలక్ట్రిసిటీ బోర్డు, సింగరేణి కాలరీసు, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి మొదలైనవి. ఆ కార్పొరేషన్సుయొక్క మేనేజింగు డైరక్టర్లు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని పరిపాలిస్తున్నారు అని మనవిచేస్తున్నాను. వారు లేబరు డిపార్టుమెంటుయొక్క ఇనస్పెక్షన్సును కేర్ చేయడం లేదు. ఒకసారి మీరు ఆలోచించండి. లేబరు డిపార్టుమెంటు కన్‌సీలియేషన్ కోసం లేబరు డిపార్టుమెంటు డిప్యూటీ కమిషనరు వెళితే మేనేజ్‌మెంటు పర్సనల్ ఆఫీసరును కూడా పంపించే స్థితిలో లేదు ఏదో ఒక జూనియర్ ఆఫీసరును పంపించి వీరిని నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది. ఈనాడు రాష్ట్రంలో ఉన్నటువంటి పరిశ్రమల యాజమాన్యాలమీద లేబరు డిపార్టుమెంటుకు పర్ఫెక్ట్ కంట్రోలు లేకుండా పోయింది. ఈ పరిస్థితిని మార్చవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం యొక్క దృక్పథంలో పెద్ద ఎత్తున మార్పు రావలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మీరు ఏ డిపార్టుమెంటులో చూసినా ఈ వర్కు చార్జిడు అనే ఎంప్లాయీసు విషయం పెద్ద సమస్యగా ఉంది. వారు ఎలక్ట్రిసిటీ బోర్డులో ఉన్నారు. అలాగే మిగిలిన కార్పొరేషన్సులో, పరిశ్రమలలో ఉన్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డు వరకు తీసుకుంటే దాదాపు 9 వేలమంది వర్కు చార్జిడు ఎంప్లాయీసు దాదాపు 10, 12, 15 సంవత్సరాలనుంచి పని చేస్తున్నారు. వీరికి చట్టం ప్రకారం రావలసిన

బెనిఫిట్సు రావడం లేదు. ఆ బెనిఫిట్సు వారికి అందడానికి వారి సర్వీసెసును రెగ్యులరైజు చేయవలసిన అవసరం ఉంది ముఖ్యంగా బీడి లీవ్సు కాంట్రాక్టర్సు దాదాపు 70 వేలమంది ఉన్నారు అనేక సంవత్సరాలనుంచి వీరు ఆందోళన చేస్తూనే ఉన్నారు. వారికి సరైనటువంటి మెడికల్ ఫెసిలిటీసు కలుగజేయడంలో రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవలసి ఉంది. ఈనాడు లాకౌట్సుద్వారా అనేక ఫ్యాక్టరీలు మూసి వేసారు. ఈనాడు వేలరు మూసి వేయడం జరిగింది. సమాజంలో అందరికీ తెలిసినటువంటి జర్నలిస్టులకే ఈ రాష్ట్రంలో రక్షణ లేకపోతే ఇక మామూలు కార్మికులకి ఉన్నటువంటి రక్షణ ఏంటో తెలుస్తున్నది. దాదాపు 14 లేబరు ఎనాక్టుమెంట్సు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క లాప్సెసు వల్ల సక్రమంగా అమలు చేయలేక పోతున్నారు. వీటిని అమలు చేయవలసిన అవసరం ఎంతని మనవి చేస్తున్నాను. ఐ. టి. ఐ రిక్రూట్‌మెంటుకు ఇదివరకు ఒక కమిటీ ఉండేది. అది రికమెండ్ మెటు చేస్తూ ఉండేది. తరువాత దానిని తీసివేసి ప్రిన్సిపాల్సుకు ఇచ్చారు. మార్కులనుబట్టి వారిని సెలక్టు చేయమన్నారు. అది మంచి పద్ధతే. దానికి 8 వ క్లాసు మినిమం క్వాలిఫికేషను పెట్టడం జరిగింది. అవి పబ్లిక్ ఎగ్జామినేషను మార్కులు కావు స్కూలు ఎగ్జామినేషను మార్కులు. వారు ఇంటీరియర్ స్కూల్సుకు వెళ్ళి మార్కులు చేంజి చేసుకొని వస్తున్నారు. ఆలాగ మార్కులు ఎక్కువ వేయించుకొని వచ్చినవారికి ఈ సీట్లు దొరుకుతున్నాయి. ఎక్కడయితే హెడ్ మాస్టర్సు స్ట్రిక్టుగా ఉంటారో అక్కడ ఉన్న విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నది. కాబట్టి ప్రభుత్వం ఇది పరిశీలించడం అవసరమని మనవి చేస్తున్నాను యూనియన్సుకు సంబంధించినంతవరకు ఒకమాట చెప్పవలసిన అవసరం ఉంది వాస్తవంగా రాష్ట్ర కార్మికశాఖ కొంత కృషి చేసింది. అది సఫలీకృతం అయింది. రికగ్నైజ్డు యూనియన్సు ఎక్కడైతే ఉన్నాయో అక్కడ ప్రతి సంవత్సరం కాని రెండు సంవత్సరాలకు కాని లేబరు డిపార్టుమెంటు ఎలక్షన్సు జరిపితే ఏ ఫ్యాక్టరీలోనూ 2, యూనియన్సు ఉండవు. ఒక కార్మిక నాయకుడు దానిని తన జేబు సంస్థగా మార్చుకోవడంవల్ల ఇతరులకు అవకాశం లేకుండా పోయిందికనుక, కంపెనీ చేసి ఎన్నికి అయ్యే అవకాశం లేదు కనుక వేరే సంఘాలను అట్రాక్టు చేసుకోవలసి వస్తున్నది.కాబట్టి మీరు ఎక్కడైతే యూనియన్‌ని రికగ్నయిజ్ చేశారో, ఆ యూనియన్ ఎలక్షన్సు ప్రతి సంవత్సరమో, రెండు సంవత్సరాలకో మైము ఫిక్సు చేసి లేబర్ డిపార్టుమెంటు ద్వారా ఎలక్షన్సు జరిపించినట్లయితే ఆ కార్మికక్షేత్రంలో ఉన్నటువంటి అన్ని రంగాల నాయకులు కూడా దానిలో పోటీచేసి వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి రికగ్నయిజ్డు యూనియన్సుకు మీరు సక్రమంగా ఎలక్షన్సు జరిపినట్లయితే మీకు ఇంటర్ యూనియన్, ఇంట్రాయూనియన్ రైవల్రీ కూడా తగ్గిపోతుంది. ఇండస్ట్రియల్ హౌసింగు విషయంలో అనేకమంది కార్మికులు ఎక్కడైతే పనిచేస్తున్నారో మేనేజిమెంటు వీరికి కలిగించేటటువంటి ఇంటి సౌకర్యం విషయంలోగాని, వారికి ఇళ్లు ఉన్నట్లయితే ఎలక్ట్రిసిటీ వసూలుచేసే విషయంగాని, వారి లోకాలిటీలో రోడ్సు వేసే సౌకర్యం విషయంగాని మేనేజిమెంటు పట్టించుకొనటం లేదు. ఒకరు యెంత పేపరికి కార్మికులు వీరాభిమానం చేసినప్పుడు ఏదో ఒక రూపాయి రెండు రూపాయలు చేతిలో

పెంచతున్నారు తప్ప వేతనాలు పెంచడం కాకుండా ముఖ్యంగా వారికి ఇవ్వవలసిన సౌకర్యాలు కలుగచేసేందుకు యెక్కువ శ్రద్ధ కార్మిక శాఖ తీసుకోవాలని కోరుతున్నాను.

11-30 a.m.

శ్రీ ఎ. అప్పన్నదొర (విజయనగరం) :: ఆంధ్ర, కార్మికశాఖ మంత్రులు ప్రవేశపెట్టిన కార్మిక, ఉపాధికల్పన, సహాయ మంత్రిగారి డిమాండ్లపై బడ్జెట్‌లో కొన్ని సూచనలను చేయదలిచాను. శ్రీకాకుళపట్టణం జిల్లా పారిశ్రామికంగా ఆతి త్వరితంగా అభివృద్ధి చెందుతున్న ఏరియా. దాని ప్రక్కలో ఉన్న విజయనగరం ఏరియా పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందుతున్నది. మేము కన్సల్టేటివ్ కమిటీలో కూడా వారికి సూచనలు చేయదలచుకున్నాము. నిజాము కూడా. విజయనగరంలో ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి పెట్టాలి, లేబరు కార్మికులు ఇబ్బందిపడుతున్నారు. అవి మనవిచేసి ఉన్నాము. ఇంతవరకు దాని గురించి యెటువంటి చర్య తీసుకోలేదు. కాబట్టి తక్షణమే విజయనగరంలో ఒక ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి సబ్‌కార్యాలయం తెరవాలి. ఏయే జిల్లాలలో ఎక్కడెక్కడైతే పారిశ్రామికంగా అభివృద్ధిచెందుతున్నదో ఆ జిల్లా కేంద్రాలలోనే కాకుండా తాలూకా కేంద్రాలలో కూడా ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి ఉపకేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. రిజిస్ట్రేషన్ రిన్యూవల్ 6 మాసాల నుంచి ఏడాదికి పెంచారు కాని మనకు ఉద్యోగ అవకాశాలు తక్కువ కాబట్టి ఏడాదిని రెండేళ్ళవరకు పెంచాలని కోరుతున్నాను. రిన్యూవల్‌కు ఆఫీసుకు వెళ్ళి అక్కడ నానా అవస్థలు పడేకంటే రిజిస్ట్రేషన్ పోస్టులో పంపితే రిన్యూవల్ అయ్యేట్లు చూడాలి. పురపాలక సంఘాలలో, పంచాయతీలలో పనిచేస్తున్న సెక్రటరీలను, నైట్ వాచర్లను, స్వీపర్లనూ మొదలైనవారిని ఎంప్లాయిమెంటు పరిధినుంచి తొలగించినట్లయితే కొంతవరకు ఫలితం జరుగుతుంది. లేకపోతే వాళ్ళకు విపరీతమైన యిబ్బందులు కలుగుతున్నాయి. విజయనగరంలో ఐ.టి ఐ పెట్టాలనే ప్రతిపాదన యెప్పుడో పెట్టాము. అక్కడి మహారాజా ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్ కావలసిన స్థలం, మెషినరీకూడా యిస్తామని చెప్పాగు. డిపార్టుమెంటు ఆ ఐ.టి ఐ.ని సబోర్డు చేసినట్లు కూడా మాకు తెలిపింది. ప్లాను పీరియడులో ఒక ఐ.టి.ఐ. స్థాపన చేయడానికి, ఒక డిపార్టుమెంటు కూడా ఆ ప్రతిపాదనను బలపరచి వప్పటికి ప్రభుత్వం ఈ ఏడాది కొత్తగా యెటువంటి ఇన్‌స్టిట్యూషన్సు తీసుకోకూడదనే నిర్ణయం తీసుకొని, దానిని త్రోసిపేయడం న్యాయం కాదు. దీనివల్ల ప్రభుత్వానికి ఏవిధమైన ఖర్చు కాదు. ఎందుకంటే అక్కడ స్థలం, బిల్డింగు, ఎక్విప్‌మెంటు ఉన్నాయి. విజయనగరం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న స్థలం. జూట్ పరిశ్రమ ఉంది. ఆయిల్ పరిశ్రమ ఉంది. ఆర్.టి.సి. రీజినల్ వర్క్‌షాపు ఒకటి కొత్తగా తెరుస్తున్నారు. అటువంటి సందర్భంలో అక్కడ ఒక ఐ.టి.ఐ. ఏంతయినా అవసరం. లేబరు సమస్య గురించి మంత్రిగారు, లేబరు డిపార్టుమెంటు యెలా పనిచేస్తున్నది చెబుతామ. శివ పేజీలో లాకౌట్లు, లేఆఫ్‌లు వచ్చివట్లయితే కఠిన చర్య తీసుకుంటామని ప్రభుత్వం చారు అన్నారు మంత్రిగారు, డిపార్టుమెంటు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను. ఉదాహరణకు ఈస్టు కోస్టు జూటు కంపెనీ వారు విజయనగరంలో 25 రోజులు మూసివేస్తే ప్రభుత్వం వారు ఏవిధమైన చర్య తీసుకోలేదు. అందువల్ల వీరు యెంతవరకు అమలు వరుస్తున్నారో వారు మంత్రిగారి దగ్గర వప్పుకొన్న కనీస వేతనాలు కూడా అమలుపరచకపోతే యింతవరకు ప్రభుత్వం వారిపై ఎట్టి చర్య తీసుకోలేదు. దాని

గురించి వారితో 6 మాసాలుగా నెగోషియేషన్సు చేయడం తప్ప నిర్దిష్టమైన కార్యక్రమం ఏదీ తీసుకోలేదు. విచిత్రమైన విషయం ఏమిటంటే ప్రావిడెంటుఫండులో వాళ్లు కట్టవలసిన షేరు కట్టకపోవడమే కాకుండా, లేబరర్సు దగ్గర వసూలు చేసినటువంటిది వాళ్ళు తీసేసినప్పటికి కూడా, నేను ప్రభుత్వ దృష్టికి అధికారికంగా ఒక ఉత్తరం ఇచ్చినప్పటికి కూడా, నేటివరకు వాళ్ళ మీద ఏవిధమైన చర్య తీసుకోకుండా, ఆలోచనలో ఉందని, ప్రభుత్వం జవాబులు ఇవ్వడం అంటే యెంతవరకు వీళ్ళు సిన్సియరుగా ఉన్నారో ఆలోచించండి. డిపార్టుమెంటు వెంటనే కఠినమైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ ఈస్టుకోస్టు కంపెనీ వాళ్ళు బెగాలు నుంచి వచ్చి వ్యాపారాలు చేసి, లాభాలు అక్కడికి పట్టుకుపోయి, మన వాళ్ళకు కనీస వేతనాలు కూడా యివ్వకుండా, అటువంటి అక్రమాలు చేస్తున్నారు కాబట్టి ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకోవాలి. లేబరు రిలేషన్సు కూడా శాంతియుతంగా జరగాలంటే ప్రభుత్వం రెండే రెండు పనులు చేయాలి. లేబరు యూనియన్సు ఎలక్షన్సుకు సీక్రెటు బేలెటు ఏర్పాటుచేసి, లేబరు యూనియన్‌లో ఉండేవాళ్ళు ప్రెసిడెంటు, ఆఫీస్ బేరర్సుగా ఉండేట్లు, ఇతరులు పై వాళ్ళు ఎవరికీ అవకాశం లేకుండా చేయాలి. లేబరు వెల్ఫేరు ఆఫీసరు మోస్టు ఇండిపెండెంటు ఆఫీసరుగా ఉంటే తప్ప లేబరు రిలేషన్లు బాగుండవు. ఈ రెండూ చేసిన నాడు వాళ్ళలో వాళ్ళకు మంచి రిలేషన్సు ఏర్పడతాయి. ఇప్పుడు వెల్ఫేరు ఆఫీసరు ఒక ఉద్యోగిగా ఉన్నాడే తప్ప తన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చలేకపోతున్నాడు. కార్మికులకు కావలసిన కనీస సదుపాయాలు కలుగచేయలేని పరిస్థితిలో ఉన్నాడు. అందువల్ల ఈ సీక్రెటు బేలటు ఏర్పాటు చేస్తూ, తరువాత వెల్ఫేరు ఆఫీసరును ఒక ఇండిపెండెంటు జుడిషియల్ ఆఫీసరుగా అతనికి ఐడెంటిటీ క్రియేటు చేసినప్పుడే ఈ లేబరు రిలేషన్సు బాగుపడతాయి తప్ప యింక ఏవిధంగా బాగుపడవు. లేబరు డిస్పూట్స్ కార్మికులకు మేనేజిమెంటుకు మధ్యఉన్నాయి. 3, 4 సంవత్సరాలు కోర్టు చుట్టూ తిప్పితే వాళ్ళు ఏమి కావాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉండాలి. ఏదో పైసా పీరియడు పెట్టి 6 మాసాలలో వాళ్ళ తగాదాలు పరిష్కారం చేయాలంటే తప్ప లాభం లేదు. యజమాని ఏమి చూస్తాడంటే పైసా డ్రేగాన్ చేయడానికి చూస్తాడు. ఎందుకంటే కార్మికులు వీధిరికానికి లోనై అతనికి లొంగిపోవడం గాని, లేక కార్మిక రంగంలో మరణించడం గాని జరుగుతుంది. కార్మిక తగాదాలలో కార్మికులకు ఈ న్యాయం చేసామని రెండు, మూడు ఉదాహరణలు చెప్పమనండి నేను సంతోషిస్తాను. మంత్రిగారికి హెచ్చరిక చేస్తున్నాను. ఈ ఈస్టుకోస్టు కంపెనీ తగాదాను వెంటనే పరిష్కరించకపోతే సమ్మె నోటీసు ఉన్నది. అక్కడ శాంతికి భంగం కలుగుతుంది. వారు చేసిన అక్రమాలపై కఠిన చర్య తీసుకునేది లేనిది కూడా మీ జవాబులో చెప్పాలని కోరుతున్నాను. నేను ఒక గ్రేవ్ చార్జి చేస్తున్నాను. వాళ్లు ప్రావిడెంటు ఫండు ప్రభుత్వానికి కట్టవలసింది, వాళ్లు ఇవ్వవలసిన షేరు కూడా ఇవ్వకుండా తినివేశారు. ఈ వేదిక మీద చెబుతున్నాను. దానికి జవాబు చెప్పాలని కోరుతున్నాను

11-40a m. శ్రీ పి. పీటర్ పాల్:— అధ్యక్ష, కార్మిక, ఉపాధికల్పనా శాఖామాత్యులు, పునరావాస శాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెటు ప్రతిపాదనను బలపరుస్తూ నేను కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసుకొంటున్నాను. ప్రప్రథమంగా

1976 కేంద్ర చట్టం ప్రకారంగా స్త్రీలకు పురుషులకు సమాన వేతనాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వము చేస్తున్నటువంటి కార్యక్రమాలు చాలా మంచిగా జరుగుతూ ఉన్నాయి. అటువంటి వాటిలో మంత్రిగారు తమయొక్క పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ వ్యవహారాలలో కార్మిక సంక్షేమ విషయంలో వారు తీసుకుంటున్న చర్యలకు, వారు అనుసరిస్తున్న విధానాలకు నేను అభినందనలు తెలుప కుండా ఉండలేకపోతున్నాను. పోతే కార్మికులకు న్యాయ సమ్మతమైన సహాయాన్ని అందించే దానికి ప్రభుత్వం తగినటువంటి శ్రద్ధ తీసుకుంటూ ఉంది. ఇ తవరకు చేసినటువంటి దానికి నేను వారిని అభినందిస్తున్నాను, అంతేకాకుండా ఇంకా ఎక్కువగా చేయాలని కోరుతున్నాను. మాకు ఇచ్చిన రిపోర్టు ప్రకారం చూసినట్లయితే ఒక 40 మందికి మాత్రమే నాలుగు వేల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. కాని ఇట్లా ఏమీ లేకుండా అనేక ఇబ్బందులకు లోనవుతున్న అనేక మంది పేద కార్మికులు ఉన్నారు. అయితే వీరందరికి కూడా ఈ విషయాలు తెలిసే పరిస్థితులు లేవు. కోర్టులకు పోలేక, యజమానులు యొక్క ప్రాపాలకు పట్టు దలలకు ఆహుతై పోయిన వారు చాలా మంది ఉన్నారు. వారికి ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ను ఇంకా వారికి ఇచ్చేటటువంటి ఇతర రాయితీలు, బోనస్ చెల్లింపు సత్వరంగా ఇచ్చేలా చేయాలని కోరుతున్నాను. యూనియనుల విషయము చూసినట్లయితే అన్నీ కూడా లేబర్కు సంబంధించినటువంటివే. కాని ఉపాధ్యాయుల సంఘాలు, కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు మొదలైనవి పెరగేటుగా ఉన్నాయి. అలా కాకుండా అన్ని కార్మిక సంఘాలను ఒకదాని క్రిందే తీసుకువచ్చేలా చేయాలి. వ్యవసాయం విషయంలో నిజముగా మన దేశము ప్రాధాన్యత వహించినటువంటిది కనుక ఇప్పుడు తీసుకొంటున్న శ్రద్ధ కన్నా ఖచ్చితముగా ఎక్కువ శ్రద్ధ తీసుకొనేలా ప్రభుత్వము చూడాలి. ఆయితే లీగల్ సంబంధమైన పద్ధతులతో, ప్రజాస్వామిక పద్ధతులతో ప్రజలయొక్క నడవడికలో కాని వారియొక్క దైనందిన జీవితానికి అడ్డము లేకుండా జరిగేటటువంటి న్యాయ సమ్మ మైన కోర్కెలు తీర్చే దానికి తప్పకుండా ప్రయత్నము చేయాలి. ముఖ్యంగా విచారకరమైన విషయ మేమంటే ఈ మధ్య కాలంలో అన్నీ లాకౌట్లే కనపడుతున్నాయి. అంతేకాకుండా అనేక కార్మిక సంఘాల యొక్క వ్యతిరేక ప్రదర్శనలు కూడా కనపడుతూ ఉన్నాయి. ఇందులో ఒక్కటి గమనించుకోవాలి. నాయకులే గాక ఉన్నటువంటి ప్రతిపక్ష పార్టీలు దేశంలో ఉన్నటువంటి సుస్థిర శాంతిని నెలకొల్పుకొవడానికి తగినటువంటి సహకారం ఒకరకొకరు అందించుకొనే విధంగా చేసుకోనే విధానాన్ని తోటి కార్మిక సంఘాలు అన్నీ ముందుకు వచ్చే పద్ధతిలో ఒక విధానాన్ని ప్రభుత్వం రూపొందించాలి, ఇతర పార్టీల యొక్క సహాయాన్ని తీసుకొంటూ మన కార్యక్రమాలను సంక్షేమ చేసుకుంటూ పోవాలని కోరుతున్నాను. నల్గొండ పారిశ్రామిక గృహవసతి పథకం ఒకటి ఏర్పాటు చేశారు. వారు చెప్పిన సంఖ్య చాలా తక్కువ అనేకమైనటువంటి పరిశ్రమలలో కాకుండా ఇతర విషయాలలో కూడా చొరవ తీసుకొని కార్మికులకు సంబంధించినటు వంటి శాఖగా వారు అంకరకి కూడు, గుడ్డ, పీడ అనేవి అందించేలా చూడాలి. దీనివి ప్రభుత్వం తన ధ్యేయంగా పెట్టుకొని ముందుకు పోవాలని కార్మికులకు పరిశ్రమల మేనేజిమెంటులో భాగస్వామ్యము ఇవ్వాలని అంటూ ఉన్నప్పుడు త్వరితంగా తీసుకొనిపోయి కార్మికులందరికి గృహవసతి కల్పించాలి. ఇటువంటి

చొరవ తీసుకొని మేనేజిమెంట్లకు కఠినమైన శిక్ష కల్పించాలని నేను మనవి చేస్తున్నాను. ఇక్కడ క్రమంగా సహకరించే విధానాలు కనపడుతూ ఉన్నవి. ఏవయినా అవసరాలు కానివ్వండి లేకపోతే వారికి ఉన్నటువంటి సదుపాయాలు కానివ్వండి— అయా పరిశ్రమలలో లేకుండా ఉన్నప్పుడు, ఆ కార్మికులు కానివ్వండి లేకపోతే అక్కడ పనిచేసే ఉద్యోగులు కాని రిపోర్టు చేసినప్పుడు మన కమిషనరు ఇన్స్పెక్టర్లు తీర్పు చెప్పలేని పరిస్థితిలో పడిపోతున్నారు. దానిని గురించి తగిన ఆలోచన తీసుకోవాలి. ఎందుకంటే యీ సదుపాయాలకు సంబంధించినటువంటి బాయిలర్ ఇన్స్పెక్టరులు ఇప్పుడు మన ఆంజనేయశర్మగారు చెప్పినట్లుగా వారు మేనేజిమెంటుల కార్ల్లో వారి పబ్బతోటి వచ్చి అవసరాల గురించి విచారించవలసినప్పుడు యీ సదుపాయాలు కనీసం ఆక్కడ పాయిఖానా, త్రాగే మంచినీరు విషయం కూడా గమనించరు. ఈ రెండు డిపార్టుమెంటులలోను ఎవరి పై తప్పనము వచ్చిదే; ఎవరి బాధిజం వారిదే కమిషనరుకు సంబంధము లేకుండా బాయిలర్ ఇన్స్పెక్టరేటు ఉంటుంది. బాయిలర్ ఇన్స్పెక్టరేట్ క్రింది అధికారులు ఈ కమిషనరు ఆఫీసులో ఉన్నటువంటి వారితో సహకరించకపోవడంవల్ల ఆక్కడ ఉన్నటువంటి సమస్యలను మనము సక్రమంగా నిర్వహించడానికి వాటికి తగిన పరిష్కారము సూచించలేని పరిస్థితిలో పడిపోతున్నాము. కనుక ఇటువంటిది లేకుండా చేయాలి. ఇకపోతే ముట్టు, జట్టు హమాలీంపనులకు సంబంధించినటువంటి నిబంధనలు హైదరాబాద్, విజయవాడ, ఆదోనిలలో మాత్రమే ఉన్నాయి పెద్దపెద్ద మార్కెట్లు ఉన్నటువంటి అనేకమైన వ్యాపార సంస్థలు గల మునిసిపాలిటీలు ఉన్నాయి, ఉదాహరణకు గుంటూరు, విశాఖపట్టణము, ఆనకాపల్లి, తెనాలి మొదలైనవి ఉన్నాయి. ఇటువంటి పరిముఖ మార్కెట్లు గల పట్టణాలలో కూడా ఈ నిబంధనలను అమలుచేయాలని కోరుతున్నాను ఇంక ఈ కాంట్రాక్టు లేబరు అసలు మొత్తము రద్దు చేయాలి. ఇది అగ్రికల్చరులో ప్రముఖంగా ఉంది. పరిశ్రమలలోనే కాకుండా ఇరిగేషన్‌కు సంబంధించినటువంటి వాటికోను, రోడ్సు అండ్ బిల్డింగ్సు వాటిలోను ఈ కాంట్రాక్టు లేబరు పద్ధతి ఉంది. దీనివల్ల మధ్య మనుష్యులు బాగుపడుతున్నారు. కాని చెమటోడ్చి పనిచేసిన కార్మికులకు వారి చెమటకు తగిన ప్రతిఫలం రావడంలేదు. దీని విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏ సంఘమైనా కలిసి పని చేసుకోవాలనే దృక్పథముతో ప్రజల యొక్క సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వముగా ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను ఇంక జిల్లా ఎంప్లాయిమెంటు సంఘాలు ఉన్నవి. వీటిలో చాలా అరాచకాలు జరుగుతూ ఉన్నాయి. మంత్రిగారు చాలావరకు ప్రయత్నము చేస్తూ ఉన్నప్పటికి కొన్ని కేంద్ర చట్టాలు దీనికి అడ్డంగా ఉంటున్నాయి అందువల్ల ఏ రాష్ట్రానికి వందిది చేసిన విధముగా ఆ రాష్ట్రము పీటివి తీసుకువచ్చే విధానాన్ని కేంద్ర ప్రభుత్వానికి రికమెండుచేసి వాటిని తగిన విధముగా సరిదిద్దుకొనే ప్రయత్నం చేయాలి. ఇంక దూర ప్రాంతములో ఉన్నటువంటి వారు ఈ ఎక్స్చేంజీలలో తమ పేర్లు నమోదు చేయించుకోవడానికిగాని రెన్యూవల్‌కిగాని చాలా కష్టాలు పడవలసి వస్తోంది. గ్రామాల వంటి పోస్టుద్వారా వారు పంపిన కార్డులు సరిగా అందకపోవడం దానివల్ల రెన్యూవల్ కాకపోవడం జరుగుతూ ఉన్నాయి. ఈ రిజిస్ట్రేషను విషయంలో కూడా ఇంకా కొంత శ్రద్ధ తీసుకోవలసి ఉంటుంది ఇప్పుడు రెన్యూవల్సు సంవత్సరానికి ఒకసారి చెప్పారు. ఒక్కొక్కసారి మారుమూల ప్రాంతాల వారు రెన్యూవలు చేయించుకోలేని

11-50 a.m.

పరిస్థితిలో పడిపోతున్నారు. ఇప్పుడు ఎంప్లాయిమెంటు ద్వారా తీసుకొని సిమూషకాలు చేయని సంస్థలను ప్రాసిక్యూటు చేయడము జరుగుతోంది ఇప్పుడు క్వాసీ గవర్నమెంటు శాఖలలోనూ, ఆర్.టి.సి వంటి సంస్థలోనూ ఎంప్లాయిమెంటునుంచి తీసుకోవలసిన సందర్భాలు ఉంటున్నాయి. వీటి స్టాటిస్టిక్సు తెప్పించుకొనే అధికారం ఎంప్లాయిమెంటు ఆఫీసర్లకు లేకుండా పోతోంది. ఈ అధికారాన్ని కల్పించి అవసరమైతే ఒక చట్టాన్ని కూడా రూపొందించాలని మనవిచేస్తూ ఈ అవకాశం నాకు కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

[illegible] (పూరా) :- స్పీకర్ సాహబ్ - జో బజట్ పేష్ కియా హై ఔర్ తమామ్ మెంబరోం కా జాయిజా లేనే కే యే సవాల్ పైదా హోతా హై కే షహర్ ఔర్ దేహాత్ మే జో బేరోజ్‌గారీ ఫైలీ హుయీ హై ఇస్ తాల్లుక్ సే ఆప్ నే అపనీ రాయ్ పేష్ కీ ఔర్ బేరోజ్‌గారీ కో దూర్ కరనే కే లియే ఆపకే పాస్ కయా స్కీమ్ హై ఇస్కే బారే మే బతాయా లేకిన్ హమారా ప్రదేశ్ మే ఏక్ బునియాదీ మసలా హై - జో ఆంకడే ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్ కే దఫ్తర్ మే దర్జ్ హై వో ౩౦౦౦౦ హై - హాలాంకే లాఖోం ఆదమీ బేరోజ్‌గార్ హై ఇస్కే లియే కోయీ మనాసిబ్ ఇంతేజామ్ ఆప్ కే పాస్ హోనా చాహియే కే హర్ బరస్ హమ్ కిత్నే బేరోజ్‌గారోం కో రోజ్‌గార్ దేనే జా రహే హైం లేకిన్ యహాం ఇస్ సంబంధ్ మే కోయీ ఇంతేజామ్ నహీం కియా గయా - జిస్ సే జాహిర్ హోతా హై కే ఇస్ సిలసిలే మే ఆప్ సంజీదా నహీం హైం ఇస్కే లియే క్యా కర్ సక్తే హైం ఐసా మాలూమ్ హోతా హై కే హుకూమత్ కీ ఇస్ మామలే మే కుఛ్ దిల్‌చస్పీ బాకీ నహీం రహీ అగర్ సిర్ఫ్ ఇత్నా సాహబ్ దిల్‌చస్పీ లే లేం తో కామ్ హో సక్తా హై - జబ్ తక్ ఇస్కే లియే కోయీ రఖమ్ ఫరాహం నహీం కీ జాయేగీ ఔర్ జబ్ తక్ మినిస్టర్ సాహబ్ ఔర్ చీఫ్ మినిస్టర్ సాహబ్ మిలకర్ బేరోజ్‌గారీ కో దూర్ కరనే కే లియే ఏక్ బాకాయదా స్కీమ్ నహీం బనాతే తబ్ తక్ ఇస్ మసలే కా హల్ నహీం హో సక్తా - ఇస్ సిలసిలే మే ఆప్ నే ఫరమాయా థా కే ఇస్ సాల్ సే రోజ్‌గార్ దఫ్తరోం కో రోజ్‌గార్ దిలాయేంగే లేకిన్ ఐసా కోయీ బాత్ నజర్ నహీం ఆతీ - ఔర్ బహానా భీ దియే గయే థే కే బేరోజ్‌గారీ దూర్ కరేంగే లేకిన్ ఐసా కుఛ్ నహీం హువా - ఔర్ దూసరీ తరఫ్ హమ్ దేఖ్‌తే హైం కే రోజ్‌గార్ నహీం మిల్‌తా వో లోగ్ చాహతే హైం కే కోయీ ఫన్నీ తాలీమ్ హాసిల్ నహీం - ఔర్ రోజ్‌గార్ ఫరాహం కరేం - షహర్ మేం ఔర్ దూసరే మకామాత్ పర్ ఆయ్ టీ - ఆయ్ టీ ఖోలే గయే హైం - వహాం ౭౦ హజార్ దరఖ్వాస్తేం ఆయీ హైం లేకిన్ ఆప్ ఉన్ లోగోం కో వహాం భీ నహీం లే సకే - కమ్ అజ్ కమ్ వో లోగ్ ఖుద్ అపనా రోజ్‌గార్ ఆప్ పైదా కరేం ఔర్ అపనీ బేరోజ్‌గారీ కో దూర్ కర్ లేం లేకిన్ ఆయ్ టీ - ఆయ్ హమారే షహర్ మేం కిత్నే హైం ఇస్ సే ఆప్ సబ్ వాఫ్ హైం కమ్ అజ్ కమ్ ఇస్ తాదాద్ కో బఢాయా జాయే - హమ్ నే భీ కోషిష్ కీ థీ కే దారుస్సలామ్ కే అందర్ భీ ఏక్ ఆయ్ టీ-ఆయ్ హో - ఔర్ మినిస్టర్ సాహబ్ నే భీ యే కహా థా కే ఇస్ సిలసిలే మే ఇమ్దాద్ ఔర్ గ్రాంట్ వగైరా దీజాయేగీ - లేకిన్ బడే అఫ్సోస్ కే సాథ్ కహనా పడ్‌తా హై కే వో ఇమ్దాద్ ఆయీ నజర్ నహీం ఆయీ ఆఖిర్ కబ్ ఆనేవాలీ హై ఔర్ ఆప్ కబ్ ఇమ్దాద్ దేనే వాలే హైం - ఆఖిర్ ఇస్ తాల్లుక్ సే ఆప్ కీ క్యా పాలిసీ హై ఔర్ క్యా కర్నా చాహతే హైం - యే మేరే సమ్‌ఝ్ మేం కుఛ్ నహీం ఆతా -

11-50 a.m.

اسلائمنٹ اکسچینج کے تعلق سے آپ نے ایک کمیٹی بنانے میں کہونگا کہ یہ کمیٹی کو یہ اختیار رہنا چاہئے اسکو اختیارات دئے جائیں تاکہ اسکے ذریعہ اسکیمات کو روبعمل لائیں۔ لیکن اس کمیٹی میں کچھ لوگ اور عہدہ دار آئے ہیں اپنے تجاویز رکھکر ایک لسٹ بنالیتے ہیں اور ہر ایک کو سلسلہ وار روزگار فراہم کیا جائیگا۔ اس قسم کی باتیں ہوتی ہیں۔ اسکے بعد تمام چیزیں ختم ہوجاتی ہیں۔

ہمارے شہر میں بڑی بڑی صنعتیں قائم کی گئی ہیں۔ لیکن بڑے افسوس کے ساتھ کہنا پڑتا ہے کہ جو صنعتیں قائم کی گئی ہیں۔ ان میں مقامی امیدواروں کی بجائے باہر کے امیدوار لئے جاتے ہیں اور آج بھی کافی بے اطمینانی ہے کہ حیدرآباد میں جو رہتے ان کے لئے روزگار نہیں ہے اور خود گھر میں بیوی کے مر رہے ہیں۔ ان باتوں کے اوپر زیادہ صنعتیں قائم کرنے کا منشا اور مقامی لوگوں کیلئے روزگاری فراہم کرنا ہے۔ لیکن یہاں پر مقامی لوگ بے روزگاری سے مر رہے ہیں۔ منسٹر صاحب کو باتوں پر غور کرنا چاہئے۔اسپیکر صاحب آپکے سامنے دو تین چیزیں رکھنا چاہتا ہوں جہاں پر لیبر رس کا مسئلہ ہے آپ جانتے ہیں کہ شہر کے اندر بہت سے ہوٹلس میں وہاں پر مزدور کام کرتے ہیں۔ لیکن ان کی اجرتیں دس بندرہ برس سے جو آپ قانون بنائے تھے اور اس وقت اقل ترین اجرت مقرر کی گئی تھی اب بھی وہی ہیں ان کی بڑھتی ہوئی گرانی میں بھی قانون میں کوئی تبدیلی نہیں آئی حیدرآباد میں ہوٹلس کے مالکین کوئی رجسٹر نہیں رکھتے اور اجرت کے لئے رجسٹر میں ایک دو مزدور کا نام لکھ دیتے ہیں بقیہ کے نام رجسٹر میں نہیں رہتے ہیں۔ جسکی وجہ سے لوگ پریشان ہیں۔ میں سمجھتا ہوں کہ منسٹر صاحب ذاتی طور پر غور کریں۔ اور شہر کے اندر گھومیں تو معلوم ہوگا کہ یہ تمام چیزیں اس طریقہ سے ہورہی ہیں۔

میں چاہونگا کہ اس تعلق سے وزیر امداد باہمی اور وزیر چھوٹی صنعتیں اور ملکر ایک جامع منصوبہ بنائیں اور منظم طور پر کام کیا جائے تاکہ بے روزگاری دور ہوسکے۔ میں سمجھتا ہوں کہ بلا جلد کام اچھی طریقہ سے ہوگا۔ اب ایک طرف کواپریٹیو سوسائٹی کا چل رہا ہے۔ اور دوسری طرف اسمال اسکیل انڈسٹریز کا کام ہورہا ہے۔ جس کا نتیجہ یہ ہورہا ہے کہ کوئی کام پورے طریقہ سے ہو۔ نہیں پا رہا ہے۔

میں چاہونگا کہ ہمارے کام منظم منصوبہ اور پہانہ ہوسکیں تاکہ شہر میں جو بے روزگاری ہے دور ہوسکے۔ میں آپ کا مشکور ہوں جو آپ نے مجھے وقت دیا ہے۔

శ్రీ పి. జనార్దనరెడ్డి —అధ్యక్ష మహాశయా, కార్మిక శాఖామాత్యులు 4 కోట్ల బడ్జెటు మంజూరీ కొరకు యీ బిల్లు ప్రవేశపెట్టారు. ఎమర్జెన్సీ కాలంలో ఈ కార్మిక శాఖ ఎట్లా వ్యవహరించిందో ఒకమారు కాలచక్రం చరిత్రను తెలుసుకోవాలని కోరుతున్నాను. కార్మికులకు సహాయం చేస్తామనే కార్మికశాఖ కార్మికులకు వ్యతిరేకంగా, కార్మికులపై హైదరాబాదు పట్టణంలోనే ఫైరింగ్ జరిగితే పట్టించుకోని కార్మికశాఖ, కార్మికవ్యతిరేక ఎట్లా మేలు చేస్తుందో తెలియదు. చాలా శోచనీయమైన కార్యక్రమాలు ఎమర్జెన్సీలో ఈ కార్మిక శాఖ నిర్వహించింది. కార్మిక వ్యతిరేకమైన పనులు ఈ కార్మిక శాఖ చేపట్టింది.

అధ్యక్ష మహాశయా, కార్మికుల లే ఆఫ్ వలన, లాకౌట్ల వలన ఎన్నో కార్మిక దినాలు నష్టపడినట్లు యీ నోట్‌లో చూపించారు. లాకౌట్ల వలన, స్ట్రయిక్స్ వలన నష్టపడినట్లు చెబుతున్నారు. కాని, కార్మిక శాఖామాత్యులు, ప్రభుత్వంలో వున్న పెద్దలు—వారు ఏ విధంగా చేశారో తమకు తెలుసు; ఎప్పుడు ఎక్కడ కాంగ్రెసు పార్టీ మీటింగు జరిగినా బస్సులలో కార్మికులను ఆ మీటింగులకు తీసుకుపోవడం మీకు తెలుసు; సంజయ్‌గాంధీ వచ్చినప్పుడు ఎంత పెద్ద కార్యక్రమం చేశారో మీకు తెలుసు. యివన్నీ మరచిపోవడానికి వీల్లేదు. ఏ కార్మికుడూ వరసగా రెండు మూడు రోజులు ఫ్యాక్టరీకి పనిలోకి వెళ్ళలేకుండా, లేబర్‌ను బలవంతంగా, కార్మిక దినాలు నష్టం చేసి బస్సులలో తీసుకుపోయేవారు. దీనిని కార్మిక శాఖామాత్యులు కాదంటారా? సంజయ్ గాంధీ వచ్చినప్పుడు ఈ దేశంలో ప్రొడక్షన్ ఎంత దెబ్బ తిన్నదో గమనించండి.

ఇంక, యీ నాలుగు కోట్లు 2 లక్షల ఆర్గనైజ్డ్ లేబర్ కొరకు ఖర్చుచేస్తున్నారు. కేరళ, తదితర రాష్ట్రాలలో మాదిరి రిట్రెంచ్‌మెంటు బిట్‌లుక్ రావాలని మనవి చేస్తున్నాను. రెండు లక్షల కార్మికుల కొరకు నాలుగుకోట్లు ఖర్చు చేయడం ఎంతవరకు సబబు? ఉన్న సిబ్బందితోనే, రిట్రెంచ్‌మెంటు పద్ధతిలో, కొత్త పద్ధతిలో చేయాలని చెబుతున్నాను. ఈ రెండు లక్షలు ఆర్గనైజ్డ్ లేబర్. గ్రామాలలో పదిమందిలో, ఇరవై మందికో తప్ప తక్కిన వారికి భూమి ఏమీ వుండదు. కార్మికుడి డెఫినిషను ఏమిటి? కార్మికుడు అంటే ఎవరు? రెండెకరాలున్నా వాడు వర్షాకాలం మూడు వెలది పని చేస్తాడు. తరువాత, మళ్ళీ వాడు వేరేపని కొరకు హైదరాబాదు వచ్చి రిక్షా తొక్కుతాడు. వాడికి రెండెకరాలు వుండవచ్చు, నిజమే. వాడు ఫుల్ ఎంప్లాయ్ కాదు. అండర్ ఎంప్లాయ్, వాడిని కూడా కార్మికుడి క్రింద డెఫినిషనులో చేరిస్తే-నిజానికి ఈ విధంగా చూస్తే మూడుకోట్ల మంది ఈ దేశంలో వుంటారు; కపిసం, తప్పకుండా రెండు కోట్లు అయినా వుండి తీరాలి. వ్యవసాయ కార్మికుల తరువాత వున్నది చేనేత శ్రమ కార్మికులు. మనదగ్గర 5 లక్షల 80 వేల మంది వున్నారు. ఈ సెక్టర్ కొరకు కార్మికశాఖ ఏమిటి చేస్తున్నది? దీనిని చాలా నెగ్లెక్ట్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అగ్రికల్చరు సెక్టర్ తదుపరి నెగ్లెక్ట్ చేయబడింది. చేనేత శ్రమ అని నేను మనవిచేస్తున్నాను. దీనికి వున్నది ఒక్కటే మార్గం. ఈ చేనేత శ్రమను మిల్లులకాడి నుంచి మగ్గాల దాకా నేషనలైజ్ చేయనిదే యీ చేనేత శ్రమ బాగుపడదని నేను మనవిజేస్తున్నాను.

12-00 noon

సెషనలైజ్‌డ్ సెక్టారులో మొట్టమొదట తీసుకొనేది చేనేత పరిశ్రమ. 6 లక్షల చేనేత మగ్గాలు ఉన్నాయి. 40 లక్షలు చేనేత పారిశ్రామికులు నష్టపడడం జరుగుతున్నది. చేనేత పరిశ్రమను నెగ్‌లెక్ట్ చేస్తున్నారు ఈ దేశంలో కాంగ్రెసు ప్రభుత్వం 30 సంవత్సరాలుంచి యి. డస్ట్రీలయలిస్ట్సును, మూలు మిల్లు పారిశ్రామికులను లేకుండా ఎలక్షన్స్ కొరకు ఉపయోగించుకొంటూ వాళ్ళకొరకు ఎన్నో లాభాలు చేశారు. ఈ ఎమర్జెన్సీలో యి డస్ట్రియలిస్ట్సు లాభపడినంతగా 30 సంవత్సరాలలో ఎన్నడూ లాభపడలేదని మార్వాడీస్ చెప్పుకుంటున్నారు. కాటన్ ఈ దేశంలో బాగా ఉత్పత్తి అవుతున్నది. దీనికి రీటరియంటేషన్, రీ థింకింగ్ ఎందుకు అవసరమంగా మూడో 80 వంతులు గ్రామాలలో ఉన్న చిన్న కార్మికుల ఎంప్లాయిమెంట్ పాకెట్టి యాటీ పెంచి వారికి వచ్చే ఆదాయాలను ఎక్కువ చేయడానికి ప్రయత్నం చేయాలి. కాటన్ యింపోర్టు చేస్తున్నారు. కాటన్ యింపోర్టు చేయడమేగాక ఆ యింపోర్టెడ్ కాటన్ మిల్లులకు సబ్సిడైజ్ చేస్తున్నారు కాంగ్రెసు మంత్రులు. గ్రామంలో ప్రతి ఉత్పత్తి చేసేందుకు ఉత్పత్తిదారు కష్టపడుతున్నాడు. ఫారెన్ నుంచి కాటన్ యింపోర్టు చేసేదానివల్ల యిక్కడ ఉత్పత్తిచేసే కాటన్ మూరిగిపోతూ ఉంది. కార్మికుడు ఎలా బాగుపడతాడో అర్థం కాదు. ఇన్‌సెంటివ్స్ కూడ పెద్ద మిల్లులకు యిస్తున్నారు. వారు తెప్పించుకొనే ఫారెన్ యింపోర్టుమీద ఎక్కువ భాగం సబ్సిడీ యివ్వడం, రంగులు మొదలైన వాటిలో పెద్ద మిల్లులు, కర్మాగారాలకు, దాల్మియావంటి వర్గాలలో లాలూచి పడి చేస్తున్నది కమిక గ్రామంలో ఉన్న చేనేత కార్మికుడు దెబ్బతింటున్నాడు. వెనుటి తీరున రాట్నంతో వడికిన దారం చేనేత మగ్గాలకు సరిపోవడం లేదు. 1959 లో ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. ఈ నిర్ణయం ప్రకారం ఈ మిల్లు కాంపిటిషన్‌తో చేనేత మగ్గాలు రాపుకనుక సెంరేట్ ప్రొడక్షన్ కొంత యివ్వాలి. ధోవతులు, రంగు చీరలు చేనేత పారిశ్రామికులకు యివ్వాలి, వీరు ప్రొడ్యూస్ చేయాలి అని చెప్పారు. ఆ ప్రకారం గవర్నమెంట్ జి. ఓ. చేసింది. ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వం దీనిని ఖాతరు చేయడం లేదు. ఇప్పటికి అన్ని సెక్టారులు రంగు చీరలు, ధోవతులు తయారు చేస్తున్నాయి, చేనేత పారిశ్రామికులు నిరుద్యోగులై బాధ పడుతున్న పరిస్థితి అందరికీ తెలుసు. ఈ విధంగా చేనేత పరిశ్రమను పూర్తిగా దివాళా తీయించే ప్రయత్నం చేస్తున్నది. మొన్ననే పవరు మగ్గాలకు ఎక్సైజ్ డ్యూటీ తీసివేశారు, ఎక్సైజ్ డ్యూటి తీసివేయడంవల్ల పవరు మగ్గాలకు చేనేత పరిశ్రమకు పోటీ పడడం జరిగింది, తక్కువ కాస్టుమీద ప్రొడక్షన్ చేసేది చేనేత పరిశ్రమ. కాని చేయలేక పోతున్నది. మిల్లులతో, పవరులూమ్‌లతో కంపీట్ చేయాలంటే చేయలేకపోతున్నారు. మూలు దారం సబ్సిడైజ్ చేసినది, 20 కౌంట్స్ దారం సబ్సిడైజ్ చేశారు. దానికి ఎక్సైజ్ డ్యూటి మాఫ్ చేశారు, 20 కౌంట్స్ దారం చేనేతకు పనికి రాదు, అది మిల్లుకు, పవరు లూమ్స్‌కు పనికి వస్తుంది, దీనిని నెగ్‌లెక్ట్ చేయడంవల్ల అనెంప్లాయిమెంట్ గ్రామంలో పెరిగిపోతున్నది. గ్రామాలలో పాలేర్ల పంపూలు, కూలీల పంపూలను ఆర్గనైజ్ చేసే ప్రయత్నం చాల తక్కువ వున్నది. రూరలు సెక్టారులో కార్మిక శాఖ అవసరం. ఎంప్లాయిమెంట్ శాఖ అవసరం పూర్తిగా పని చేయకుండా అయిపోతున్నది. ప్రతి సంవత్సరం 10 పర్సంట్ ఎంప్లాయ్‌మెంట్ ప్రొవైడ్ చేస్తున్నట్లు అంటారా? రిక్రూట్‌మెంట్ చూడండి, ఆఫీసులో

చూడండి. 20 పర్సంట్ రిట్రెంచ్‌మెంట్ చేస్తున్నది. 10 పర్సంటు ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటీ పెంచడం అనడమేగాని 20 పర్సంట్ రిట్రెంచ్‌మెంటు, మిల్లులు మూతపడడం తీసివేయడం వర్షాకాల్లు చెడిపోవడం జరుగుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వంలో అనెంప్లాయిమెంటు అవకాశము కార్మికులను బాధ చేయడము పడుగుతున్నది. అందుచేత కార్మిక పాలసీ రిటర్న్ చేసి కార్మికవర్గం బాగుపడదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. కోటయ్య (చీరాల) :—అధ్యక్ష, ఈ రోజు సభలో కార్మికశాఖామంత్రి అంజయ్యగారు, పునరావాస శాఖామంత్రి లక్ష్మీదేవిగారు ప్రవేశపెట్టిన రెండు పద్దులను బలపరుస్తూ మాట్లాడుతున్నాను. కార్మికశాఖ పద్దుమీద విస్తారంగా మాట్లాడుతాను. మంత్రిగారు పెట్టిన నోటులో మన రాష్ట్రంలో ఒక కోటి 22 లక్షల లేబర్ ఉన్నారని చెప్పారు అందులో అగ్రికల్చర్ లేబర్, హ్యాండ్‌లూమ్ లేబర్ వగైరా ఉన్నారు. ఇచ్ఛాపురం నుంచి ఆరకు వ్యాలీ వరకు సముద్రతీరంలో చేపలు పట్టే ఫిషర్‌మెన్, కృష్ణా, తుంగభద్ర, వంశధార, గుండ్లకమ్మ నదులలో చేపలు పట్టే కార్మికులను చేర్చలేదు. వారిని మరచిపోయారు అనుకుంటాను. ఆ కార్మికులు 6, 7 లక్షలు ఉంటారని నా అభిప్రాయం. వారి విషయం కూడ ఆలోచించాలి. ఈ లేబర్ డిపార్టుమెంటు పుట్టుముందు నుంచి లేబర్ ఉన్నది. చిరకాలం నుంచి భూమి దున్నుతూ, వడ్రంగం చేస్తూ, కమ్మరి కుమ్మరి పనిచేస్తూ లేబర్ జీవిస్తున్నారు. అప్పుడు లేబర్ డిపార్టుమెంటు పుట్టలేదు. వికేంద్రీకరణతో జీవితాలు గడుపుతున్నారు. వారు తయారుచేసిన వస్తువులు మార్కెట్టులో అమ్ముకొని జీవనం గడుపుతున్నారు. కాలక్రమాన భూస్వాములు వచ్చారు. ఒక యజమానికి 300 ఎకరాలు ఉండడం, ఒక యజమానికి 400 మగ్గాలు ఉండడం, ఒక యజమానికి 500 వడ్రంగులు ఉండడం, 50 మంది పేదరులు ఉండడం యిప్పుడు రావడంతో లేబర్‌చేత పని చేయించుకుంటూ వాటికి నామినల్ రేట్సు యిస్తూ, వారు తయారు చేసిన వస్తువులు ఎక్కువ ధరకు అమ్ముకొని లాభాలు గడిస్తున్నారు. అది గమనించి కష్టపడే లేబర్సుకు ఎక్కువ వేజెస్ లభించాలని లేబర్ డిపార్టుమెంటు ఆలోచించింది ఇది దాదాపు ఒక కోటి 30 లక్షల మందికి సంబంధించిన సమస్య 32 పరిశ్రమలలో మినిమం వేజెస్ పెట్టారు, యీ పరిశ్రమలో వున్నటువంటి మినిమం వేజెస్ అమలు పరచడానికిగాను స్టాఫ్ లేదు, స్టాఫ్ చాలా అవసరం, యీ విషయం అనేకసార్లు 12-00 p.m.
మంత్రిగారికి చెప్పాను, వికేంద్రీకృతం అయినటువంటి చేసే పరిశ్రమ మారుమూలలో వుంది, వెళ్ళి ఎగ్జామిన్ చేయడానికి లేబరు యిన్‌స్పెక్టర్లు కావాలి, రిజిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంటు, రిన్యూవల్ మొదలైనవాటివల్ల ఒక లక్షం టూపాయల రెవిన్యూ వస్తుంది యీ డిపార్టుమెంటువల్ల. ఇది పట్టిపోయిన డిపార్టుమెంటు అవడానికి లేదు. మినిమం వేజెస్ అమలుపరచడానికి అడిషనల్ స్టాఫ్‌ను వేసి, ప్రతి పరిశ్రమలో అమలు జరుగునట్లు చూడాలి, 32 మున్సిపాల్టీలలో 38 మునిసిపాలిటీలు మాత్రం మినిమం వేజెస్, ఎస్టాబ్లిషుమెంట్ యాక్టు అమలు జరుపుతున్నవి. మిగిలిన వాటిలో కూడా అమలు జరిగేట్లు చూడాలని కోరుతున్నాము. పోతే ఒక పరిశ్రమలో ఒకే యూనియన్ వుండాలని కొంత మంది చెప్పారు దానికి నేను వ్యతిరేకిని. ఎందుకంటే పనిచేసే వారిలో కూడ అభిప్రాయ భేదాలుంటాయి. ఒక యూనియన్‌లో 60 మంది

వుంటారు, యిఁకొకదానిలో 40 మంది వుంటారు, 20 తేడావల్ల 40 మంది వారి కిందఁ వుండాలంఁటే ఆది అన్యాయం. అందుకని సింగిల్ ట్రాన్స్‌ఫరేబుల్ సిస్టం ఆధ్ ఓటింగు పెట్టాలి. 5 గురు కమిటీ సభ్యులుంఁటే, అందులో 40 మంది సభ్యులు వున్నవారికి కూడ కొంత మెంబర్‌షిప్ దొరుకుతుంది, ఒకే యూనియన్ వుంఁటే ఆ యూనియన్ లీడర్సు యజమానులతో షరీకు అయి వేలకొలది కార్మికుల గొంతులు కోయడానికి సీలవుతుంది, ఎప్పుడు రెండు యూనియన్లు వుండడం షేఫుకరం. హెల్తీ అడ్మినిస్ట్రేషను వుంటుంది. అందరు చాల ఎలర్టుగా వుఁటారు, ఈ యూనియన్‌వారు ఏమి చేస్తున్నారోనని ఆ యూనియన్‌వారు, ఆ యూనియన్ వారు ఏమి చేస్తున్నారని యీ యూనియన్‌వారు చూస్తారు. అందుకని ప్రపోర్షనల్ రిప్రజెంఁటేషను బై మీన్స్ ఆఫ్ సింగిల్ ట్రాన్సఫరబులు ఓటు అనేది ప్రవేశపెట్టాలని అంజయ్యగారిని కోరుతున్నాను, కాంట్రాక్టు లేబర్ సిస్టం తీసివేయాలి, ఒక ఇండస్ట్రీలో 50 మంది లేబరు కావాలఁటే మధ్య దళారీలు వుండి ఒక్కొక్కరికి రోజుకు 7 రూపాయల చొప్పున కూలి తీసుకొని లేబరుకు మాత్రం రెండు రూపాయలు యిచ్చి మిగతా 5 రూపాయలు వారి జేబులో వేసుకుంటారు, అందకని ఆ లేబరు కంట్రాక్టరు సిస్టమ్‌నే తీసివేయాలి. ప్రతి సంవత్సరము మన రాష్ట్రములో లక్ష 50 వేల మంది విద్యార్థులు యూనివర్సిటీల, కాలేజీల నుండి హాట్‌కేక్స్ మాదిరి తయారై వస్తున్నారు. ప్రతివారు డిగ్రీ తీసుకొని ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిలో రిజిస్టరు చేసుకుంటున్నారు. లక్ష 50 వేల ఉద్యోగాలను ఏ ప్రభుత్వం సంవత్సరము ఒక్కంటికి క్రియేట్ చేయదు. అందుకని వృత్తి విద్య నేర్పించాలి, అందుకు ఐ.టి.ఐ.లు చాలా ప్రధానం, తల్లి ఎంటివి, వాటిని అభివృద్ధి చేస్తే టెక్నికలు విద్యలో ప్రవీణులై వారు యెన్నో పరిశ్రమలలో తీసుకోబడడానికి వీలుంటుంది, రాష్ట్రవ్యాపితంగా సాధ్యమైనంతవరకు ఐ. టి. ఐ లు పెట్టారు. వాటిలో సీట్సు యిచ్చేటప్పుడు బేక్‌వర్డు క్లాసువారికి ప్రాధాన్యం యిచ్చి రోస్టరు అబ్జర్వ్ చేయాలి, రాష్ట్రంలో జనాభాలో నూటికి 40మంది బేక్‌వర్డు క్లాసుకు చెందినవారు వున్నారు విద్యార్థులకు కావలసినటువంటి టెక్నికల్ బుక్స్, యింజనీరింగు బుక్స్ ఫ్రీగా సప్లయి చేయాలి. ఇటీవల ఒంగోలు ఐ. టి. ఐ, లో 188 సీట్సు వుంఁటే వాటిని 280 కి పెంచారు. అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. హ్యాండ్లూం యిండస్ట్రీలో మినిమం వేజెస్ తప్పకుండా అమలు చేయాలి యింతవరకు యిన్‌స్పెక్టర్సు వెళ్ళి ఆ యిండస్ట్రీని ఎగ్జామిన్ చేసి ఒక కేసు బుక్ చేయలేదు. చేనేత కార్మికుడు మధ్యాహ్నం వుదయం మంచి సాయంత్రంవరకు పని చేస్తాడు. చెమటవల్ల మరి యింకా అనేక కారణాలవల్ల బట్టలు మాసిపోతాయి అందుకని కోఆపరేటివ్స్‌లో పనిచేసే వీవర్సుఅందరికి వాషింగ్ ఎలవెన్సు యిప్పించాలి. హ్యాండ్లూం యిండస్ట్రీలో లేడీస్ కూడ వున్నారు. ఫ్యాక్టరీలో పనిచేసే లేడీసు యిస్తున్న మెటర్నిటీ లీవ్ బెనిఫిట్సు యీ యిండస్ట్రీలో పనిచేసే లేడీస్‌కు కూడా కలుగజేయాలని కోరుతున్నాను. ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిలలో చిన్నప్పుడు రిజిస్టరు చేసుకుంఁటే వెంట్రుకలు నెరసినా కాల్స్ రావడం లేదు అందుకని ఎవరైనా ఏజ్ బార్ అవుతున్నదని చెబితే వెంటనే యింటర్వ్యూ పంపించే ఏర్పాటు చేయాలని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు —అధ్యక్షా, ఈ పరిపాలనా యంత్రాంగములో దిక్కులేని డిపార్టుమెంటు వీడైనా వుంటే అది లేబరు డిపార్టుమెంటు అని చెప్పాలి. ఎందుకంటే కష్టించి పని చేసేటటువంటి శ్రామిక ప్రజల యొక్క సంక్షేమం గురించి వినియోగించబడేటటువంటి డిపార్టుమెంటు, కష్టించి పని చేసేటటువంటి శ్రామిక ప్రజలు యీ పరిపాలనా వ్యవస్థలో దిక్కులేనివారుగా వున్నారు. ఆ దిక్కులేని వారికి వున్నటువంటి డిపార్టుమెంటు దిక్కులేని డిపార్టుమెంటుగా వుంది అని చెప్పాలి. యింకొక రకంగా చెప్పాలంటే యిది ఒక పీడరు గుమాస్తాల డిపార్టుమెంటుగా వుందని చెప్పాలి. లిటిగేషను డిపార్టుమెంటుగా వుందని చెప్పాలి అసలు లేబరు వుద్దేశం అదా అని అడుగుతున్నాను, లేబరు వుద్దేశం, యీ సమాజంలోని ఆస్తిపాస్తులు, నాగరిక అంతా కూడా కష్టించేవాడి నుండి ఉద్భవించినవిమీదట. ప్రజాస్వామ్యం అనే వ్యవస్థలో లేబరు యొక్క జీవితం సౌభాగ్యవంతంగా వుంటేనే లేబరుకు కనీస రక్షణ వుంటేనే గాని ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యీ లేబరు డిపార్టుమెంటు యింత చిన్నచూపు ఎందుకు చూడబడుతుందో ఆర్థం కావడం లేదు. విజ్ఞానికి డబ్బు ప్రధానం. డబ్బుకంటే ప్రధానమైనటువంటి నాయకత్వం వహించే మనుష్యులు, ప్రోసీ డబ్బునే లెక్కలోకి తీసుకుందాం అది బ్రిటిషువాడు నేర్పిన పాఠం, అట్లా చూచినా మూడున్నర కోట్లు లేబరు డిపార్టుమెంటుకు యిస్తే ఏమి చేస్తారు? లేబరు డిపార్టుమెంటులో పని చేయవలసిన వుద్యోగులు పైనుండి అట్టడుగున వున్న ఆఫీసరు వరకు సర్వ శక్తులు వినియోగించి ఏ మనిషికీ అన్యాయం జరగకూడదని చూస్తే తప్ప లాభం లేదు. తన పనికి రక్షణ ఏర్పడాలి, సాంఘిక భద్రత ఏర్పడాలి ఎక్కడ వుంది అని అడుగుతున్నాను. కంచు కాగడాపట్టి వెదికినా 21 జిల్లాలలో, ఎక్కడా పనికి రక్షణ, సాంఘిక భద్రత వుందని అనుకోను, ఉన్నదంటే ఎవరికి? లేబరుపైన పెత్తనం చేసే, లేబరును దోచి చేస్తూ స్వార్థపరులుగా వుండే లాభార్జన చేసే పారిశ్రామిక పేత్తలకు, వారికి బంట్లకు రక్షణ వుంది. కష్టించేవాడికి ఎటువంటి రక్షణ లేదని చెబుతున్నాను. ఇటువంటి పరిస్థితులలో ఎ దుచేత కర్మాగారాల్లు తెరిచి నిర్మాణాత్మకమైనటువంటి రక్షణ కల్పించలేదు? మీరు చాలా చెబుతారు, లేబరు యొక్క డిఫినిషను, వర్కింగ్‌మన్ డిఫినిషను లెక్క వేసుకుంటే వేయి రూపాయలు సంపాదించే గెజిటెడ్ ఆఫీసరు లేబరు క్రింద వస్తాడు. వెనుకాల ఆస్తిపాస్తులు ఏమీ లేకుండా జీవించేవారందరు వర్కర్సు క్రింద వస్తారు, ఎక్కడ రక్షణ వుంది? లేనేలేదు, లిటిగేషను వుంది. చదుత్కారం వుంది. మాయ వుంది. మోసం వుంది అని చెప్పవలసి వుంటుంది. అగ్రికల్చర్ లేబరు గురించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. కనీసం మూడు కోట్ల క్రింద లెక్క వేశారు. యింకా ఎక్కువ వుంటారు, ఏ వర్కరుకు పనిలో అన్యాయం జరిగినా ఎక్కడ రక్షణ కల్పిస్తున్నారు? లెక్కల గురించి వ్యవహారం గురించి కొంత చెప్పవచ్చును గాని ఆ దృక్పథం లేనే లేదు ఒక డిమోక్రటిక్ అవుట్‌లుక్ లేనే లేదు. సోషలిజం ఆమలు కావాలి అంటే ఎవరు అమలు పెట్టాలి? దీనిని అమలు పెట్టేది బ్యూరోక్రసీయా సోషలిజాన్ని అమలు పెట్టేది? సోషలిజం అమలు పెట్టాలి అంటే కష్టించేవాడు, గనిలో పనిచేసేవాడు, పొలములో పనిచేసేవాడు,

షాపులో గుమాస్తాగా ఉండేవాడు. వాళ్ళకు రక్షణ ఎక్కడ ఉన్నది? లేనే లేదు. మినిమమ్ వేజెస్ పేక్టు అని అన్నారు. ఇది మోసముకాదా అనినేను అడుగుతూ ఉన్నాను.

(కోరంబెల్ మోగింది)

12-20 p.m. ఇప్పుడు ఈ రిపోర్టులో శాసనాల యొక్క వ్యవహారం ఎట్లా ఉందో ఒక జాబితా మనకు అందజేశారు ఈ రిపోర్టులో కూడా ఇండస్ట్రియల్ డిస్ప్యూటు ఏక్టు క్రింద ఒక తగవు ఇచ్చినట్లయితే కన్సీలియేషన్ ఆఫీసర్ ఎంతకాలంలో పరిష్కరించాడు? ఎంత కాలం కావాలి? ఎంత కాలంలో తీర్పు చెప్పమని మీకు కేసును లేబరు కోర్టుకి పంపించారు? సెక్రటరీనుంచి మినిష్టరు వరకు గుండెలమీద చెయ్యి వేసుకొని చెప్పమని కోరుతున్నాను. ఆ కోర్టు ఎంతకాలానికి పరిష్కరించాడు? ఏమి తీర్పు ఇచ్చాడు? ఎంత వీడ్పించాడు? చెప్పమని కోరుతున్నాను. కనుక ఈ నాడు లేబరు అంతటినీ కాళ్ళు చేతులు కట్టి వేసి ఈ ధనిక వర్గానికి అప్పజెప్పి పీడిస్తూ ఉన్నారు. పర్మనెంట్ పార్టిసిపేషన్ మేనేజిమెంటులో ఉంది అని ఒక గమత్తు విషయం చెబుతూ ఉన్నారు. దానిక్కి మీకు అర్థము తెలుసునా? మేనేజిమెంటులో పర్మనెంట్ పార్టిసిపేషన్ ఉన్నట్లయితే అప్పోజిషన్ గవర్నమెంటులో ఉన్నట్లే లెక్క అన్నమాట. రేపు మీరు అనవచ్చు. శాసన సభ్యులందరూ ఈ నాడు పరిపాలన చేస్తున్నారా? చేసేది కొందరే. ఇక్కడే ఈ పరిస్థితిలో ఉంటే ఇక అక్కడ ఏమి జరుగుతుంది. షాప్స్ అండ్ ఫ్లాంటు లెవెల్ కౌన్సిల్స్ అన్నాడు. ఆ విషయం చెప్పడానికి సిగ్గులేదా? దానిలో నూటికి 90 మందిని మేనేజిమెంటే. వాళ్ళకు కావలసిన మనుషులను చేరుస్తారు లేక పోతే వాళ్ళ గుప్పిట్లో ఉన్న మనుషులను ఉపయోగించుకొని ఈ కౌన్సిల్స్ పెడుతున్నారు ఇంతకన్నా సిగ్గుచేటు వ్యవహారం లేదు. లేబరుకి ఏమీ లేనే లేదు. లేబరుకి ఉండే హక్కు అంతా కూడా పనినుంచి తొలగించబడడం, మీరు ఇచ్చిన అంకెలే తీసుకున్నా 1976 లో 51 ఎస్టాబ్లిష్ మెంట్సులో 19000 మంది వర్కర్స్ లే ఆఫ్ అయిపోయారు. ఏ కారణం చేత? ఎందుచేత? ఎక్కడైనా మీరు నిర్ధారణ చేశారా? 77లో 51 ఎస్టాబ్లిష్ మెంట్సులో 10 వేల మంది రిట్రెంచ్ మెంటు అయి పోయారు. దీని అంతటికీ మీరు చేప్పే కారణం యజమాని చెప్పే కారణం చెబుతున్నారు. నాన్ ఎవైలబిలిటీ ఆఫ్ రా మెటీరియల్స్ అంతా ఇంతేనా? కన్నుమూస్తే ఇది బ్రహ్మాండమైన మోసముతో కూడినటువంటి లేబరు డిపార్టుమెంటుగా తయారయింది. ఈ వ్యవస్థ అటువంటిది. నేను ఎవర్ని అనవలసిన అవసరం లేనే లేదు. ఈ వ్యవస్థలో లేబరును నిరంతరం పని నుండి తీసి వేయడం వైనులు వేయడం లేక్టివ్ట్రోతే డిస్‌మిర్సల్స్ అయినా జరుగుతున్నాయి. మిగతా ఈ శాసనాలు అన్నీ కూడా కన్నీళ్ళు తుడవడానికి ఆక్కడక్కడ కొంచెం జరుగుతూ ఉన్నది గాని వాస్తవంగా మన్నం దీనిని ప్రక్షాళనమైనటువంటి మార్గంలో పెట్టడం లేదు.. ముఖ్యంగా, జట్టు హమాలీ వ్యవహారం చెప్పనే చెప్పారు. మనకు తెలుసు. మనది డెవలప్ అయినటువంటి ఆంధ్రప్రదేశ్ కానేకాదు ఈ నాడు ఎక్కడ చూచినా ఈ బరువు మోసే దిక్కులేని వాళ్ళు ఎక్కువగా ఉన్నారు. వాళ్ళకు గొప్పకోసం హైదరాబాదు, విజయవాడ, ఆర్డ్రోఫీలో మాత్రం ఇది ఆప్లయి చేశారు కనుక ఈ శాసనాలకు ఉన్నటువంటి వ్యవహారం ఏమీ కూడా సక్రమంగా అమలులో లేనే లేవు. ఇది విమర్శించాలి అంటే చాలా పేపు పడుతుంది. లేబరు డిపార్టుమెంటు వైండప్ చేయడం మంచిది. నిజంగా

లేబరు డిపార్టుమెంటు సక్రమంగా పనిచేయాలి అంటే వాస్తవంగా కార్మికులయొక్క ప్రతినిధులతో చర్చించి దానిని ఎట్లా ఫారమ్ చేయాలో అలోచించడం మంచిది. ఇక లక్ష్మీదేవిగారి యొక్క రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ విషయంలో ఎంత తక్కువ చెబితే అంతమంచిది అని అనుకుంటూ ఉన్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్ష, లేబరు డిపార్టుమెంటు ఏట్లా ఉంది అంటే ఒక ఎలిఫెంటుతో పోల్చాలి. మినిష్టరుగారు కూడా ఒక చిన్న ఎలిఫెంటు లాగానే ఉన్నారు. మన దగ్గర ఎన్నో రకాల లాసు ఉన్నాయి. రూల్స్ రెగ్యులేషన్స్ ఉన్నాయి అవి ఏమీ సరిగా ఇంప్లిమెంటు చేయబడడంలేదు. ఈ రూల్స్ రెగ్యులేషన్స్ ఈ డిపార్టుమెంటులో అబ్జర్వ్ చేయడం లేదు. ఏదో అక్కడక్కడ కొన్ని కేసెస్ మాత్రమే చేస్తున్నారు. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు దాంట్లో ఉన్నట్లు వీక్లీ హాలిడేస్‌లోగాని ఫెస్టివల్ హాలిడేస్‌లో గాని షాప్స్ క్లోజు చేయడం లేదు. అవి తెరిచే ఉంటాయి. దీట్లో అంతా కుంభ కోణము నడుస్తూ ఉంది. ఇన్స్‌పెక్టర్సు డబ్బు తింటారు మనకు ఎంప్లాయిమెంటు ప్రాబ్లెమ్ తగ్గాలి అంటే ఇండస్ట్రీస్ పెరగాలి. కాని సెంట్రల్ ఇండస్ట్రీసులో అక్కడనుంచి ఎవరైనా పంజాబీగాని, కేరళవాడుగాని ఇంకా ఏ జాతివాడైనా గాని వచ్చినట్లయితే మిగతా ఫీల్డు వర్కర్సునంతా వారినే వాళ్ళ వాళ్ళనే తీసుకుంటారు. మనవాళ్ళకి ఉద్యోగాలు ఇవ్వరు. అట్లా కాకుండా మన వాళ్ళకి ఆరు మాసములో ఒక సంవత్సరమో ట్రయినింగు ఇచ్చి పెట్టుకుంటే మంచిదని నేను అనేకపర్యాయాలు చెప్పాను. మినిమమ్ వేజసు రూల్స్ స్ట్రిక్టుగా అబ్జర్వ్ చేయడం లేదు. మా దగ్గర సరి అయిన స్టాఫ్ లేదు అని వీళ్ళు అంటూ ఉంటారు. నిజామాబాదులో బీడీ ఇండస్ట్రీ ఉంది ఇదులో స్త్రీలు పని చేస్తూ ఉంటారు. వారికి కూడా మినిమమ్ వేజస్ రూలు వర్తిస్తుంది. కాని వాళ్ళకి అది దొరకడం లేదు వారికి కూడా అది ఏర్పాటు చేయాలి. మనం నైబరింగ్ వీరియాఫ్‌ని చూడాలి. ఎమర్జన్సీలో 9 ఎస్టాబ్లిష్‌మెంట్సు లాక్ అవుటు ఆయ్యాయని అంజయ్య గారి నోటులోనే ఇచ్చారు. దానిమీద వారు ఏమి చర్య తీసుకున్నారు? ఎప్పుడు ఓపెన్ చేయిస్తారు. ఓపెన్ చేయిస్తే ఎంప్లాయిమెంటు కొంతమందికి దొరుకుతుంది. ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజెస్‌లో లేడీస్‌కి ఒక సెపరేటు వింగ్ వుండాలని వి మెన్ అండ్ చైల్డ్ వెల్‌ఫేర్ చైర్మన్‌గా మంత్రిగారికి ఎన్నోసార్లు వ్రాశాము. ఆది-కర్మపు డిపార్టుమెంటు. 10 సం.లు అయినా ఉద్యోగము దొరకదు 6 నెల్లకొసీనియారిటీ వున్నవారికి జాబ్ దొరుకుతుంది. డబ్బు యిస్తే ఉద్యోగము దొరుకుతుంది. యస్. సి., యస్.టి.లు, వీకర్ సెక్షన్స్‌కి సెపరేట్ సెక్షన్ వుండాలి. ఆరిదృష్టితో కనిపిస్తే వారికి ఛాన్స్ రాదు. ఒక ప్రక్క పనిలేక బాధ పడుతూవుంటే 10 సంవత్సరాలయినా కార్డు పట్టుకొని వారి చుట్టూ తిరుగుతూ బాధపడాలా? ఎక్స్‌ఛేంజెస్‌లోస్ సీనియారిటీ 12-30 p. m.
స్ట్రిక్టుగా అబ్జర్వ్ చేయాలి. పేమెంటు ఆఫ్ బోనసు. మినిమమ్ వేజస్ ఇవ్వటం సవరణ తీసుకువస్తామన్నారు. కాని ఇంతవరకు పాస్ చేయలేదుగా కారణమ్ము ఏమిటో లేబరును ఎక్స్‌ప్లాయిటు చేస్తూ వుంటారు. ఇందిరాగాంధి వచ్చారన్ని, సంజయ్‌గాంధి వచ్చారని లేబరును లారీలలో నింపుకుని తీసుకువస్తూ వుంటారు. ఆ ట్రాన్స్‌పోర్టు వేజెస్ వారికి పోతున్నాయి. ఎమర్జెన్సీలో లాక్ ఔట్సులో ఎంతమంది పనివారు వని పోయారు? ఎన్ని యాక్సిడెంట్సు జరిగాయి? ఎటువంటి సహాయక్రమ యాజమాన్యము

చైపు నుంచి తీసుకున్నారు, ఇవన్ని చెప్పాలి. రిహేబిలిటేషన్. దీనికి మంత్రిగా కొన్నాళ్లు లక్ష్మణదాస్‌గారు వుండేవారు. తరువాత అంజయ్యగారు, ఇప్పుడు లక్ష్మీదేవి గారు చూస్తున్నారు. అందరూ ఒకేపాట పాడుతున్నారు. బర్మానుంచి, ఈస్టు పాకిస్తాన్ నుంచి వచ్చినవారందరికీ ఎంతవరకు ఎంప్లాయిమెంటు యిచ్చారు, వారంతా ఆనందముగా వున్నారా, స్పిన్నింగ్ మిల్స్‌లో పని యిచ్చామన్నారు. అది క్లోజ్ అయినది. దానివిషయములో లక్ష్మీదేవిగారు ఒక్క మాట కూడ చెప్పలేదు. ఈస్ట్ పాకిస్తాన్ నుంచి వచ్చిన వారికి యిక్కడ వుండడానికి యిష్టము లేదు. వారు ఎంత వరకు సంతోషముగా వున్నారు, ఇక్కడ నుంచి వెళ్ళిపోతామంటున్నారా అనేది చెప్పాలి.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూరు).— అధ్యక్ష, మన రాష్ట్రములో కోటి 22 లక్షల కార్మికుల సమస్యల గురించి ఈ డిమాండును మంత్రిగారు ప్రవేశపెడుతూ డబ్బును మాత్రము చాల తక్కువ కోరారు. వారు కోరిందే తక్కువా లేక కేటాయింపే ప్రభుత్వము ఆ విధంగా చేసినదో తెలియదు. 68,000 వ్యవసాయ కార్మికులు వున్నట్లు వారి నోటులో చూపించారు. వారి విషయములో ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకొన్నట్లు కన్పించదు. వారి వేతనాలకు సంబంధించి గత సంవత్సరం ఒక శాసనమును చేసి ఆ విధంగా యివ్వాలని ఆదేశించారు అప్పటి నిజానికి వారికి సరియైన సౌకర్యము కల్పించే ఉద్దేశ్యము ప్రభుత్వానికి వున్నట్లు తోచదు. ఈ కార్మికులు తమ కాలు చేయి ఆడినంతవరకు కూలిచేసుకొని బ్రతకగలరు. చేసుకోలేని పరిస్థితులలో వారిని భగవంతుడే రక్షించాలి. ఇతర కార్మికుల విషయంలో చూపించిన శ్రద్ధ వీరి విషయములో ప్రభుత్వం చూపించడము లేదు. ఇతర రంగాలలోని కార్మికులు సమ్మెలు చేసి ప్రభుత్వముపైన వత్తిడి తీసుకురాగలరు. కాని వ్యవసాయ కార్మికుల విషయములో శ్రద్ధ కన్పించడం లేదు. వ్యవసాయ కార్మికుడు తను పని చేస్తున్న రోజులలో కొంత మిగుల్చుకొనే పద్ధతిలో ప్రావిడెంట్ ఫండ్ ఏర్పాటును చేయాలి. కార్మికుడు కొంత, యజమాని కొంత యిస్తే పని చేయలేని పరిస్థితులలో ఈ మొత్తము పనికి వస్తుంది. ఆ రకమైన చర్య తీసుకోవాలి గ్రాట్యుయిటీ కూడ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రములో 70 శాతం కంటె ఎక్కువ వ్యవసాయము మీద ఆధారపడిన వ్యవసాయ కార్మికులకు గ్రాట్యుయిటీకూడ ఏర్పాటు చేయవలసిన అవసరము ఉంది. ఈ రెండు విషయాలను మంత్రిగారు ఒక ప్రకటన చేయాలని మనవిచేస్తున్నాను. వివాదాలు. 1113 వివాదాలకు 894 మాత్రమే పరిష్కరించబడినట్లు, 719 విఫలమైనట్లు ఈ నోట్‌లో కన్పరిచారు. రాష్ట్రములోనే కాకుండా మన శాసనసభలో కూడ మనలను కలవరపరుస్తున్న సమస్య ఒకటి మనముందు ఉంది. ఈనాడు పత్రిక సమ్మె విషయము. మేనేజిమెంటు లోపమా కార్మికుల లోపమా, శాసనసభ జరుగుతున్న ఈ పైము లో 100 మందికి తక్కువ ఉన్న ఈ సమస్యనే పరిష్కరించలేకపోతే పెద్ద సమస్యలను ఎట్లా పరిష్కరిస్తారు అనేది అర్థము కాకుండా ఉంది. మంత్రిగారు యిక్కడ ఉన్నారు. ముఖ్యమంత్రిగారు యిక్కడ ఉన్నారు. ఈ సమస్యను పరిష్కరించవలసిన బాధ్యత వారిపైన ఉంది. ప్రభుత్వము ఏదో ఉత్తరువులు యిచ్చి అధికారులు అమలుచేయాలని ఊరుకొనడము మంచిదికాదు. అభివృద్ధి చెందుతున్న పత్రిక. సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యను

పరిష్కరించి పత్రిక యధాతధముగా నడిచే ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను, నిరుద్యోగుల సంఖ్య చాల తక్కువ చూపించారు 7,33,000 మంది దరఖాస్తు ఉన్నట్లు చూపించారు. దరఖాస్తు పెట్టి రిజిష్టర్ చేయించుకున్నా లాభము లేకని చేయించుకోకుండా ఉన్నారేమో ! సులభోపాయము ఏమైనా వెతుకుతున్నారేమో మంత్రి గారు చెప్పాలి. గ్రామాలు, తాలూకా స్థాయిలో పరిశ్రమలను ఏర్పాటుచేసి వాటిల్లో వారిని చేర్పించడానికి ప్రయత్నము చేయాలి. కాబినెట్ దీనిని సమిష్టి బాధ్యతగా తీసుకుని నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నము చేయడం మంచిది. ఆర్ఫన్స్ వున్నారు. ఎమ్. ఎ. ప్యాస్ అయిన ఒక గ్రుడ్డివాడు అచ్చంపేటకు చెందిన వాడు ఉద్యోగం కోసం కలెక్టర్ చుట్టూ హైదరాబాదు చుట్టూ తిరుగుతున్నాడు. అంగవైకల్యం కల్గిన వారికి ఉద్యోగాలలో ప్రిఫరెన్స్ ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు వున్నాయి. కాని యం. ఎ సెకెండ్ క్లాస్‌లో పాస్ అయిన అతని ముఖాన్ని చూసేవారు లేరు అటువంటి వారిని చూడలేని ఈ ప్రభుత్వం గ్రుడ్డి ప్రభుత్వమా అని అడుగుతున్నాను. అంగ వైకల్యం గలవారికి, ఆర్ఫన్స్‌కు ఉద్యోగాలు ఇప్పించాలని కోరుతున్నాను.

రిహాబిలిటేషన్ సంబంధించి నోటులో ఏమి చెప్పలేదు కాని లక్ష చిల్లర కోరారు శ్రీలంక నుండి, బర్మానుండి, పాకిస్తాన్‌నుండి వచ్చిన వలసవేల కుటుంబాలవారికి రిహాబిలిటేట్ చేస్తున్నామని చెప్పారు. శ్రీశైలం వద్ద సీటిలో మునిగిపోయే గ్రామాల వారి విషయంమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం కాదని మనవిచేస్తున్నాను. అటువంటి వారికి ముందుగా పునరావాస సౌకర్యం కలుగ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీదవుంది. వేదవారికి కనీసం గుడిసెలు వేసుకోటానికి స్థలాలు ఏర్పాటు చేయాలి. ఈ శాఖను నిర్వహిస్తున్నవారు స్త్రీ మంత్రిగారు కాబట్టి పురుష మంత్రులు అసమర్థత ప్రకటించారు కనుక కనీసం స్త్రీ మంత్రిగారు అయినా వారికి పునరావాస సౌకర్యాలు కలుగచేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను 12-40 p.m

శ్రీ యం ఓంకార్ :-- అధ్యక్ష, ఇంతవరకూ 12 మంది సభ్యులు ఈ చర్చలో పాల్గొన్నారు. ఈ డిమాండుపై చర్చించేటప్పుడు కొట్టవచ్చినట్లు కన్పించిన సమస్య రాష్ట్రీ వ్యాప్తంగా కన్పిస్తున్న సమ్మెల వెల్లువ, ఎక్కడ చూసినా సమ్మెలు, హార్తాళ్ళు, నిరాహారదీక్షలు, యాస్బెస్టాస్‌లో 1500 మంది కార్మికులు నాలుగు నెలల నుండి సమ్మెలో వున్నారు జ్యూట్ మిల్లులో 6 వేలమంది కార్మికులు సమ్మెలో వున్నారు. మునిసిపల్ ఉద్యోగుల సమ్మె, వరంగల్లులో కరీం బీడి ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె, ఆర్. టి. సి. వారి సమ్మె, వర్క్ చార్జెడ్ వారి సమ్మె, సెంపౌరీ ఉద్యోగుల సమ్మె, జర్నలిస్టు, నాన్ జర్నలిస్టుల సమ్మె, జ్యూనియరు డాక్టర్ల సమ్మె ఇలా ఒక్క మాటలో చెప్పాలంటే విశ్వవ్యాప్తంగా, సర్వతోముఖ సమ్మెలు జరుగుతున్న పరిస్థితి కన్పిస్తుంది. దానికి కారణం ఏమిటి ? ఎవరు బాధ్యులు అని ప్రశ్నిస్తే పాలకవర్గం వారు చెప్పే సమాధానం ఎమర్జన్సి తీసివేయబడింది. అరాచకం ప్రబలింది అని. అది తప్పు, ప్రతిపక్ష యూనియన్స్, పాలకపక్ష యూనియన్స్ అని కాకుండా ఎ. పి. టి. యు. సి, ఐ. ఎన్. టి యు. సి. ఎ ఐ. టి. యు. సి. హిందూ మజ్దూర్ అంతా మొత్తం కార్మిక వర్గం అంతా సమ్మెలు చేస్తున్నారు. ఎమర్జన్సి వున్నప్పుడు కూడా లాకౌట్స్ వున్నాయి కాని అవి ఆనాడు పత్రికలలోకి రాలేదు. అందువల్ల

బయటకు రాలేదు. ఇప్పుడు తమ ఇబ్బందులను బయటకు చెప్పుకొనే అవకాశం కార్మికులకు వచ్చింది. ఆ ఇబ్బందులకు మూలకారణం ఏమిటో ప్రభుత్వం తెలుసుకోవాలి. వారి ఆర్థిక వ్యవస్థను మార్చకపోవడం వల్ల వారి ఇబ్బందులను తీర్చక పోవడం వల్ల వారి సమస్యలను మీరు పరిష్కరించక పోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోకపోతే ఇది ఎంతటి ఉద్ధృత రూపం దాలుస్తుందో లా అండ్ ఆర్డర్ పరిస్థితి ఎలా వుంటుందో కూడా ప్రభుత్వం విచారించాలి. ఎమర్జన్సి వున్నకాలంలో ప్రతిపక్షాల యూనియన్స్ ఫ్యాక్టరీలో లేకుండా చేయటానికి ప్రయత్నించారు కాని దాని ఫలితం విరుద్ధంగా వచ్చినది. హెచ్ యమ్. టి.లో యూనియన్ నాయకుడ్ని జైల్లో పెట్టారు. ఇ.సి.ఐ.ఎల్.కు సంబంధించిన యూనియన్ నాయకుడ్ని జైల్లో పెట్టారు ఈ రోజు ఎన్నికలు జరిగినప్పుడు ఆ జైలులో వున్న నాయకులనే తిరిగి ఎన్నుకున్నారు, ఆ కార్మిక సంఘాలను వారి సమస్యలను పరిష్కరించటానికి ప్రభుత్వం ఉపయోగించుకోకుండా వారిని ఆపటానికే ప్రయత్నిస్తున్నారు. లేబర్ డిపార్టుమెంటు వ్యవహారం చూస్తుంటే ఉర్దూలో ఒక సామెత గుర్తుకు వస్తున్నది.

اونٹ رے اونٹ تیری کونسی کل سیدھی -

ప్రభుత్వం యొక్క అన్ని అంగాలూ ఎంత అవసవ్యంగా వున్నాయో లేబర్ డిపార్టుమెంటు కూడా అంత అవసవ్యంగా వుంది, లేబర్ డిపార్టుమెంటు స్వభావం మేనేజిమెంటు వారికి అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగానూ వున్నదని చెప్పక తప్పదు. ఒక ఫ్యాక్టరీలో ఒక యూనియన్ వుండాలి అప్పుడే వారికి బేరమాడే శక్తి కలుగుతుంది అనే దానిని నేను బలపరుస్తాను. కాని లేబర్ డిపార్టుమెంటు అందుకు వ్యతిరేకంగా నడుస్తున్నది అధికారులకు, యజమానులకును అనుకూలంగా వున్న యూనియన్ గెలుస్తుందంటే ఎన్నికలు జరుపుతున్నారు. అధికారులకు, యజమానులకు వ్యతిరేకంగా వున్న యూనియన్ గెలుస్తుంటే అక్కడ ఎన్నికలు జరుపరు. ఐ డి.పి ఎల్‌లో 350 మంది సభ్యులుగా వున్న యూనియన్‌ను గుర్తించకుండా 400 మాత్రమే ప్రతినిధులుగా ఉన్న యూనియన్‌ను గుర్తిస్తారు. మోహన్ రెడ్డి, కల్కూర్‌లను నాయకులుగా చెలామణి అయ్యేట్లు చేశారు, తగాదాలు వచ్చినప్పుడు కార్మికులకు అనుకూలంగా పరిష్కరించకుండా లేబర్ డిపార్టుమెంటు రాజకీయగూర్పుల చదరంగంలో ఒక పావులా వ్యవహరిస్తున్నది.

బోనస్ కేంద్రప్రభుత్వ సమస్య. అయినా రాష్ట్రప్రభుత్వం కేంద్రంపైన వత్తిడి తీసుకురావాలి. కాని లేబర్ డిపార్టుమెంటు పెట్టుబడిదారుల వైపు మాట్లాడుతున్నది. పులి తోలు కప్పుకున్న మేకగా వ్యవహరిస్తున్నది, యజమానులు మేక తోలు కప్పుకున్న పులులు. వారిపై డిపార్టుమెంటువారు ఏమీమాట్లాడలేరు, ఎవార్డ్, ఎడ్జుడికేషన్ పీటిని వేటిని అమలు జరపలేక పోతున్నారు. నెల్లూరు కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులో 52 మందిని రెండు సంవత్సరాల క్రిందట తీసివేస్తే ఈ నాటివరకూ తీసుకోవలసిందని చెప్పలేకపోయింది. ఈనాడు పత్రికలో సమ్మె చేస్తూ అపెండ్లి వరకు వచ్చినా ఏమీ చర్య తీసుకోలేకపోతున్నారు. యాస్బెస్టాస్‌లో నాలుగు నెలల నుండి సమ్మె జరుగుతుంటే, వరంగల్లులో కరీంబీడి కార్మికులు సమ్మె చేస్తుంటే పట్టించుకునే వాళ్ళులేరు.

శ్రీ టి. అంజయ్య :—బెంగాల్‌లో ఎన్ని స్ట్రయిక్కు జరుగుతున్నాయో మూడండి.

శ్రీ యం. ఓంకార్ :—బెంగాల్‌లో కాంగ్రెసు ప్రభుత్వం నిన్నటిదాకా వుంది. యింకా రెండు రోజుల తరువాత అగుపడుతుంది. మీరు బెంగాలు మాదిరిగా చేస్తే కళ్ళకు అద్దుకుంటాం.

శ్రీ టి. అంజయ్య :— సీక్రెటు బాలెటు గురించి వారు చెప్పారు, దేశములో ఎక్కడా సీక్రెట్ బాలెటు లేదు, మేము చేస్తున్నాం, ఐ డి పి ఎల్ లో చేస్తున్నాం, బెంగాల్‌లో కూడ ఒప్పుకోలేదు, మేము అన్ని చోట్ల చేస్తున్నాం.

శ్రీ యం. ఓంకార్ :— మీ గ్రూపు తగాదాలతో మాకు సంబంధం లేదు,

శ్రీ టి. అంజయ్య :— అన్ని చోట్ల సీక్రెటు బాలెటు పెడుతున్నాం.

శ్రీ యం. ఓంకార్ :— టుబాకో కంపెనీలో వేల మంది కార్మికులను గత సంవత్సరం తొలగించారు, యిప్పటివరకు దిక్కు లేదు, విశాఖపట్నం షిప్‌యార్డులో వున్నటువంటి సౌకర్యాలను తీసివేశారు, సి పి యం, నాయకులు వండూరి ప్రసాదరావు గారు మంత్రిగారికి విన్నవం దాఖలు చేసుకున్నారు, రాజమండ్రి పేపరు మిల్లులో జరిగిన ఒప్పందాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారు, కాని అమలు జరప లేదు, అదే మిల్లులోని-సా-మిల్లులో ఎ షిఫ్ట్ లో 16-6-77 నాడు లాకౌటు ప్రకటించారు, యింతవరకు తీయలేదు. యిలా చెప్పాలంటే చాలా లిస్టు వుంది, అసలు యిండస్ట్రియల్ డిస్ప్యూట్సు యాక్టే చాలా లోపభూయిష్టంగా వుంది, కార్మికుల క్షేమం యొక్క అంశాలు చాలా తక్కువ వున్నవి, కండ్లకు తుడుపు చట్టంగా వుంది. హెచ్ యం టి లో 1973 లో యిద్దరిని తీసివేస్తే యీ రోజవరకు ప్రభుత్వం లేబరు కోర్టుకు పంపకుండా త్రొక్కిపెడుతున్నది, ప్రభుత్వ రెఫరెన్సు లేకుండా కోర్టుకు పోవడానికి లేదు, లేబరు డిపార్టుమెంటువారు ప్రభుత్వానికి పంపడానికే లేటు చేస్తారంటే దీనిలో మరి త ఆలస్యం అవుతున్నది, అందుకని నా సూచన ఏమంటే, విక్టిమైజ్ అయిన వర్కరు నేరుగా కోర్టుగా వెళ్ళే అధికారం వుండాలి. యీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేయవలసిన బాధ్యత వున్నప్పటికి ఆంతవరకు అగవలసిన పని లేదు, రాష్ట్ర ప్రభుత్వమే ఆ పని చేయవచ్చు, ప్రతి కేసును ఎడ్జ్యుడికేషనుకు పంపే ఏర్పాటు చేయాలి, ఎందుకు లేబరు కోర్టులో కాలయాపన జరుగుతుంది ? పని భారం పెరిగింది, వాటి సంఖ్య పెంచాలి.

శ్రీ టి. అంజయ్య :— ఎవరు ఆ కార్మికులు, పేర్లు చెప్పండి.

శ్రీ యం. ఓంకార్ :— వ్రాతపూర్వకంగా యిస్తాను.

శ్రీ టి. అంజయ్య :— రెఫరెన్సు కొరకు ఆపడం లేదు అమెండు చేస్తున్నాం, కావాలంటే కోర్టుకు వెళ్ళవచ్చు.

శ్రీ యం. ఓంకార్ :—లేబరు అధికారులు తాము యిచ్చిన నిర్ణయాలను అమలు జరిపే అధికారము వుండాలి, కేవలం ఎవార్డు పాను చేస్తే లాభం లేదు, ఏ వర్కరు

అయినా టర్మినేటు అయిన పక్షములో కోర్టుకు వెళ్ళి 6 నెలల్లో కేసు పరిష్కారం అయ్యే విధంగా మార్పులు రావాలి, కేసు అపరిష్కృతంగా వుండడానికి వీలు లేదు, అంతకంటే ఎక్కువ అయితే పూర్తి. రిలీఫ్ ఆర్థిక సహాయం చేసే ఏర్పాటు జరగాలి అప్రెంటీసెస్ విషయం ఇూ మధ్యన సభ దృష్టికి వచ్చింది, ఎ.పి ఎస్. ఆర్.టి.సి. వారు తమ వద్ద వున్న అప్రెంటీసెస్‌ను వదిలిపెట్టి బయటివారిని తీసుకుంటున్నారు, ఎక్కడివారిని అక్కడ అబ్జర్వ్ చేసుకునేట్లు చూడాలి, ఎంప్లాయి మెంటు ఎక్స్‌చేంజిలో మంత్రిగారి లెక్క ప్రకారమే ప్రతి సంవత్సరము హనుమంతుడి తోక లాగా పెరిగిపోతున్నది. పది, 15 ఏండ్ల నుండి వయస్సు దాటినవారు వున్నారు, ఎన్.ఎం ఆర్. సిస్టం, వర్క్ చార్జెడ్ సిస్టం, కాంట్రాక్టు లేబరు సిస్టం రద్దు కావాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను, పోయినసారి సెషన్‌లో కార్మిక శాఖా మంత్రిగారు 15 రోజులలో డిసిషన్ ప్రకటిస్తామని చెప్పారు, యింతవరకు లేబరు అడ్వయిజరీ బోర్డు నిర్ణయాలు ప్రకటించలేదు, పోతే ఇ.టి.యు. ఒక బలమైనటు వంటి కార్మిక సంస్థ, దానికి, మినిమం వేజెసు కమిటీలో, వేజ్ బోర్డులో, ఎవాల్యూయేషను అండ్ యింప్లిమెంటేషను కమిటీలో ప్రాతినిధ్యం లేకుండా వుంటున్నది. దానిని ఎలిమినేట్ చేసే పద్ధతి చేయకూడదు, డిస్క్రిమినేషను వుండకూడదు, ఇక కనీస వేతనాల చట్టాన్ని అమలుజరిపే బాధ్యత లేబరు డిపార్టుమెంటు వహించవలసిన అవసరముంది. దానికి కావలసిన యంత్రాంగాన్ని నిర్మాణం చేయ వలసిన అవసరం వుంది. పనులు లేని రోజుల్లో నెలకు వంద రూపాయల జీవన భృతి యిచ్చేట్లు పశ్చిమ బెంగాలులో చాలా కాలము నుండి అమలులో వుంది. ఆ పద్ధతి యిక్కడ పెట్టాలి, కార్మికులు తమ యీ సమస్యల గురించి అడుగుతున్నారంటే వారికి ఏదో మిమ్మలను భిక్షం పెట్టుమని రావడంలేదు, మీ దయాదాక్షిణ్యాల కొరకు రావడంలేదు. కష్టానికి తగ్గ ఫలితం రావాలనుకుంటున్నారు, పెట్టుబడిదారులు చాలా చిన్న చూపు చూస్తున్నారు, వారికి ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వం కూడా సవతి తల్లి ప్రేమను వలకబోస్తున్నది కార్మికులు యీ రోజు రూపాయ రెండు రూపాయల జీతం కొరకు రావడంలేదు, రాజ్యాధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని పోరాడు తున్నారు, అది మరిచిపోకండి. రానున్న రోజులలో అధికారములోకి రాబోయే కార్మిక వర్గముకు, యీ ఆస్తులు, భూములు, సంపద చెంది వున్నవి, వారి ఆస్తులు వారికి యివ్వడానికి మీ తాతగారి ముల్లె పోయినట్లు ఆపద ఎందుకు ? ఇప్పటికైనా లేబరు డిపార్టుమెంటులో సంపూర్ణ మార్పును తీసుకురావాలి. పెట్టుబడిదారీ వర్గాల దోపిడిని అరికట్టడానికి పూనుకోవాలి, పెద్దపులి తోలు తొడుకున్న మేకలాగ వుంది యీ డిపార్టుమెంటు. ఈ స్థితి పోవాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం యొక్క మూల పాలసీ నిర్ణయించే కార్మిక వర్గము ఎడల యీ ప్రభుత్వం పైఖరి ఏమిటీ అనే దాని మీద ఆధారపడి వుంది, అదే దానికి గీటురాయి.

శ్రీ టి. అంజయ్య :—అధ్యక్ష, కేవలం లేబరు డిమాండే కాదు, ఎంప్లాయి మెంటు ట్రెయినింగు యివి అన్నీ కలసి వున్నవి, చాలా మంది సభ్యులు చెప్పారు, మూడు కోట్ల 81 లక్షలు బడ్జెటు చాలదని. అన్ని కార్యక్రమాలు అమలు జరుగా లంటే సాధ్యం కాదని చెప్పారు, ప్రాపర్ మిషనరీ లేదన్నారు, చాలా రోజుల నుండి మిషనరీ లేని విషయం వాస్తవం. దాని గురించి ప్రయత్నాలు చేస్తున్నాం. అవసరా-

జరిపే మిషనరీ, లేబరు డిపార్టుమెంటులో గాని మిగతా డిపార్టుమెంట్సులో గాని పెట్టడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం, దేనివల్ల స్ట్రయిక్సు వస్తున్నాయి ? కారణాలు ఏమిటీ . వేజెస్ గురించి స్ట్రయిక్సు వస్తున్నాయి, వేతనాలు పెంచాలి, ఎక్కడైతే ప్రభుత్వ వేజెస్ పెంచిందో అక్కడ స్ట్రయిక్సు చాలా తక్కువగా వున్నవి, ఎక్కడైతే యజమానులు, యూనియన్ వారు కూర్చుని అగ్రిమెంట్సు చేసుకుంటున్నారో అక్కడ స్ట్రయిక్సు ఎక్కువగా వున్నవి. ఒక అగ్రిమెంటు మూడు సంవత్సరాల గురించి చేసుకుంటారు, అప్పుడు ఒక లీడరు వుంటాడు, తర్వాత యింకొక లీడరు వస్తాడు. యింకొక డిమాండు పెడుతాడు. ఎలక్షనలో గెలువాలి కదా. మేము బాగా చేస్తాం, యిదివరకు చేసినవాడు ద్రోహం చేశాడు అని చెబుతాడు, యిట్లా జరుగుతుంది. ఏస్‌బెస్టాస్ సంగతి ఏమిటీ ? ఈనాడు లో వేజెస్ గురించి స్ట్రయిక్ చేస్తే అభినందిస్తాను, వేజెస్ గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడితే 25 పర్సంటు ఒప్పుకున్నారు, ఇంకా ఫుల్ పర్సంట్ యిప్పించాలని లేబరు కమిషనరు, మిగతావారిని పిలిపించి మాట్లాడుతున్నాము, యీ లోపల వారంతట వారే 25 పర్సంటుకు ఒప్పుకున్నారు విక్టిమైజేషన చేయకుండా ప్రభుత్వం నుండి హామీ తీసుకున్నారట. అదేమిటో తెలియదు, ఆప్పుడు కూడ మేనేజ్‌మెంటును పిలిపించి మాట్లాడాను, యిది న్యాయం కాదు, సస్పెన్షన్ ఎబెయన్స్‌లో పెట్టుమన్నాం. వారు స్ట్రయిక్ చేశారు. వీరు లాకౌటు చేశారు, లాకౌటును ప్రొహిబిట్ చేశాము. దానితో వారు లాకౌటును ఎత్తివేశారు, వర్కర్సు రెజ్యూం కావటంలేదు. మేనేజ్‌మెంట్సు వర్కర్సును విక్టిమైజు చేస్తున్నారని అన్నారు. వాటికి రూల్సు అండ్ రెగ్యులేషన్సు ఉన్నాయి, వాటిలో కూడా మార్పులు తీసుకొని వచ్చాము. 45 రోజుల కన్నా ఎక్కువ సస్పెన్సన్‌లో ఉంచడానికి వీలులేదు. ఎక్సీడ్ అయితే ఫుల్ బేసిక్ ఇవ్వాలని మార్పులు తీసుకొని వచ్చాము ఇటువంటి సందర్భంలో క్రేడ్ యూనియన్ నాయకులకు ఏమంత అన్యాయం అయిందో తెలియదు మన రాష్ట్రంలో ఏ క్రేడ్ యూనియన్ నాయకుడిని ప్రొసిక్యూట్ చేయలేదు. దీనిని నేను గర్వంగా చెబుతున్నాను. ఇప్పుడు ఇతర రాష్ట్రాల లోని సంఘటనలు చూస్తున్నాము. ఓంకార్ గారు ఒకసారి లాకౌట్ అంటాడు, ఒకసారి సమ్మె అంటాడు, ఒకసారి లేఆఫ్ అంటాడు—వారు ఏదైనా అనవచ్చు. ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం సిమెంటు వేజ్ బోర్డు రాదని చెబుతున్నది. సిమెంటు ఫ్యాక్టరీలో 31 డిశంబరు లోపల చేసుకున్నటువంటి అగ్రిమెంటు అయిపోతున్నది. ఆక్కడున్నటువంటి నాయకుడు ఇదివరకు అందరికీ హామీలు ఇచ్చాడు. ప్రభుత్వాలు మారతాయని, ఆ మంత్రి వస్తాడు, ఈ మంత్రి వస్తాడని చెబుతున్నాడు.

శ్రీ ఎమ్. ఓంకార్ :—ఆ నాయకుల పేర్లు కూడా చెప్పండి.

శ్రీ టి. అంజయ్య :—మీరు అందరికీ పకాలతా ఇస్తారుకదా. విషయం మీకు తెలుసు. హెచ్.ఎమ్ టిలో వారు ఓడిపోయారు. మేము గెలిచాము అంటున్నాడు. ఒకదిక్కు వారిని సపోర్టు చేస్తున్నారు, ఒకదిక్కు వారిని విందిస్తున్నారు గౌరవసభ్యుడు. ఇప్పుడు అస్బెస్టాస్‌లో లాక్ అవుటు ప్రకటిస్తే మేము ప్రొహిబిటు చేసాము. లాక్

అవుటు తీసివేశారు కాని వర్కర్సు పోవడంలేదు. ప్రొడ్యూసే లేచి మాకు ఆ మంత్రి వస్తున్నాడు, ఈ మంత్రి వస్తున్నారు, ఈ ప్రభుత్వం పోతుంది, ఆ ప్రభుత్వము వస్తుంది అంటే దానికి మేము ఏమి చెప్పాలి? స్ట్రయికు అవటానికి కారణాలు ఏమిటి? అధ్యక్ష. కావాలి అంటే ఒక హౌస్ కమిటీ వేయండి. నేను దానికి సిద్ధంగా ఉన్నాను. అసలు దేని గురించి స్ట్రయిక్ అయింది 10 కోట్ల రూపాయల స్టాకు ఉన్నప్పుడు స్ట్రయిక్ చేస్తున్నారు. 10 కోట్ల రూపాయల స్టాకు ఉన్నప్పుడు సిమెంటు ఫ్యాక్టరీలో స్ట్రయిక్ పెట్టారు కొంతమంది నాయకులు ఎప్పుడు అయితే రామెటీరియర్ ఉండదో ఎప్పుడయితే స్టాకు ఉంటుందో అప్పుడు నెమ్మదిగా స్ట్రయిక్ లేవదీయటకు ప్రయత్నిస్తారు. స్ట్రయిక్ చేయటకు ఏదైనా రీజన్సు ఉండాలి పెక్స్‌పైల్ మిలులలో కాని, సిమెంటు ఫ్యాక్టరీలో కాని, ఆస్బెస్టాస్‌లో కాని జూటు మిల్సులో కాని, షుగర్ ఇండస్ట్రీస్‌లో కాని వేజెస్ పెంచాలనే మేము నిర్ణయం తీసుకున్నాము దానికి మేము తప్పకుండా ఒక కమిటి వేస్తాము. దానిలో ప్రతినిధులు ఉంటారు, కార్మికులు ఉంటారు, యజమానులు ఉంటారు, ఇండిపెండెంటను మెంబర్సు ఉంటారు, ఇండస్ట్రీయలిస్టులు ఉంటారు, ఎకానమిస్టు ఉంటారు. వాళ్లందరూ కూర్చొని వేజస్‌లో ఒక నిర్ణయం తీసుకుంటారు. ఇప్పుడు 300 మందిని వారు తీసివేశారు. ఆ 300 మందిని తీసుకోమని చెప్పాము, వారు ఒప్పుకున్నారు. అదిగాక 5000 రూలు అడ్వాన్సు ఇమ్మని అంటే అదీ ఒప్పుకున్నారు. బోర్డు ఆఫ్ ఎంక్వయిరీ వెడుతామ అంటే అది ఒప్పుకున్నారు. ఇంకా ఏమి చేయాలి చెప్పండి. ఈ మంత్రి లేబరు మంత్రిగా ఉన్నాడు. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, ఈ ముఖ్యమంత్రి పోయి ఇంకొక ముఖ్యమంత్రి రావాలి అంటారు. ఇటువంటి సమస్యలు ఉన్నాయి ఎక్కడైనా స్ట్రయికు అయితే దానికి తప్పకుండా మీరు హౌసు కమిటీ వెయండి. అధ్యక్ష, నేను ఒప్పుకుంటాను. ఎంక్వయిరీ కమిటీ వేయండి. దానికి కారణాలు ఏమిటో చెప్పండి, చెబితే విచారించటానికి సిద్ధంగా ఉన్నాను. సెంట్రల్ లేబరు మినిస్టరు ఇక్కడకు వస్తే మాట్లాడాను. సిమెంట్ వేజ్ బోర్డుకు మీరు ఒప్పుకొండి. మేము కూడా సహకారం చేస్తాము అంటే వారు ఆస్బెస్టాస్ సిమెంటు ఫాక్టరీకి వేజ్ బోర్డు రాదు అని చెప్పారు. అక్కడ స్ట్రయికు నడుస్తున్నది. ఒకసారి కాంగ్రెస్ ప్రెసిడెంటు పేరు చెప్పి, తరువాత ఇంకొకరి పేరు చెప్పి స్ట్రయికులు నడిపితే దానికి మేము బాధ్యులం కాము. పొలిటికల్‌గా తీసుకొనివచ్చి మాట్లాడితే ఏమీ చేయాలి అధ్యక్ష, ఆంధ్ర ప్రదేశ్ లేబరు మినిస్టరుకు ఉన్న అధికారాలు ఏమిటో? సెంట్రల్ లేబరు మినిస్టరు అధికారాలు ఎమిటో? ఎమైనా మేము ట్రిబ్యునల్సుకు రిఫర్ చేయాలి. వారు ఇంప్లిమెంటు చేయక పోతే ప్రొసిక్యూట్ చేయాలి. బోనస్ కాని వేజస్ కాని ఇవ్వకపోయినా వారిని ప్రొసికూట్ చేయాలి. ఈ అధికారాలు మాకు ఉన్నాయి. వారు తక్కువ వేతనం ఇస్తే ఎక్కువ ఇప్పించే అధికారం మాకు ఉంది. వారు లాక్ అవుటు చేస్తే ప్రొహిబిట్ చేశాము. స్ట్రయికును ప్రొహిబిట్ చేశాము. తరువాత వారిని ప్రొసికూట్ చేయాలి. ప్రొసికూట్‌చేస్తే కాంగ్రెస్ గవర్నమెంటు మమ్ములను ప్రొసికూట్‌చేస్తున్నది, మళ్ళి జైళ్లలో వెడుతున్నారు అని ప్రచారం చేస్తారు. ఈ సమస్య

లన్నీ మాకు తెలుసు. తరువాత ఆంధ్ర ఫౌండ్రీ గురించి చెప్పారు. ఆ మేనేజ్ మెంటు మంచిదని మేము ఎప్పుడైనా సానుభూతి చెప్పామా? మేము చైర్మన్‌ను కూడా ప్రాసిక్యూట్ చేశాము. ఇప్పుడు వనస్పతి ఇండస్ట్రీని తీసుకోవాలని ముఖ్య మంత్రిగారు ఎంతో ప్రయత్నం చేసినా సెంట్రల్ గవర్నమెంటునుంచి క్లియరెన్సు రాలేదు. ఇప్పుడు ఈ ఇండస్ట్రీని తీసుకోవాలి అంటే అది ఏమైనా లా అండ్ ఆర్డరా? కేంద్రప్రభుత్వంవారి అనుమతి ఇచ్చినప్పుడు మేము టేకోవర్ చేసుకోవచ్చు. వనస్పతి ఫ్యాక్టరీ గురించి ఎంతోమంది ఎన్నో విషయాలు చెప్పారు ఈ ప్రభుత్వం తీసుకోవడం లేదని ఎంతోమంది చెబుతున్నారు. ఇది సిక్ ఇండస్ట్రీ కాదు కదా, ఎలక్ట్రిసిటి కొంగతనం చేస్తే ఫైన్ వేయండి కాని టేకోవర్ ఎలాగ చేస్తారని మాకు లెటర్సు వస్తున్నాయి,

శ్రీ వంకా సత్యనారాయణ :—దానిని బిర్లావారు కొన్నారండి.

శ్రీ టి. అంజయ్య —కేరళలో బిర్లాలు ఉన్నారు వెస్ట్ బెంగాల్‌లోనూ ఉన్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్ష, పాయింటు ఆఫ్ ఆర్డరు. ఇప్పుడు స్టేట్ లేబరు డిపార్టుమెంటు, లేబరు ప్రాబ్లమ్స్ మినిస్టర్ద్వారా లేబరు మినిస్టరుగారి దృష్టికి కొన్ని సంఘటనలు తీసుకొని వస్తే కేరళ గురించి నన్ను ఉదహరించి, వెస్ట్ బెంగాలును గురించి ఓంకార్‌ను ఉదహరించి చెబితే ఎలాగ? మన గొప్ప ఏమిటో చెప్పండి.

శ్రీ జె. వెంగళ రావు :—కంపేరటివ్ స్టడీ చెప్పారు.

శ్రీ వంకా సత్యనారాయణ :—చాలా మిస్ కోటు చేస్తున్నారు.

శ్రీ టి. అంజయ్య :— ఇలాగ కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఇప్పుడు సీక్రెటు బ్యాలెట్ గురించి శ్రీ ఓంకార్‌గారు చెప్పారు. దేశంలో ఎక్కడా సీక్రెటు లేదు, అటువంటిది మేము పెట్టాము. ఐ.డి.పి. ఎల్‌లో పెట్టడం లేదు అన్నారు. కాంగ్రెస్ గాని సిపిఎమ్ కాని సి.పి.ఐ కాని — ఏ యూనియన్ను ఉన్నా మేము ఎన్నడూ అడ్డం రాము, లీడర్‌షిప్ ఉంటుందా, పోతుందా అని మాకు లేదు, ఇండస్ట్రియల్ పీస్ ఉండాలని మేము ఎంతో ప్రయత్నం చేస్తున్నాము శ్రీ కోటయ్యగారు ఒక విషయం చెప్పారు, యూనియన్స్‌లో ప్రపోర్షనల్ రిప్రజంటేషను పద్ధతి అమలు జరిపితే బాగుంటుంది, ఒన్ యూనియన్ ఫర్ ఒన్ ఇండస్ట్రీ సిస్టమును అమలు జరిపితే బాగుంటుందని అన్నారు, అది బాగానే ఉంటుంది. కాని ఆక్కడున్నవారు ఒప్పుకోవడం లేదు, అటువంటప్పుడు ఏమి చేయగలము? ఓడిపోయిన వారి డిమాండ్సు గురించి నెగ్గినవారు పట్టించుకోవడం లేదు.

శ్రీ ఎమ్. ఓంకార్ :— శ్రీ కోటయ్యగారు చెప్పిన ప్రకారంగా ప్రపోర్షనల్ రిప్రజెంటేషను పద్ధతిని ప్రవేశపెడితే బాగానే ఉంటుంది కదా.

శ్రీ టి. అంజయ్య :—ఇక్కడ ఎవరూ ఒప్పుకోవడం లేదు, వన్ యూనియన్ ఫర్ వన్ ఇండస్ట్రీ ఉంటే బాగానే ఉంటుంది. అంటులో 51—49% ఉన్నా లేక 60 - 40% ఉన్నా ఈ యూనియన్ లీడర్సు పోవాలని యజమానులతో కలసి లాకౌటు ఆన్నీ చేయించుకొంటున్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీ బాయి :—అటువంటప్పుడు ఏమి యాక్షను తీసుకుంటున్నారు?

శ్రీ టి. అంజయ్య :—ఇది ఏమైనా పోలీసు డిపార్టుమెంటా? ఏమి యాక్షను తీసుకోవాలి ? యాక్షను తీసుకుంటే మళ్ళీ ఎమర్జన్సీ డిక్లేరుచేశారు అంటారు.

Suspension is not a punishment వర్కర్సు మీద యాక్షను తీసుకోవాలి అంటే కష్టం అవుతుంది,ఎంప్లాయిమెంటు డిపార్టుమెంటు బ్రహ్మరాక్షసిలాగ ఉంది. మేము ఎంతచేసినా ఇక్కడున్న గౌరవసభ్యులు ఏదో ఒకటి చెబుతున్నారు. ఎంప్లాయిమెంటు కమిటీలో ఎం.ఎల్.ఏ.లు మొదలైనవారు మెంబర్సుగా ఉన్నారు. దీనికి కలెక్టరు చైర్మనుగా ఉన్నారు.

మీరు బాగానే ఇక్కడ పనిచేశారు అన్నారు. 50 వేలు, 60 వేల మందికి ఎంప్లాయిమెంటు కల్పించాము, పొద్దుందాకా మాకు లెటర్సు వస్తాయి మీరు ఉద్యోగం ఇవ్వకపోతే సూసయిడ్ చేసుకుంటామని, పార్టిసిపేషన్ ఇన్ ది మేనేజిమెంటుగురించి కేంద్ర ప్రభుత్వంవారు కొన్ని మార్పులు తీసుకువస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వానికి ఇంకా కొన్ని ఎమెండుమెంట్సు తీసుకురావాలని ఉంది. లేబరు డిపార్టుమెంటు కన్సీలియేషన్, ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ అనేది లేబర్ డిపార్టుమెంటుకు కాకుండానే వెళ్ళేందుకు వాళ్లు కోర్టుకు పోవాలనికూడా ఉంటుంది ఎందుకంటే 6 నెలలలో 7 నెల పడుతుంది కన్సీలియేషన్, తరువాత ఇండస్ట్రియల్ ట్రిబ్యూన్‌కు పోవాలంటే ఒక సంవత్సరం పడుతుంది. అందువల్ల డైరెక్టుగా లేబర్ కోర్టుకు రిఫర్ చేయాలనికూడా ఒక విచారణ చేస్తున్నాము. లేబరు వెల్ఫేర్ ఆఫీసరుగురించి చెప్పారు. ఇప్పుడు ఉన్న లేబరు ఆఫీసరు కేవలం మేనేజిమెంటు దగ్గిర జీతాలు తీసుకుంటున్నారు. అందుచేత మేనేజిమెంటు చెప్పినట్లు నడుస్తున్నారు. అందులోకూడా కొంత ఎమెండుమెంటు తీసుకురావడానికి ఆలోచిస్తున్నాము. ఆ లేబరు ఆఫీసరు లేబరుగురించి పనిచేయాలని కూడా ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాము. సేఫ్టీ ఆఫీసర్లను అన్ని ఫ్యాక్టరీలలో పెట్టాలని చెప్పారు. ఇండస్ట్రియల్ హౌసింగు చాలా ముఖ్యమైన విషయం. చాలామంది కార్మికులుకూడా హౌసింగు స్కీము రావాలంటున్నారు. దానిగురించికూడా మేనేజిమెంటుతో మాట్లాడుతున్నాము. కార్పొరేషనుగురించి చెప్పారు. ఆ విషయాన్నికూడా ఆలోచిస్తున్నాము. హమ్మాల్సు ఏక్టు కేవలం విజయవాడ, హైదరాబాదు, ఆదోనిలలోనే అమలు తేవాలని ఆలోచన చేస్తున్నాము. దాని ఆపరేషను ఏరియా పెట్టాలనికూడా ప్రయత్నం చేస్తున్నాం. మెడికలు లోపల ట్రేడ్‌యూనియన్ రైట్సు ఇవ్వడానికి ఆరోగ్య మంత్రిగారితో మాట్లాడారు, వాళ్ళ ట్రేడ్‌యూనియను రైట్సు ఎలా రెస్ట్రోరు కావాలని. ఎందుకంటే సుప్రీం కోర్టునుంచి జడ్జిమెంటు వచ్చింది. దానిలో వాళ్లకు ట్రేడ్‌యూనియను రైట్సు లేకుండా ఉన్నది. కాని కేంద్ర ప్రభుత్వం శ్రీబరు కమిషను ఒకదానిని తీసుకువస్తున్నారు మెడికలు వాళ్ళకు ట్రేడ్‌యూనియను రైట్సు ఇవ్వాలని కూడా ప్రయత్నిస్తున్నాము. స్టే అవుట్‌లు, రిట్రెంచ్‌మెంటులు గురించి ఒక లేబరు ట్రబులు ఉంటే నేను కంట్రోలు చేస్తానని హవుస్‌కు హామీ ఇస్తున్నాను. వీదన్నా లేబరు ట్రబులు ఉంటే మేనేజిమెంటు లేఆఫ్ చేసినట్లయితే లాకౌటు చేస్తే ప్రొహిబిట్

చేస్తాము. కాని రామెటీరియలునుబట్టి, అక్కడి పరిస్థితులనుబట్టి లేక మేనేజిమెంట్ పిల్ఫిరేజ్ చేసి కొన్ని లక్షల రూపాయలు మించినట్లయితే దానికి కొన్ని బాధలు ఉన్నాయి. వ్యవసాయ లేబరుకు అన్యాయం జరుగకుండా ఎన్నో చర్యలు తీసుకుంటున్నాము. జిల్లా జిల్లాకు కమిటీలు పెట్టాము. బాండెడ్ లేబరుగురించి ఏదన్నా సమాచారం వస్తే తక్షణం ఏక్షన్ తీసుకుంటున్నాము. ఈ ప్రభుత్వం తప్పకుండా లేబరుగురించి వాళ్లకు అన్యాయంకాకుండా, వాళ్లకు ఏ విధమైన సహాయమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నది వ్యవసాయ లేబరుకు గ్రాట్యుటిగురించి చెప్పారు. అదికూడా ఆలోచిస్తున్నాము హైదరాబాదు సిటీలో ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో స్త్రీలకు ఒక ప్రత్యేక సెల్ పెట్టాము. షెడ్యూల్డ్‌కేస్టు, షెడ్యూల్డ్ ట్రయిబ్స్ కూడా ఒక సపరేట్ సెల్ పెట్టాము. స్త్రీల సెల్‌లో లేడి ఆఫిసర్లనే పెట్టాము. దానికి ఎంప్లాయిమెంటు ఆఫీసులో ఒక రూము ఎలాట్ చేశాము.

శ్రీ సిహెచ్. కాశయ్య :—అంతర్గాం మిల్లు లేబర్ మంత్రిగారు పెళ్ళి చూసివస్తే బాగుంటుంది.

శ్రీ టి. అంజయ్య :—కాశయ్యగారు వాళ్లు బిచ్చమెత్తుకుంటున్నారని చెప్పారు. ఉద్యోగులకు 50 లక్షల రూ.లు జీతాలు ఇంతవరకు ఇచ్చారు. ఇంకా కూడా జీతాలు ఇచ్చి ఎవరిని కూడా రిట్రెంచ్ కాకుండా ఉద్యోగంనుంచి తీయకుండా ప్రయత్నం చేస్తున్నాము. తప్పకుండా ఈ ఫ్యాక్టరీ తీసుకోవాలని కేంద్ర రిహేబిలిటేషన్ మంత్రి గారితో మాట్లాడుతున్నాము, కేబినెట్‌లో కూడా ఈ విషయాలు వచ్చాయి. ఈ ఫ్యాక్టరీ తప్పకుండా రివోపెన్ చేసి అందరికి ఉద్యోగాలు ఇచ్చే అభిప్రాయం ఉంది.

శ్రీమతి ఎమ్. లక్ష్మీదేవి:— అధ్యక్షా ఈ రోజు డిమాండ్సుపైన 13 మంది మాట్లాడారు. ముగ్గురు మాత్రం పునరావాసం గురించి సూచించారు. ప్రధమంగా నేను ఈ శాఖ తీసుకోగానే అంతర్గాం వెళ్లడం జరిగింది, అధికారులను, జిల్లా కలెక్టరును ఆహ్వానించి వారికి ఉన్న సాధకబాధకాలు ఏమిటి, ఎందువల్ల మిల్లు మూసివేశారు అనేది అమూలాగ్రంగా స్టడీ చేయడం జరిగింది. ఒక సంవత్సరం దానిని స్టాపుచేయడం జరిగింది. నష్టం వచ్చినందువల్ల స్టాపు చేశారు. ఇప్పుడు దానిని పర్చియేటు వాళ్లకు ఇచ్చి, ఏక్టివైట్ చేసి వారికి లేబర్ దొరికే అవకాశం కల్పించాలనే ఉద్యేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వారికి అంతవరకు ఒక సంవత్సరం వేతనాలు మే వరకు ఇవ్వడం జరిగింది వాళ్లకు ఎట్టి పరిస్థితిలో భిక్ష పాత్ర తీసుకుని వెళ్ల వలసిన పరిస్థితి కలగనీయము. తప్పనిసరిగా వాళ్లకు అన్ని అవకాశాలు ఏర్పాటు చేయడానికే ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, ఊరికే కూర్చున్న వారికి కూడా వేతనాలు ఇవ్వడం జరిగింది. ఈశ్వరీబాయిగారు బర్మా, శ్రీలంక నుంచి వచ్చిన వారికే కాకుండా తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన వారికి ఏమి చేశారు అని అడిగారు. 1918 కుటుంబాలు వచ్చాయి. వారందరికి ఆదిలాబాదు జిల్లాలోను కాగజ్‌నగర్‌లోను ఏర్పాటు చేశాము. వారు రాగానే ట్రాన్సిట్ కేంపు పెట్టాము వారికి కావలసిన ఏర్పాట్లు చేసిన తరువాత సెటిల్ చేస్తున్నాము. వారికి కావలసిన ఇళ్లు కేటాయించి, లాండ్సు కూడా ఇస్తున్నాము. అక్కడ రెండు డామ్సు కూడా కడుతున్నాము. వారు వ్యవసాయం మీద శ్రద్ధ ఉన్న వారు కాబట్టి వారికి లాండ్సు

డిస్ట్రిబ్యూట్ చేసి వారుబాగా ఉత్సాహంగా పని చేసేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది. వారికి ఎలాంటి లోటు లేదు. చాల సంతోషంగా ఉన్నారు. విద్యా సౌకర్యాలు కూడా చేయడం జరిగింది. కేంద్రం సలహా మేరకు అన్ని సౌకర్యాలు వారికి లభించేయడం జరిగింది, బర్మానుంచి వచ్చిన వారు వ్యాపారంలో బాగా అరితేరిన వారు కాబట్టి వారు రాగానే 5 వేల రూపాయలు వ్యాపారానికి ఇవ్వడం జరిగింది హడ్కోసింగ్ లోను 6 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన ఈ సౌకర్యాలతో వారికి ఈ డబ్బు సద్వినియోగం అయ్యేలాగా జాయింటు వెంచర్సు క్రింద, కోఆపరేటివ్ సొసైటీస్ క్రింద వ్యక్తిగత లోన్సు ఇచ్చి వారికి ఎగిన పరిశ్రమ వారు ఏది అడిగితే దానికి ప్రభుత్వం బాగా ఉత్సాహం కలిగించే లాగా సౌకర్యం కలిగించడం జరిగింది. 9 వ తేదీన పైజాగ్ జిల్లాలో 320 మందికి హవుస్ లోన్సు ఇచ్చాము ప్రభుత్వం ఆలోచించి పర్మనెంటు ఇల్లు కట్టించాలనే ఉద్దేశ్యంతో, వాళ్లు ఇళ్ళు సరిగా నిర్మించుకోరు అనే ఉద్దేశ్యంతో కాలనీకి శంకుస్థాపన చేయడం జరిగింది. 17 లక్షల రూపాయలు ఖర్చు చేశాము. వారి సంక్షేమం కోసం భారత ప్రభుత్వం తు. చ. తప్పకుండా ఆదరణ కలిగిస్తూ అన్ని సౌకర్యాలు కలిగిస్తున్నదని చెప్పడానికి గర్విస్తున్నాను. శ్రీకైలం ప్రాజక్టు క్రింద పునరావాసం కలిగించడం లేదు అన్నారు. అది రీహేబిలిటేషన్ క్రింద లేదు. రెవెన్యూ డిపార్టుమెంటు ఇదివరకే అన్ని సౌకర్యాలు కల్పించి ఉండాలని అనుకుంటున్నాను. వేరే దేశం నుంచి వచ్చిన వాళ్లకోసం ఈ రీహేబిలిటేషన్ డిపార్టుమెంటు ఉంది. ఒకే ఒక కట్ మోషన్ వచ్చింది. అది నాకు సంబంధించి కాదు. అది రెవెన్యూ డిపార్టుమెంటుకు సంబంధించింది. ఈ శాఖ డిమాండ్సును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, గత సంవత్సరము ఇక్కడ పతితలు స్థాయికు చేశారు అప్పుడు సి. వి. కె రావుగారు, మంత్రిగారు ముఖ్యమంత్రిగారితో చెపితే వారికి రిహేబిలిటేషన్ కల్పిస్తామని చెప్పారు. ఎంతమందుకు కల్పించడం జరిగింది. కుష్ఠురోగులను కూడా విశిలాంగులుగా ట్రీట్ చేస్తారు. అటువంటివారు మన దగ్గర 1,50,000 ఉన్నారు. తమిళనాడు తరువాత మన రాష్ట్రములోనే ఎక్కువ మంది ఉన్నారు. వారి రిహేబిలిటేషను గురించి ఏమి చేశారో చెపుతారా?

శ్రీ జె. వెంగళరావు :—కుష్ఠు రోగులకు సంబంధించినవి హెల్తు డిపార్టుమెంటు చూస్తుంది. వారికి వేరే రీహేబిలిటేషను చేస్తున్నారు. ఎవరు కన్సరన్‌డో వారిని అడగాలి. రంగదాసుగారు కూడా శ్రీకైలము క్రింద రీహేబిలిటేషను గురించి అడిగారు.

శ్రీ సి. వి. కె. రావు :—మీరు లక్ష్మీదేవిగారివి ఇలాగ రీహేబిలిటేటు చేశారని మాకు తెలియదు. మేము ఇంకా పాత దోరణిలోనే ఉన్నాము.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఆర్. టి. సి.కి కోడ్ ఆఫ్ కాండక్టు ఉన్నది. దానికి భిన్నముగా మేనేజిమెంటు ప్రవర్తిస్తూ ఉందని మీ దృష్టికి తీసుకువచ్చాను. దానిమీద కోడ్ ఆఫ్ కాండక్టు అమలు జరక్కపోతే, అది కూడా గవర్నమెంటు, ఆర్. టి. సి. రికగ్నయిజుడు యూనియన్ను ఆమోదించిన తరువాత భిన్నముగా

వ్యవహరించడము ద్వారా ఇండస్ట్రియలు పీస్ బ్రేక్ డౌన్ అవుతోంది. దానిమీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు ?

శ్రీ టి. అంజయ్య :- మేనేజిమెంటు యినా వర్కిస్తుంది. ఎవరు వయిలేటు చేసినా వీక్షను తీసుకుంటాము.

శ్రీ జె. వెంగళరావు :- కోడ్ ఆఫ్ డిసిప్లిను ఒక్క మేనేజిమెంటుకేనా లేక వర్కర్సుకు కూడా వర్తిస్తుందా ?

Sri Vanka Satyanarayana :- For both sides-For Ministers also, including M. L. As

శ్రీ సిహెచ్. కాశయ్య :- గవర్నమెంటు ఒక అడ్వయిజరీ కమిటీ వేసాము. వారి రికమండేషన్సు ఎచ్చాయసుకుంటాను. 1976 లో మంత్రిగారు ఎస్యూరెన్సు కూడా ఇచ్చారు. ఇంతవరకు అమలు కాలేదు. దీని విషయము ఎమంటారు ?

శ్రీ టి. అంజయ్య :- రిపోర్టు ఉన్నది. పబ్లిష్ చెయ్యాలి. ఒక రిపిటెన్సు కావలసి వచ్చింది. అఫిషలీస్ కాగానే ఆ సజ్జస్టిన్సు తీసుకోవాలా లేదా అనే అనుమానం వచ్చింది. దాని గురించి విచారించి తొందరలోనే చేస్తామని చెపుతున్నాను.

శ్రీ యం ఓంకార్ :- కాంట్రాక్టు లేబర్ విషయంలో మినిస్టీవారు సమాధానం చెప్పిన నివేదికలో కొన్ని అంశాలు పరిశీలించాలి అంటున్నారు. అంటే వారు సిఫార్సులు అమోదించకుండా మార్చవలసుకున్నారా ? నెల్లూరు స్పిన్నింగ్ మిల్లులో వారికి పనిసుం తొలగించి చాలా కాలమయింది. వారి తీసుకొనే విషయంలో ఏమి ఏరా టు స్తారు ?

శ్రీ టి. అంజయ్య :- మీరు రిప్రజెంటేషను ఇవ్వండి. నేను సిపుడుగా చూస్తాను.

شری ظ ۔ ا صلاح الدین اویسی :- میں اپنی تقریر میں آئی ۔ ٹی ۔ آئی کے بارے میں ذکر کیا ہوں ۔ میں آپ سے پوچھنا چاہتا ہوں کہ آخر وہ ہے یا نہیں ۔ کیا یہ صرف باتیں ہی باتیں ہیں ۔ اسکا جواب دیجئے ۔

شری ڈی ۔ انجیا :- ہم اسکو مان لیتے ہیں اور بجٹ میں دینے کے لئے راضی ہوگئے ہیں ۔ فینانس سے بات چیت چل رہی ہے ۔ آپ ہم اور فینانس منسٹر صاحب مل بیٹھکر اسکو فائنل کرلینگے ۔

Mr. Speaker:-I now put the cut motions to vote, The questions is:

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/—

For not restoring the bonus enjoyed by the employees and for not impressing upon the Government of India to pay the second instalment of the C.D.S. due and for not taking effective section on managements who are declaring lockouts and closures.

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/—

Failure to provide un-employment allowance to the educated unemployed.

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Emplorment by Rs. 100/—

Failure to enforce minimum wages to agricultural workers.

To reduce the allotment of Rs. 3,85,81,00 for Labour and Employment by Rs. 100/—

వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం కొన్ని ప్రాంతాలకు నిరుపయోగ మగుచున్నది. కావున దీన్ని పునఃపరిశీలించలేని ప్రభుత్వ పాలసీకి నిరసనగా—

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/—

వ్యవసాయ కార్మికులపై భూస్వాములు జరుపుతున్న దౌర్జన్యాలను అరి కట్టలేని విధానానికి నిరసనగా—

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/—

కార్మిక చట్టాలు సక్రమంగా అమలు పర్చుటకు పూనుకోనందులకు, ఒకే పరిశ్రమకు ఒకే యూనియను వుండాలని శాసనం చేయనందులకు వేజ్ బోర్డు నిర్ణయాలను కూడా అమలు పరచని యజమానుల్లో కఠినచర్యలుతీసుకోనందులకు పరిశ్రమల్లో వున్న వెల్ ఫేర్ ఆఫీసరులకు ప్రభుత్వమే నేరుగా నియమించి, లేబరు డిపార్టుమెంటు క్రిందనే వు చుటకు పూనుకోనందుల ఆన్ని పరిశ్రమలకు సంబం ధించిన కార్మికులకు ఉద్యోగులకు కనీస వేతనాలు నిర్ణయించనందులకు, యూనియను గుర్తింపు విషయంలో అన్ని పరిశ్రమలలోను రహస్య బ్యాలట్ ద్వారా ఎన్నికలు జరుపుటకు తగు చర్య తీసుకొని రానందులకు

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/—

రాష్ట్రంలో మాటికి 40 శాతం వున్న వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం ప్రకటించి ప్రభుత్వం ప్రసిటించేన వేతనాలు అమలు జర్పించుటకు ప్రతి తాలూకా కేంద్రములో లేబరు ఆఫీసరును నియమించుటలో విఫలమవుతున్నందున-

To reduce the allotment of Rs. 3,85,81,00 for Labour and Employment by Rs. 1/—

ఐ.టి.ఐ.లలో పనిచేయు అసైండర్స్‌కు ఇంత వరకు పే స్కేల్సు నిర్ణ యించనందున

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 1/—

ఐ.టి ఐలో సరియైన పనిముట్లు, మిషనులు సక్రమంగా లేనందున విద్యార్థులకు ట్రెయినింగు సక్రమంగా లేనందున—

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employmdnt by Rs. 100/—

ఎంప్లాయిమెంటులో రిజిష్టరు చేసుకొని పని దొరకక మరొక చోటికి పోయి తిరిగి నమోదు చేయించుకుంటే ఆరు నెలల వరకు ఎంప్లాయిమెంటు నుండి జూనియరు పనులకు పంపడం సీనియర్లుగా వున్న వారు ఆట్లా వుంచడం, సీనియారిటీ లేకుండా పోతున్నందున —

To reduce the allotment of Rs. 3,85,81,000 for Labour and Employment by Rs. 100/—

The agriculture labour should be provided social security during unemployment by unemployment relief.

The cut motions were negatived.

Mr. Speaker:—Tne question is :

To reduce the allotment of Rs. 1,59,45,000 for Relief and Rehabilitation by Re. 1/—

విశాఖపట్నం తాలూకా నెలముక్కు గ్రామం కణిరి గ్రామం కాలిపోయి నందున వేద కుటుంబాలకు, కనీసం బట్టలు సప్లయిచేయనందున ఒక పిల్ల చని పోయినా ఆ కుటుంబానికి ప్రభుత్వం కొంత సహాయం చేయనందున

The cut motion was nagatived.

Mr. Speaker:—The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 3,85,81,000 under Demand No. XXV - Labour and Employment."

The Motion was adopted, and demand granted.

Mr. Speaker:—The question is:

'That the Government be granted a sum not exceeding Rs. 1,59,45,000 under Demand No. XXI- Relief and Rehabilitation"

The Motion was adopted. and demand granted.

Mr. Speaker:—The House now stands adjourned till 8-30 a.m. tomorrow.

(The House then adjourned till half past eight of the clock on Friday, the 15th July, 1977

APPENDIX

Note on the Demand No. XXV for Grants for Labour and Employment for 1977–78

Mr. Speaker Sir,

I rise to move Demand No. XXV concerning the Labour and Employment amounting to:—

Non-Plan.	..	Rs.	3,41,72,000
Plan.	..	Rs.	44,09,000
Total :	..	Rs.	3,85,81,000

In our State there is about 122 lakhs of Labour population Out of whom nearly 68 lakhs are in Agriculture 40 lakhs in Handlooms and 2.5 lakhs in Beedi Industries. The Industrial workers who are comparitively better organised than the unorganised labour constitute about 2.5% of the total working force. Government have been considering to ameliorate the conditions of service of the unorganised labour who are employed mostly as sweated labour. In ordes to protect this unorganised labour, Government added 32 employments to the schedule to the Minimum Wages Act, 1948 and Government have taken policy decision to revise the minimum rates of wages in respect of the scheduled employments almost in every two years. Minimum rates of wages have been fixed in 28 scheduled employments. Minimum rates of wages in respect of 21 employments have been revised and in respect of 7 employments draft notifications were published and further action would be taken after the period of notification expires. In respect of the remaining 4 employments which were recently added to the schedule, action is being pursued to fix the minimum rates of wages as early as possible. Government have also recently enacted a separate legislation for Mutta, Jattu and Hamals who are quite unorganised. Their service conditions and employments will now be regulated under provisions of this Act.

It may also be mentioned that even in the organised sector, though the Trade Unions are functioning, because of intra-union and inter-union rivalry, they are not in a position to effectively enter into constructive dialogues on bargainable issues with the managements. Government have noticed that in some units in the same industry there is wide disparity in the wages and other conditions of service. Therefore, in order to protect the interests of the workers even in the organised sector, Government are considering the fixation of minimum rates of wages to ensure that the workers are not exploited.

Workers Participation in Management :—

The Government issued instructions to the Industrial establishments employing 300 or more workers to constitute Shop and Plant Level Councils.

Out of 174 Councils formed 166 are functioning. Of the balance 58, thirty four (34) establishments are seasonal (Tobacco). The Sector-wise breakup as on 30-9-76 is as follows:

Sector	Formed		To be formed	
	Perennial	Seasonal	Perennial	Seasonal
(1)	(2)	(3)	(4)	(5)
(i) Public Sector	22	1	6	—
(ii) Private Sector	36	45	16	34
(iii) Co-op. Sector	3	9	2	—
	61	55	24	24
	116		58	

The Councils are functioning satisfactorily.

Lay-Offs & Retrenchments;

With a view to check arbitrary lay offs/retrenchments and closures in industrial establishments employing 300 and more workmen, the Industrial Disputes Act. 1947 has been amended by incorporating special provisions in this regard. The Amendment Act came into force with effect from 5-3-1976. As a result of implementation of new provisions, the employers have to obtain prior permission to lay-off/retrench the workmen and even in cases of closure of the establishments. This has a salutary affect in checking arbitrary lay-off/retrenchment/closures.

During the year 1976 there were 27 strikes involving 12,848 workers with a loss of 81,063 mandays and one lock-out involving 3,005 workers with a loss of 21,035 mandays. The total workers involved in the work-stoppages was 15,853 with a loss of 1,02,098 mandays.

From January. 1977 to May, 1977 there were 14 strikes involving 13,553 workers with a loss of 3,03,559 mandays and 5 lock-outs involving 1,917 workers with a loss of 51,267 mandays.

9 establishments were closed during 1976 and for the period January, 77 to May, 77, eight establishments have been closed down.

The following is the position of lay-offs and retrenchments :

Lay - Offs.

Year	No. of Estts.	No. of workers affected.	Reasons.
1976	51	19,250	Non-availability of raw material/funds.
1977 (Jan. to May)	51	10,160	Non-availability of raw material/funds.
Retrenchments :			
1976	56	1,273	Non-availability of raw materials/funds/ completion of work.
1977 (Jan. to May)	12	127	—do—

SETTLEMENT OF DISPUTES AND REFERENCES TO THE COURT :

During the year, 1,113 disputes were taken up in conciliation, of which 394 were settled. In the remaining 719 conciliations failed Besides conciliation, settlements/agreements were signed in 288 cases. Government have referred 555 industrial disputes for adjudication. The Industrial Tribunal/Labour Courts gave awards in 318 references.

EQUAL REMUNERATION TO MEN AND WOMEN :

Government of India have enacted the Equal Remuneration Act, 1976. Government have notified 24 employments in which the Act is required to be implemented.

The main object of the Act is to remove inequalities in the wage structure between men and women doing the same or similar nature of work. For this purpose Government constituted an Advisory Committee under Sec. 6 of the Equal Remuneration Act, 1976 to advise with regard to the extent to which women may be employed in the employments, Which have been notified by the Central Government. The above Committee shall give due regard to the number of employed in the concerned establishments or employments, nature of work, hours of work. Suitability of women, the need for providing part-time employment and such other relevant factors as the Committee may think fit for its study before tendering suitable advice to the Government.

MUTTAH, JATTU AND HAMALS CONDITIONS OF WORK AND SERVICES :

The Andhra Pradesh Muttah, Jattu. Hamals and other Manual Workers Act was enacted in the year 1976 with the object of regulating the conditions of employment of the unprotected workmen like

Muttah, Jattu, Hamals and other Manual Labourers employed in the market areas and other allied establishments who are not covered by any of the Labour laws in force.

The provisions of the Act have been extended to the Municipal areas of Hyderabad, Vijayawada and Adoni in the first instance with effect from 3-1-1977.

Conciliation and Adjudication :

During the year 1976-77, 543 individual disputes were taken up by Conciliation Officers into conciliation. 157 cases were settled and the remaining 386 could not be settled by them and failure reports were sent to Government. Government have referred 280 disputes for adjudication. The Industrial Tribunal and the Labour Courts gave awards in 136 cases.

The Andhra Pradesh Legal Assistance to Labour Rules 1271 :

Legal Aid Scheme provides for legal assistance to workmen or Unions which are unable to Prosecute their claim/appeal for lack of financial means before different Courts and authorities appointed under the Payment of Wages Act, Workmen's Compensation Act and Under Section 41 of the Shops and Establishments Act etc.,

During the year 1976-77, 40 applications seeking legal assistance were sanctioned and an amount of Rs. 4,000 has been spent.

In order to give legal assistance to as many number of workers as possible, the Field Officers in the Labour Department have been instructed to see that the rules about the legal assistance are widely disseminated to the workers. Government have also approved a panel of advocates for legal assistance to the workers in various Courts.

Administration of the Code of Discipline and Trade Unions Act, 1976

According to the Code of Discipline, the recognised Unions alone has the right to raise issues and enter into collective agreements with the employers on general issues. So, far the Labour Department has settled 17 Inter-Union rivalries and 23 Intra-Union rivalries through Secret Ballots.

It may be mentioned that both the Houses of Legislature have adopted resolutions for resolving inter-Union rivalries by secret ballot system. The resolution has been referred to Government of India. Their decission is still awaited.

The Payment of Bonus Act, 1965 :

Both the Houses of Legislature have adopted the following resolution:

"This House recommends to the Government of India to restore the provisions of the Bonus Act, providing for minimum Bonus as it is a deferred wage".

In pursuance of the above resolutions the Government of India have been addressed to amend the Payment of Bonus Act and their decision is awaited.

Subsidised Industrial Housing Scheme:

The Integrated Subsidised Industrial Housiug Scheme for Industrial workers economically weaker sections of the Community is mainly intended ro provide Housing to the workers in the Factories sector. Under the scheme, the employers and co-operative soceties of Industrial workers are granted subsidy-cum-loans by the State Government for construction of houses for Industrial workers. The main object of this scheme is to increase efficiency and productivity.

The Scheme caters to the Housing requirements of Industrial workers covered by the Factories Act, 1948 and Mine workers (Other than those in Coal, Mica and Iron mines covered by the Mines Act. 1952. The scheme will be financed by the State Government out of the amounts received from the Government of India by way of loan and subsidy.

In the year 1976-77 provision of Rs. 10 lakhs was made for construction of houses to the Industrial workers and 384 quarters were constructed. Similar provision has been made for the current year also.

Contract Labour (Regulation and Abolition) Act. 1970:

The Deputy Commissioners of Labour are Registering and Licencing authorities in their respective regions, while all the Industrial Relations Officers and Labour Enforcement Officers are Insp-ectors under the Act.

The State Government have constituted the Andhra Pradesh State Contract Labour Advisory Board to examine and submit recommendations to the Government about the Aboiition of Contract Labour System wherever it exists. The Board so far has submitted its recomendations in regard to Abolition of Contract Labour in cement and paper industries and generally for common Categories in all industries. The Board is now considering the questiou of aboilition of Contract Labour in Sugar Industry and Ferro Alloys.

The Bonded Labour System (Abolition) Act, 1976.

The Bonded Labour System (Abolition) Act, 1976 abolished all kinds of bonded labour. The District Collectors and Magistrates have been empowered to implement the provisions of the Act

and to provide necessary economic protection to the freed bonded labour. They are providing rehabilitation facilities to the freed bonded labourers on the out going Schemes such as allotment of lands for cultivation, house-sites grant of loans etc. About 1300 bonded labour have been got freed as per reports received. Incentives have been provided to the informants regarding existance of bonded labour.

Payment of wages Act 1936.

The object of this Act is to regulate the payment of wages to certain classes of persons employed in industry.

The number of cases of delayed and deducted wages under the Act filed and disposed of during the period of 1976-77 is as following:-

No. claims pending at the beginning of the Financial year 1976—77.	Claims filed during the period.	No. of claims disposed off during the period.	Pending disposed at the end of the Financial year 1976—77.
157	369	329	197

Industrial Employment (standing orders) Act, 1946.

